ఆదివారం
గత వారం... పై దృష్టి

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 330, పేజీలు : 12 వెల : 6.50



మరికొన్ని రైళ్ల రద్దు.. ఇంకొన్ని దారి మళ్లింపు 3లో

వీధి రౌడీల్లా కొట్టుకున్న కౌన్సిలర్లు 9లో




## లోకేష్‌కు సిఐడి నోటీసులు

### రెడ్‌బుక్ పేరుతో బెదరిస్తున్నట్లు సిఐడి ఆరోపణలు

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** రెడ్ బుక్ వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఏపీసిఐడీ నోటీసులు ఇచ్చింది. రెడ్‌బుక్ పేరుతో నారా లోకేష్ తమని బెదిరిస్తున్నారని పేర్కొంటూ సీఐడీ అధికారులు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. నారా లోకేష్ తన పరిది మీరి ఆయన,మాజీ సీఎం చంద్రబాబుపై కేసు నమోదు చేసిన తమని దూషిస్తున్నారని సీఐడీ అభియోగిస్తోంది. రెడ్ బుక్‌లో సీఐడీ అధికారుల పేర్లు రాసా మని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తు న్నారని ఆరోపించింది. ఆయన చట్ట పరిధిని, న్యాయస్థానం మార్గదర్శకాలను దాటి మాట్లాడుతున్నారని సీఐడీ పిటిషన్‌లో పేర్కొంది. ఆయనను అరెస్ట్ చేసేందుకు సీఐడీకి అనుమతినివ్వాలని వారి తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టు న్యాయమూర్తిని అభ్యర్థించారు. ఈ అంశంపై జనవరి 9న విచారిస్తామని న్యాయ ≫2

## పశుసంవర్ధకశాఖలో పోస్టుల భర్తీపై పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుభరోసా కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు 1,896 గ్రామ పశుసంవర్ధక సహాయకుల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గతనెలలో జారీచేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పలువురు వెటర్నరీ మెడికల్ ప్రాక్టీషనర్లు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. ఈ నోటిఫికేషన్ విషయంలో జోక్యానికి హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన 37 మంది వెటర్నరీ వైద్యులకు రూ.5 వేల చొప్పున ఖర్చులు విధించింది. ఈ మొత్తాన్ని రెడ్‌క్రాస్‌కు చెల్లించాలని ఆ వైద్యులను ఆదేశించింది. గురువారం ఈ వ్యాజ్యాన్ని విచారించిన న్యాయమూరినత జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ ఉత్తర్వులు జారీచేశారు. విచారణలో పిటిషనర్ల న్యాయవాదులు జడ శ్రవణ్ కుమార్, ఆర్ వెంకటేష్ వాదనలు వినిపిస్తూ పశు సంవర్ధక సహాయకులకు విస్తృతాధికారాలు, వెటర్నరీ సర్జన్లకు ఉన్న అధికారాలు కల్పిస్తున్నారన్నారు. ఇది వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. పశుసంవర్ధక సహాయకులు నేరుగా వెటర్నరీ సర్జన్‌ల ప్రత్యేక్ష పర్యవేక్షణలో పనిచేయాల్సి ఉంటుందని జాబ్ చార్ట్ చెబుతున్నప్పటికీ వాస్తవరూపంలో సహాయకులకు విస్తృత అధికారాలు కల్పించారని వివరించారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది మహేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది జి.వి.ఎస్.కిషోర్‌కుమార్ వాదనలు వినిపిస్తూ పోస్టుల భర్తీకి జారీచేసిన నోటిఫికేషన్‌కు వెటర్నరీ చట్ట కౌన్సిల్ నిబంధనలకు సంబంధం లేదన్నారు. సర్వీసు సంబంధిత క్రమశిక్షణ చర్యలకే వెటర్నరీ కౌన్సిల్ నిబంధనలు వర్తిస్తాయని చెప్పారు. పశుసంవర్ధక సహాయకులకు విస్తృ తాధికారుల ఇవ్వడం లేదన్నారు. రైతులకు సహాయ సహాకారాలు అందించడమే వారి ప్రదాన బాధ్యతని తెలిపారు. ≫2

# అపూర్వ పథకాలు అందించాం

### గతంలో ఎన్నడూ ఎరుగని ప్రయోజనాలు ప్రజలకు కల్పించాం
### చంద్రబాబు హయాం అంతా అవినీతిచిట్టా
### వివాహవ్యవస్థను గౌరవించని పవన్
### గ్రంధి రీల్ హీరోకాదు రియల్ హీరో
### భీమవరంలో విద్యాకానుక విడుదల చేసిన సిఎం జగన్



శుక్రవారం భీమవరం సభలో విద్యాదీవెన నిధులను విడుదల చేస్తున్న సిఎం జగన్

**ప్రభాతవార్త: భీమవరం:** రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయలేనన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు ఈ ప్రభుత్వ హయంలో జరిగాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి గర్వంగా ప్రకటించారు. కేవలం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా తాను ఈ పథకాలు అమలు చేసానని అన్నారు. శుక్రవారం భీమవరంలో జగనన్న విద్యాదీవెన పథకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనను భీమవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ పలువురు మంత్రులు స్వాగతించారు. పదేపదే అన్ని సంక్షేమ పథకాలను ఆయన గుర్తుచేస్తూ తాను ప్రజలకోసం చేస్తున్న కృషిని వివరించారు. అమ్మవడి లాంటి పథకాన్ని ఎవరైన అమలుచేయగలరా అని ప్రశ్నించారు. ఎన్నికలలో పోటీ చేయాలనుకున్నవారు ఏమీ చెప్పుకుని ఓట్లు అడుగుతారని జగన్ అన్నారు. 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం అభివృద్ధి విషయంలో ఏమిచేసారన్నారు. చంద్రబాబు పాలనలో అవినీతి చిట్టాగా అభివర్ణించారు. ఈ మధ్యన పాదయాత్ర ముగింపు సభని ఓట్లుకోసం హడావిడి చేశారని విమర్శించారు. చంద్రబాబు అనుసరిస్తూ ఆయన దత్తపుత్రుడు ప్రజలు ఎవరు నమ్మేస్థితిలో లేరన్నారు. పార్టీలో వ్యతిరేకత వ్యక్తం చేసినవారిని సైతం మొండివైఖరిలో వున్నారంటే ఆయన స్థితిఏమిటో ప్రజలకు అర్థమయ్యిందన్నారు. ఆయన స్థిరంగా వుండరని ఆడవారు అంటే గౌరవంలేని వ్యక్తని విమర్శించారు. పెళ్ళి చేసుకోవడం మూడు ఏళ్ళకు విడాకులు ఇవ్వడం మరో పెళ్ళి చేసుకోవడం మళ్ళి విడాకులు ఇవ్వడం చూసినప్పుడు ఆయన స్థిరత్వం బోధ ≫2

## ప్రభుత్వ జూ..కాలేజీల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 47 క్యారీఫార్వర్డ్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంటర్ విద్యాశాఖ విడుదల చేసిన ఈ ప్రకటనను అనుసరించి అధ్యాపక పోస్టులకు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు అందుబాటులో ఉంచినట్లు ఈ ప్రకటనలో వివరించారు, ప్రభుత్వం ఈ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించింది. ఇందుకు మంత్రి మండలి ఆమోదం లభించింది. జూనియర్ కళాశాలల సంఖ్యను ప్రభుత్వం పెంచుతున్న క్రమంలో మరిన్ని అధ్యాపక పోస్టులకు త్వరలోనే మరో నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ఏపీపబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 47 క్యారీఫార్వర్డ్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేసింది.

# ఐదుగురు సిట్టింగ్‌లకు టిక్కెట్లు హుళక్కి!

**వైఎస్సార్సీలో సంచలనం**
**మంత్రులు రోజా,తానేటి వనిత సేఫ్, మంత్రి వేణుకు టిక్కెట్టు ఓకే, స్థానచలనం**
**ఉమ్మడి గోదావరిలో నలుగురికి,పశ్చిమ గోదావరిలో ఒకరికి టిక్కెట్‌లు లేవు**
**అనంతపురంలో ఆరుగురికి సీటు దక్కే చాన్స్‌లేదు**

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్ పార్టీ రాజకీయంగా పలు సంచలనాలకు తెరదీస్తుంది. పలు నియోజకవర్గాల ఎంఎల్‌ఏలను మారుస్తోంది. మంత్రులతో సహా పలువురికి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో ఒక రకమైన ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో ఇప్పటికే 11 మంది ఇన్‌చార్జీలను, అభ్యర్థులను మార్చిన ఏపీ సీఎం జగన్ రెండో విడుత కుడా మరి కొంత మంది అభ్యర్థులను మార్చారు. ఒకరిద్దరు ఎంఎల్‌ఏలకు టిక్కెట్లు ఇవ్వలేదు, అయితే ఆ టిక్కెట్లు వారి వారసులకో,కుటుంబ సభ్యులకో ఇచ్చారు. అనుకున్నట్లుగానే పార్లమెంటు సభ్యులు వంగాగీత,మార్గాని భరత్‌లను ఎంఎల్‌ఏ అభ్యర్థులుగా బరిలోకి దించుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో నలుగురు సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వలేదు. మంత్రి వేణుకు స్థానం చలనం జరిగింది. తూర్పు గోదావరి జిల్లాలో సిట్టింగ్ ఎంఎల్‌ఏలు జ్యోతుల, జగ్గిరెడ్డితో సహా నలుగురికి సీటు దక్కలేదు. మంత్రి విశ్వరూప్ కుమారునికి ఆయన బదులి టిక్కెట్టు ఇస్తున్నారు. పశ్చిమగోదావరిలో ఒక సీటింగ్ ఎంఎల్‌ఏ సీటుకు ఇవ్వలేదు. పోలవరం సిటింగ్ ఎమ్మెల్యేకు ఆయన భార్య సీటు ఇస్తున్నారు. మంత్రి ఆర్కేరోజా, మంత్రి తానేటి వనిత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ ప్రస్తుతానికి సేఫ్ ప్లేస్‌లో ఉన్నారు. అనంతరపురంలో ఇప్పటికే పలు నియోజకవర్గాల ఇన్‌చార్జీలను మార్చిన జగన్ పెండింగ్‌లో ఉన్న మరిన్ని స్థానాల్లో అభ్యర్థుల ఖరారుపై కసరత్తు చేస్తున్నారు. సీఎం జగన్ పిలుపు మేరకు తాడేపల్లిలోని సీఎం కార్యాలయానికి వచ్చిన పలువురు వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు,ఇన్‌చార్జిల మార్పు చర్చిస్తున్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చి తన సీటు విషయమై సీఎంవో అధికారులు,పార్టీ ముఖ్యనేతను కలిసి మంతనాలు జరిపారు. జగ్గయ్యపేట శాసనసభ్యుడు సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు, మచిలీ పట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి సీఎం కార్యాలయానికి వచ్చివెళ్ళారు. రేపల్లె ఇన్‌చార్జి మార్పుతో ≫2

## తగ్గిన నేరాల సంఖ్య: డిజిపి



**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పోలీసు యంత్రాంగం అత్యుత్తమ పనితీరుతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తి స్థాయిలో విజయవంతమవుతోందని డిజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా సాంకేతికంగా పోలీసు వ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలు మంచిఫలితాలను తీసుకుని వచ్చాయన్నారు. దిశ వ్యవస్థతో మహిళల భద్రతను పటిష్టపరచడం దేశానికే ఆదర్శప్రాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశ మొబైల్ యాప్, దిశ వ్యవస్థ గ్రామ/వార్డు సచివాలయ స్థాయిలో మహిళా పోలీసు వ్యవస్థతో మహిళల భద్రతకు పూరినత భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి మీడియాకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజబుల్ పోలిసిగ్ ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సమర్ధ వినియోగం, వినూత్న విధానలతో నేరాల కట్టడి సాధ్యమైంది. 2022 కంటే 2023లో రాష్ట్రంలో నేరాలు 8.13 శాతం తగ్గాయి. 2022లో ≫2


శుక్రవారం శాంతిపురం బహిరంగసభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

# రాష్ట్రంలో వచ్చేది ప్రజాప్రభుత్వమే

### మళ్లీ రైతు రాజ్యం తెస్తా.. ఆఖరి ఛాన్స్ ఇచ్చి చూడండి
### పేదరికం లేని సమాజం నా ఆశయం: చంద్రబాబు

**కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది ప్రజాప్రభుత్వం అని, ఒక్కఛాన్స్ లాస్ట్ ఛాన్స్ కావాలని ప్రతిపక్ష నేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం నియోజకవర్గం శాంతిపురం, రామకుప్పంలలో జరిగిన బహిరంగసభల్లో ప్రజలనుద్దేశించి ప్రసం గించారు. సిఎం జగన్‌కు రాజకీయఅర్హత లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని లూటీ చేసేందుకే వైఎస్సార్సీ అధికారంలో వచ్చిందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే వైఎస్సార్సీ పోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు భయపడితే భవిష్యత్తు లేదన్నారు. ప్రజల భూములు దోచుకునేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారని విమర్శించారు. వైఎస్సార్సీ పాలనలో ప్రజలు అప్పులపాలయ్యారన్నారు. రాష్ట్రాన్ని కాపాడు కునేందుకు ఇంటికొకరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిఎం జగన్ పాలన పిచ్చోడి చేతిలో రాయిగా మారిందన్నారు. నాడు అధికారంలో వచ్చేందుకు ఇంటింటికి వెళ్లి ముద్దులు పెట్టి నేడు పిడిగు ద్దులు గుద్దుతున్నారని విమర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు రోడ్లపై ఉంటే సిఎం జగన్ తాడేపల్లి ప్యాలస్‌లో ఉన్నారని పేర్కొన్నారు.

**మూడువేల నిరుద్యోగ భృతి.. ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు :** రాష్ట్రంలో ఉన్న యువత తనకు కొండంత ధైర్యమని చంద్రబాబుపేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ కేల ండర్, ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు దోచుకునేందుకు ఉద్యోగాలు కావాలి కానీ ≫2

# బిసిలకు ప్రత్యేక మేనిఫెస్టో

### జనవరి4 నుంచి 'జయహో బిసి', 'వ్యూహం' నిర్మాత సిఎం జగనే: మీడియా సమావేశంలో నారా లోకేష్

**అమరావతి, డిసెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు జనవరి 4వ తేదీ నుంచి 'జయహో బిసి' పేరిట ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. శుక్రవారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జయహో బిసి కార్యక్రమం నిర్వహణపై తొలుత చంద్రబాబు నేతృత్వంలో ఒక వర్క్‌షాప్ ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. జనవరి 4వ తేదీ నుంచి పార్లమెంట్, అసెంబ్లీ మండల స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో ఒక భారీ సభ ఏర్పాటు చేసి బిసి సోదరులకు మ్యానిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. యువగళం పాదయాత్రలో బిసి సోదరులు పడుతున్న ఇబ్బందులను తాను తెలుసుకున్నానని, నేను తిరగని మండలాల్లో కూడా జయహో బిసి ద్వారా సమస్యలు తెలుసుకోవాలని పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. బిసి సోదరులకు పుట్టినిల్లు టిడిపి అని లోకేష్ అన్నారు. రాజకీయంగా నాడు అన్న ఎన్టీఆర్, 1982లో బిసి సోదరులకు సీట్లు ఇచ్చి, గెలిపించి కీలకశాఖలు ఇచ్చి గౌరవించారన్నారు. బిసి అంటే బలహీనవర్గం కాదని, బలమైన వర్గం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్టీర్ 24శాతం రిజర్వేషన్ కల్పిస్తే.. చంద్రబాబునాయుడు 34 శాతానికి పెంచారన్నారు.. గత ప్రభుత్వంలో బిసిల కోసం రూ.36వేల కోట్లు బిసిలకు ఖర్చు చేశామని, బిసి కార్పొరేషన్ ద్వారా 3 వేల కోట్లు ఆదరణ ద్వారా వెయ్యి కోట్లు వెచ్చించామని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీ విద్య,ఫీజు రియింబర్స్‌మెంత్ వంటి ఎన్నో పథకాలను అమలు చేశామన్నారు. ≫2

# సామాజిక న్యాయం..వైఎస్సార్సీ విధానం

### 'అనంత' సామాజిక, సాధికార బస్సు యాత్రలో డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా



అనంతలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు హాజరైన నేతలు, ప్రజానీకం

**అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** సామాజిక న్యాయం నినాదం కాదని వైసీపీ విధానంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పేర్కొన్నారు. అనంతపురం నగరంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు,మంత్రి ఉషాశ్రీ చరణ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపి తలారి రంగయ్య, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ మహ్మద్ వసీంలు పాల్గొన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభను అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన వేలాది మందిగా తరలి వచ్చిన వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, నగర ప్రజల మధ్య నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్‌రావు, మాజీ మంత్రి పేర్ని నానిలు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీం అహ్మద్, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బి.సి.రమేష్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షల కోట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఖర్చు చేసి పేదలు ఆర్థికస్థాయిని పెంచే దిశలో ముందడుగు ≫2



శుక్రవారం భీమవరంలో సిఎం జగన్‌కు అభివాదం చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు

# అపూర్వ పథకాలు అందించాం

పడుతుందన్నారు. పవన్‌కు వివాహ వ్యవస్థ మీద నమ్మకంలేదని ఘాటుగా విమర్శించారు. అటువంటి వ్యక్తిని ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. జగన్‌పై గెలవటం ఒకరికే సాధ్యంకాదని వారు మరొకరితో జోడికడితే ఓటర్లు మాత్రం పెరగరని ఎద్దేవా చేశారు. భార్యతో కాపురం చేయని వ్యక్తి చంద్రబాబుతో జోడి కట్టారని విమర్శించారు. కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు ఉన్న ఏ గ్రామాన్ని చూసిన జగన్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గ్రామగ్రామాన కనబడుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు వంటి నిర్మాణాలు పలువురికి వివిధ పథకాలు ద్వారా అందించిన సంక్షేమం ఎవరికి గుర్తుకువచ్చిన జగన్ వారి మదిలో మెదులుతారన్నారు. పథకాల ఫలాల ఘనత వైసిపీదేన్నారు. భీమవరం ఎమ్మెల్యే రీల్ హీరోకాదని రియల్ హీరో అని కితాబిచ్చారు. ఆయన సూచించిన కోరిన అన్నిపనులు కూడా మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వడ జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సభను ప్రారంభించారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పాలనాంరంగా జరుగుచున్న అభివృద్ధిని ఆమె చాటిచెప్పారు. గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ఆశీర్వాధంతోనే చిన్న వయసులోనే ఎమ్మెల్యే కాగలిగానని జగనన్న అవకాశం ఇవ్వడం ద్వారా సీటు లభించిందన్నారు. భీమవరం అభివృద్ధికి కృషి చేసామని అభివృద్ధి పనులలో సరికొత్త రికార్డును సిఎం కృషితో సాధించడం జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బిసిలకు ప్రత్యేక మేనిఫెస్టో

చేనేత,మత్స్యకార, కల్లుగీత కార్మికులకు 50ఏళ్లకే పెన్షన్ ఇచ్చామన్నారు. శాసన సభలో తీర్మానం చేసి బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామన్నారు. 2019లో టిడిపి ఓడినా బిసిల కోసం సాధికార కమిటీలు ఏర్పాటు చేసి వారి గళాన్ని విన్పించేందుకు వేదిక ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.బిసి సోదరుల ద్రోహి జగన్ అని, 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక అనేక మంది బిసిలను అత్యంత అమానవీయంగా చంపేశారన్నారు. బిసి సోదరులకు రక్షణకు ప్రత్యేక చట్టం, బిసిలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు ఇస్తామని లోకేష్ హామీ నిచ్చారు.. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా టెక్నాలజీతో అనుసంధానం చేసే యాప్ ద్వారా సర్టిఫికెట్ అందుబాటులోకి తెస్తామన్నారు. స్థానిక సంస్థల్లో తగ్గించిన 10శాతం రిజర్వేషన్‌ను మేం వచ్చాక తిరిగి కల్పిస్తామన్నారు. సిఎం జగన్ బటన్‌పై తనకే పేటెంట్ ఉన్నట్టుగా బిల్డప్ ఇస్తున్నారని, బటన్ ఏమైనా జగన్ కనిపెట్టారా? అని అన్నారు. సరైన సమయం అభ్యర్థులను అధ్యక్షులు ప్రకటిస్తారన్నారు. రాష్ట్రంలో అనేక మంది ఉద్యోగులు, తమ డిమాండ్లపై రోడ్డెక్కుతున్నారని లోకేష్ అన్నారు.

## ఐదుగురు సిట్టింగ్‌లకు టిక్కెట్లు హుళక్కి!

అసంతృప్తిగా ఉన్న ఎంపీ మోపిదేవి వెంకటరమణను సీఎం జగన్ పిలిపించారు. ఎన్నికల్లో పోటీ చేసే స్థానం విషయంలో సీఎం చర్చించినట్లు సమాచారం,మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మరో సారి సీఎంవోకు వచ్చి గిద్దలూరు సహా ప్రకాశం జిల్లాలో పలు నియోజకవర్గాల ఇన్‌చార్జిల మార్పుపై సీఎం జగన్‌తో చర్చించినట్లు సమాచారం. రెండు రోజులుగా సీఎం క్యాంపు కార్యాలయం చుట్టూ తిరుగుతొన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తన నియోజకవర్గ ఇన్‌చార్జి మార్పుపై సీఎంతో చర్చించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రరెడ్డి, హిందుపురం, ఎంపీ గోరంట్ల మాదవ్, రాయదుర్గం అసెంబ్లీ,హిందుపురం పార్లమెంట్ నియోజకవర్గాల వైకాం గ్రెస్ పార్టీ విషయంలో చర్చించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై చర్చించిన సీఎం నేతల అభిప్రాయలు తెలుసుకుని ఇన్‌చార్జిలకు ఖరారు చేసారు,ఇవాళ కొంత మందికి సంబంధించిన జాబితాను విడుదల చేసారు. మరి కొంత మందితో కూడిన జాబితా రేపు విడుదలవుతుందంటున్నారు. శింగనమలో జొన్నలగడ్డ పద్మావతికి సీటు లేదంటున్నారు. మొత్తం మీద జగన్ 30నుంచి 35 సిటింగ్ స్థానాలపై చర్చించిన సీఎం జగన్ అయిదుగురి టికెట్లు లేవని తెలిపారు. ఏదీ ఏమైనప్పటికి ఇప్పటి వరకు సీఎం జగప్ మంత్రులతో సహా పాతవారికే అవకాశం ఇచ్చారు. అయిదుగురికి మాత్రమే నో చెప్పారు. ఎంఎల్ఏ సీట్లు దక్కిన వారికి సంబంధించిన పూర్తి జాబితా ఈ రాత్రికి వస్తుందంటున్నారు.

## పిటిషన్ కొట్టివేత

పోస్టుల భర్తీని అడ్డుకోవడమే లక్ష్యంగా పిటిషనర్లు ఈ వ్యాజ్యం దాఖలు చేశారని చెప్పారు. ఈ పోస్టుల భర్తీలో కేవలం ఈడబ్ల్యూఎస్ వర్గానికి మాత్రమేగాక, అన్ని వర్గాలకు స్థానం కల్పించామని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాదుల వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం వెటర్నరీ వైద్యుల పిటిషన్‌ను కొట్టేసింది.



శుక్రవారం శాంతిపురంలో జరిగిన బహిరంగసభకు హాజరైన ప్రజలు

# రాష్ట్రంలో వచ్చేది ప్రజాప్రభుత్వమే

యువతకు వద్దా అని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు అధికారంలో రాగానే మూడువేల వంతున నిరుద్యోగ భృతి అందించడంతో పాటు ఏటా నాలుగు లక్షలు ఐదేళ్లలో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రైతే రాజు అని రాష్ట్రంలో మరలా రైతు రాజ్యం తెస్తానన్నారు. రైతులకు ఏటా ఇరవై వేల సాయంతో పాటు బిందుసేద్యంను మరలా అందుబాటులో తెస్తామన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యేలు ప్రజాద్రోహులుగా మారారంటే సిఎం జగన్ అందుకు కారణమన్నారు. ఎచ్చెర్లలో సాక్షి విలేకరి, శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే పి.ఎ. చనిపోయాడని రాష్ట్రంలో ఎవరికీ బ్రతికే హక్కు లేదా అని ప్రశ్నించారు. తెదేపా ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల వేతనాలను 4వేల నుంచి రూ10500లకు పెంచి ఆదుకున్నామన్నారు. ప్రభుత్వం అంటే వెట్టిచాకిరీ చేయించడం కాదన్నారు. మరలా అధికారంలో రాగానే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలకే గౌరవం లేకుండా పోయిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఇచ్చేది గోరంత, పబ్లిసిటీ చేసుకునేది కొండంత అని విమర్శించారు. రాష్ట్రంలో సంపద సృష్టించి తద్వారా వచ్చే ఆదాయంతో పేదలకు మరింత రెట్టింపుగా పథకాలు అందిస్తామని ప్రకటించారు.

**ధైర్యం ఉంటే వాళ్లను తొలగిస్తావా జగన్ :** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వేలకోట్లు దోచుకున్నారని చంద్రబాబు విమర్శించారు. ఆయన ఇంట్లో మంత్రి, ఎమ్మెల్యే, ఎంపిలు ఉన్నారని ధైర్యం ఉంటే వారిని తొలగిస్తావా జగన్ అంటూ ప్రశ్నించారు. కమీషన్లు ఇచ్చే వారిని, వ్యాపార భాగస్వాములను ఏమీ చేయరని పేర్కొన్నారు. వైఎస్సార్సీ నేతలకు ప్రజలకు మంచి చేయాలని లేదని దోపిడీలు చేస్తున్నారన్నారు. పుంగనూరు వద్ద ఆవులపల్లి సమీపంలో నిర్మిస్తున్న ప్రాజెక్టుకు సంబంధించి రైతులకు ఆర్అండ్ఆర్, భూపరిహారం ఇవ్వక 2200కోట్లతో టెండర్ పిలిచారన్నారు. అనుమతులు లేని పనులపై రైతులు ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తే ఎన్‌జిటి 100కోట్ల జరిమానా విధించిందన్నారు. 15000కోట్ల రూపాయలు పనులు చేయకుండానే తీసుకున్నారని పేర్కొన్నారు. మెక్కిన డబ్బులు వెనక్కి కక్కిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. అంతకుముందు చంద్రబాబు శాంతిపురం మండలం శివపురం వద్ద సొంతంగా నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణంను పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడుగాజుల ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, విశ్వనాథనాయుడు, ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, మునస్వామి, జనార్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 30-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
తదియ ఉ.9.44, ఆశ్లేష తె.5.42,
వ.సా.5.18-7.05,
దు.ఉ.6.36-7.20, పూర్వాషాఢ కార్తె
శుభసమయం ఉ.7.45-8.15
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** ప్రాధాన్యతలేనటువంటి సీటుకు బదిలీ చేయబడతారు. మనోధైర్యం కలిగి ఉంటారు.

**వృషభం :** అర్థరహితమైన వివాదాలు అనర్థాలకు దారితీయకుండా జాగ్రత్తలు వహించండి.

**మిథునం :** కీలకమైన ఆర్థిక పత్రాలు చేతికందుతాయి. స్వల్పకాలిక ట్రాన్సాక్షన్స్ లాభిస్తాయి.

**కర్కాటకం :** మీ కృషి పదుగురి మెప్పును సాధిస్తుంది. కొత్త స్నేహితులు పరిచయమవుతారు.

**సింహం :** చాలా విషయాలలో ఒంటరి పోరాటం చేస్తారు. రహస్య ఋణాలను చేస్తారు. దైవదర్శనం.

**కన్య :** కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన అంశాలలో లబ్ధిని పొందుతారు. వస్తు లాభాలు.

**తుల :** ఇతరులతో మాట్లాడేప్పుడు సంయమనం పాటించండి. మానసిక ప్రశాంతత లోపిస్తుంది.

**వృశ్చికం :** మీ కష్టసుఖాలను పంచుకునే ఆత్మీయులు అందుబాటులో ఉంటారు.

**ధనుస్సు :** గతంలో దూరమైన కొంతమంది వ్యక్తులు తిరిగి చేరువవుతారు. ప్రయాణాలు.

**మకరం :** పనులలో ఏకాగ్రత లోపించకుండా క్రమపద్ధతిలో నడచుకుంటారు. దైవదర్శనం.

**కుంభం :** ప్రయాణాలు అలసటకు గురి చేస్తాయి. సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** ఇతరులకు మిమ్మల్ని విమర్శించే అవకాశం దొరకడం అప్రశాంతతకు కారణం అవుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తగ్గిన నేరాల సంఖ్య: డిజిపి

1,75,612 కేసులు నమోదు కాగా 2023లో 1,61,334 కేసులకు తగ్గాయి. హత్యలు, దాడులు, దోపిడీలు, దొంగతనాలు, ఘర్షణలు, మహిళలపై నేరాలు, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు గణనియంగా తగ్గుముఖం పట్టాయి. హత్యలు, హత్యాయత్నం కేసులు 10శాతం, దోపిడీలు 28.57శాతం, దొంగతనాలు 37.24శాతం, పగటి దొంగతనాలు 13.41 శాతం, రాత్రి దొంగతనాలు 13.54 శాతం, రోడ్డు ప్రమాదాలు 7.83 శాతం ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 15.20 శాతం, సైబర్ నేరాలు 25.52 శాతం తగ్గాయి. పోలీసు బీట్లు పునర్వ్యవస్థీకరించడం, నిరంతర పర్యవేక్షణ, అనుమానితుల వేలిముద్రల సేకరణ, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం వంటి విధానాలను పటిష్ఠంగా అమలు చేశాం. మహిళా భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించి సత్ఫలితాలను సాధించాం. అసాంఘిక శక్తులపై నిఘా, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, మహిళా పోలీసుల సమర్థ వినియోగం, పీడీ యాక్ట్ ప్రయోగం, కన్విక్షన్ బేస్డ్ విధానాలతో నేరాలను గణనీయంగా తగ్గించగలిగాం. పోలీసు శాఖకు చెందిన 4,92,142 కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించాం. రౌడీల్లో వెయ్యి మంది జైళ్లలో ఉన్నారు. ఈ ఏడాది 900మంది రౌడీలకు న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధించగలిగాం. మరో 200 మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశాం. 2023లో రాష్ట్రంలో మహిళలపై నేరాలతోపాటు అన్ని రకాల నేరాలను గణనీయంగా తగ్గించడంలో పోలీసు యంత్రాంగం సమర్థవంతమైన పాత్ర పోషించింది. క్షేత్రస్థాయి వరకు పోలీసింగ్ వ్యవస్థను విస్తృత పరచడం, సమర్ధ పర్యవేక్షణ, సున్నిత ప్రాంతాల జియో మ్యాపింగ్ వంటి విధానలతో మహిళలకు పటిష్ట భద్రల. 2022లో కంటే 2023లో మహిళలపై అత్యాచార కేసులు 28.57శాతం, వరకట్న కేసులు 11.76శాతం, మహిళలపై ఇతర నేరాలు 14శాతం తగ్గడమే అందుకు నిదర్శనం. సమర్ధ పోలీసింగ్ విధానలతో రాష్ట్రంలో అన్ని రకాల నేరాలు భారీగా తగ్గాయి. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను సమర్ధంగా కట్టడి చేస్తున్నాం. నాటుసారాపై ఉక్కుపాదం మోపాం. మూడేళ్లలో 5 లక్షల కేజీల గంజాయిని జప్తుచేశాం. గిరిజనులకు 2.52లక్షల ఎకరాల్లో ప్రత్యమ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నాం. విలేకరుల సమావేశంలో అదనపు డీజీ (శాంతి, భద్రతలు) శంకబ్రత బాగ్చి, డీఐజీ రాజశేఖర్‌బాబు కూడా పాల్గొన్నారు.

| DrawDate on:29/12/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:219 | DAY - KUIL SERIES Dr No:219 |
| 1st Prize Rs.100000/- 516809 | 1st Prize Rs.100000/- 938193 |
| 2nd Prize Rs.7000/- 64981 | 2nd Prize Rs.7000/- 80961 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12043 12907 18823 43141 56080 | 16029 30661 31178 62165 62362 |
| 67767 75877 77087 78252 93974 | 65181 84070 90272 90687 94381 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0276 0407 0942 2282 2386 4856 6009 | 0402 0643 1272 1757 3018 4940 5589 |
| 6139 8012 9126 | 8659 9829 9910 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0149 0235 0491 1035 3907 4011 4503 | 1742 2842 3970 4111 8271 8458 8914 |
| 6044 6476 9330 | 9186 9662 9708 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0207 1372 2890 5130 6867 8002 9034 | 0079 1700 3239 4478 5501 7319 8930 |
| 0321 1488 3064 5155 6875 8097 9069 | 0114 2063 3250 4492 5700 7531 8961 |
| 0366 1490 3182 5301 6974 8182 9082 | 0178 2160 3259 4767 6051 7742 8970 |
| 0412 1501 3264 5446 7015 8185 9257 | 0316 2216 3318 4782 6054 7902 9065 |
| 0493 1594 3509 5497 7124 8188 9500 | 0425 2232 3453 4905 6191 7969 9174 |
| 0547 1667 3541 5623 7231 8195 9519 | 0498 2248 3600 4924 6555 8056 9310 |
| 0574 1682 3557 5636 7262 8240 9660 | 0626 2317 3630 4955 6675 8274 9451 |
| 0700 1683 3962 5798 7325 8254 9664 | 0712 2483 3653 4956 6719 8319 9757 |
| 0702 1791 4169 6182 7332 8318 9736 | 0798 2485 3697 4964 6756 8376 9809 |
| 0802 1852 4206 6335 7408 8636 9777 | 0844 2490 3933 5109 6863 8420 9913 |
| 0809 2047 4256 6492 7650 8649 | 0896 2583 3998 5196 6895 8520 |
| 1022 2479 4332 6499 7699 8711 | 0942 2702 4137 5326 7073 8569 |
| 1046 2729 4352 6581 7717 8768 | 1410 2902 4250 5343 7119 8601 |
| 1102 2767 4514 6718 7742 8916 | 1607 3067 4253 5346 7126 8615 |
| 1152 2843 5064 6832 7878 8975 | 1626 3072 4375 5392 7153 8868 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:29/12/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:219 | DAY - DEAR SERIES Dr No:219 |
| 1st Prize Rs.100000/- 284700 | 1st Prize Rs.100000/- 427398 |
| 2nd Prize Rs.7000/- 61246 | 2nd Prize Rs.7000/- 65047 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16920 29909 35022 40600 47633 | 00132 31366 31633 50224 55133 |
| 78664 81781 89261 93401 96529 | 70438 72165 78236 78671 81452 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0291 0319 1060 1582 2083 3719 4529 | 0767 2467 2998 3164 4509 5072 5149 |
| 5060 6527 8573 | 5813 6391 7921 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0022 2335 2560 3356 4133 4599 5159 | 4094 6568 6743 6850 7253 7596 7997 |
| 6395 6441 8949 | 8153 8662 9014 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1415 2428 4624 5771 7474 8935 | 0119 1883 3503 4797 6238 7892 9117 |
| 0084 1426 2628 4661 5836 7516 8958 | 0151 2034 3509 4819 6292 7914 9189 |
| 0210 1502 2759 4760 5890 7568 8964 | 0189 2120 3510 4864 6429 7987 9237 |
| 0301 1565 2898 4798 5910 7582 9126 | 0271 2198 3514 4886 6585 8099 9481 |
| 0339 1589 3079 4894 6363 7618 9303 | 0280 2389 3644 4992 6656 8102 9668 |
| 0503 1617 3083 4906 6407 7952 9498 | 0460 2590 3689 5081 6843 8170 9759 |
| 0598 1738 3112 4921 6428 7995 9675 | 0537 2722 3742 5135 6986 8374 9829 |
| 0639 1795 3324 5027 6710 8033 9730 | 1054 2844 3789 5296 7040 8574 9836 |
| 0710 1831 3397 5131 6897 8142 9786 | 1074 2846 3855 5562 7164 8633 9936 |
| 0923 1839 3431 5151 6955 8177 9923 | 1336 2897 3953 5624 7239 8648 9966 |
| 0957 1849 3435 5225 7049 8248 | 1357 2969 4027 5881 7297 8720 |
| 1050 1973 3524 5379 7160 8351 | 1483 3175 4072 5965 7342 8745 |
| 1180 2072 3569 5510 7240 8578 | 1593 3348 4210 5999 7397 8808 |
| 1226 2198 3742 5649 7277 8843 | 1796 3486 4350 6029 7788 8872 |
| 1360 2379 4382 5692 7337 8856 | 1875 3490 4590 6202 7842 9069 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:29/12/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:219 | DAY - VAIRAM SERIES Dr No:78 |
| 1st Prize Rs.100000/- 143657 | 1st Prize Rs.50000/- 351186 |
| 2nd Prize Rs.7000/- 58917 | 2nd Prize Rs.7000/- 58827 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12007 24067 38160 41722 43058 | 02944 13579 27383 34496 35581 |
| 65644 78386 78595 79402 93499 | 49242 62618 67272 74991 94847 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1437 1640 2294 2988 3821 4735 5307 | 0236 0479 1123 3902 4814 4979 7504 |
| 6201 6413 8105 | 8098 8339 8525 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0114 0631 2797 2829 4897 4963 6626 | 1357 2290 2361 2544 3213 3684 6283 |
| 7157 7761 8337 | 7600 8246 8982 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 1619 2940 4851 6999 7948 8792 | 0182 1872 2537 4003 5738 7551 9017 |
| 0139 1705 2952 4910 7015 7956 8813 | 0197 1925 2784 4151 5860 7583 9083 |
| 0189 1754 3044 4927 7086 8027 9053 | 0211 1961 3049 4166 5896 7708 9270 |
| 0190 1755 3486 5028 7149 8249 9192 | 0414 1972 3097 4643 5914 7809 9293 |
| 0243 1803 3822 5182 7270 8273 9217 | 0475 1981 3105 4695 6175 7821 9358 |
| 0258 2151 4065 5318 7312 8311 9488 | 0647 2126 3191 4869 6270 8208 9403 |
| 0520 2278 4107 5765 7446 8346 9503 | 0673 2137 3220 4938 6359 8277 9430 |
| 0675 2413 4291 5933 7447 8467 9642 | 0705 2171 3351 5129 6408 8638 9582 |
| 0878 2536 4345 6068 7627 8506 9788 | 0716 2268 3437 5198 6484 8756 9660 |
| 1107 2574 4353 6268 7753 8510 9972 | 1028 2352 3454 5251 6713 8822 9909 |
| 1233 2701 4429 6270 7754 8578 | 1034 2369 3638 5343 6789 8824 |
| 1255 2718 4667 6312 7828 8584 | 1070 2383 3707 5354 6996 8859 |
| 1314 2836 4736 6603 7842 8704 | 1092 2428 3792 5500 7090 8904 |
| 1396 2910 4786 6618 7905 8766 | 1210 2456 3909 5626 7283 8923 |
| 1601 2925 4828 6891 7932 8780 | 1843 2522 3917 5717 7355 9012 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:29/12/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:219 | DAY - MANI SERIES Dr No:78 |
| 1st Prize Rs.50000/- 662288 | 1st Prize Rs.50000/- 795675 |
| 2nd Prize Rs.7000/- 45274 | 2nd Prize Rs.7000/- 66515 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00120 03022 18865 31583 46056 | 09859 19623 32310 38278 40654 |
| 49572 69694 70757 73044 91973 | 66881 76822 85523 93857 98604 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0802 1926 2978 4251 4461 4754 6249 | 0270 1072 1560 2767 3842 4528 4998 |
| 7055 7498 8085 | 6017 7495 7765 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1920 2961 4386 4627 6183 6905 6944 | 0253 0536 0563 1256 1535 2267 5273 |
| 8422 9513 9591 | 5386 5494 7719 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0113 1992 2970 4411 5904 7300 8784 | 0062 1413 2246 4139 5513 7128 8437 |
| 0129 2010 3029 4451 5943 7392 8889 | 0110 1418 2248 4188 5633 7184 8554 |
| 0176 2056 3064 4592 6098 7422 8949 | 0123 1420 2667 4283 5666 7223 8559 |
| 0218 2144 3236 4632 6190 7531 9159 | 0181 1530 2682 4300 5743 7249 8676 |
| 0241 2159 3262 4823 6223 7564 9272 | 0307 1545 2886 4304 5793 7263 8696 |
| 0321 2166 3406 4953 6420 7710 9276 | 0446 1596 2976 4362 5915 7288 8863 |
| 0551 2167 3453 5078 6550 7780 9665 | 0645 1616 2977 4421 6022 7581 9058 |
| 0857 2260 3489 5114 6587 7999 9760 | 0708 1668 3152 4468 6033 7647 9117 |
| 1339 2375 3610 5219 6805 8196 9815 | 0800 1734 3393 4476 6232 7662 9182 |
| 1444 2459 3661 5339 6846 8219 9966 | 0815 1767 3641 4672 6350 7757 9818 |
| 1450 2591 3745 5406 6851 8394 | 0932 1910 3752 4727 6638 7877 |
| 1456 2619 3748 5602 6935 8423 | 0978 2073 3850 4867 6732 7991 |
| 1517 2631 3779 5625 7031 8467 | 1244 2089 4001 4907 6850 8004 |
| 1690 2712 3906 5735 7185 8576 | 1342 2187 4072 5287 6852 8082 |
| 1811 2953 4142 5834 7290 8758 | 1363 2222 4083 5364 7096 8211 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:29/12/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:219 | DAY - VISHNU SERIES Dr No:219 |
| 1st Prize Rs.50000/- 825581 | 1st Prize Rs.50000/- 134290 |
| 2nd Prize Rs.7000/- 66308 | 2nd Prize Rs.7000/- 73949 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28183 35919 43506 44796 52276 | 09227 17536 39966 66923 79169 |
| 52544 68576 74327 89848 96780 | 80320 81801 82987 87479 98452 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2946 4377 4668 4903 6004 6128 7200 | 0746 1750 1764 3731 4341 5608 6648 |
| 8445 8598 9282 | 7089 8318 8717 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1460 1481 2982 3858 4432 5879 7764 | 1653 1931 2169 2727 3031 3079 5375 |
| 8321 9705 9971 | 7514 7904 8430 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0162 1645 3368 4434 5836 7124 8632 | 0027 1184 3228 4318 5774 7085 8870 |
| 0445 1740 3432 4594 5847 7147 8648 | 0038 1273 3328 4377 5924 7100 9009 |
| 0543 1904 3508 4938 5850 7179 8794 | 0123 1500 3443 4473 5962 7102 9014 |
| 0615 2005 3511 5189 5882 7192 8897 | 0153 1742 3459 4478 5983 7184 9260 |
| 0720 2053 3659 5222 5991 7370 9130 | 0274 1880 3494 4863 6057 7351 9293 |
| 0844 2078 3791 5319 6001 7685 9349 | 0296 2351 3531 4941 6107 7694 9555 |
| 0863 2140 3796 5348 6075 7792 9467 | 0419 2385 3545 4975 6317 7774 9596 |
| 1034 2750 3924 5354 6090 7793 9480 | 0447 2494 3770 4978 6600 7797 9619 |
| 1038 2803 4025 5361 6217 7822 9507 | 0538 2541 3848 5116 6663 7913 9876 |
| 1135 2806 4042 5454 6298 7994 9535 | 0919 2601 3856 5165 6683 7914 9902 |
| 1356 2851 4077 5455 6360 8219 | 1062 2604 3961 5233 6704 8412 |
| 1370 2861 4087 5596 6369 8310 | 1076 2642 4129 5452 6727 8457 |
| 1384 3074 4195 5729 6665 8381 | 1081 2875 4194 5511 6897 8570 |
| 1538 3142 4289 5781 6699 8463 | 1162 2954 4287 5517 6940 8711 |
| 1595 3298 4351 5797 7054 8600 | 1166 3089 4288 5726 7024 8863 |


| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:29/12/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:219 | DAY - LION SERIES Dr No:78 |
| 1st Prize Rs.50000/- 952986 | 1st Prize Rs.50000/- 449942 |
| 2nd Prize Rs.7000/- 74142 | 2nd Prize Rs.7000/- 73233 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17723 28670 39368 41121 52226 | 16437 27158 38508 38907 49215 |
| 63366 74535 74922 85747 96327 | 51380 62686 73434 84435 95250 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1114 5162 5269 5715 5979 7282 7903 | 0731 1217 1663 6288 6702 7181 7203 |
| 8002 9389 9781 | 7898 7993 8986 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1613 2287 2643 4261 5001 5762 5839 | 2767 2818 6159 7063 7326 8182 8243 |
| 7333 8445 9110 | 8516 9090 9384 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1378 2666 4236 5705 7497 9034 | 0081 1340 3187 5276 6729 8116 9232 |
| 0138 1473 2669 4250 6090 7646 9038 | 0194 1429 3368 5409 6864 8148 9267 |
| 0163 1497 2846 4268 6133 7785 9186 | 0254 1794 3504 5416 6889 8262 9310 |
| 0322 1758 2847 4445 6424 7929 9264 | 0334 1847 3827 5706 6918 8302 9425 |
| 0383 1840 3183 4447 6499 8113 9280 | 0387 1900 3968 5731 6938 8453 9580 |
| 0439 1917 3297 4470 6673 8214 9395 | 0438 2177 4076 5798 7270 8531 9648 |
| 0505 2121 3395 4489 6681 8245 9555 | 0445 2182 4188 6179 7384 8674 9852 |
| 0525 2271 3554 4543 6744 8307 9663 | 0510 2228 4320 6222 7455 8888 9909 |
| 0653 2371 3922 4692 6771 8390 9789 | 0520 2328 4411 6237 7457 8951 9932 |
| 0711 2378 3941 4822 6773 8515 9823 | 0777 2448 4611 6277 7517 8969 9945 |
| 0938 2384 3960 4881 6819 8780 | 0803 2693 4705 6356 7705 8971 |
| 1021 2408 4053 4907 6869 8802 | 0853 2736 4940 6380 7754 9016 |
| 1065 2433 4054 5329 6896 8877 | 0903 2784 5046 6406 7914 9027 |
| 1087 2451 4091 5433 7140 8907 | 1030 2789 5126 6424 7956 9063 |
| 1147 2458 4171 5613 7149 9002 | 1040 3109 5230 6507 7991 9176 |

## లోకేష్‌కు సిఐడీ నోటీసులు

మూర్తి స్పష్టం చేసారు. ఈ క్రమంలో ఏసీబీ కోర్టు ఆదేశాలు అనుసరించి సీఐడీ నారా లోకేష్‌కు నోటీసులు జారీ చేసింది. కోర్టు సూచనల మేరకు శుక్రవారం సీఐడీ అధికారులు లోకేశ్‌ను వాట్సాప్ ద్వారా నోటీసులు పంపించారు. నోటీసులు అందుకున్నట్లు వాట్సాప్‌లోనే సీఐడీ ఆయన తిరిగి సమాధానం ఇచ్చారు. ఈ కేసు తదుపరి విచారణను ఏసీబీ కోర్టు ఇప్పటికే జనవరి 9కి వాయిదా వేసింది.

## సామాజిక న్యాయం.. వైఎస్సార్సీ విధానం

వేస్తున్నారన్నారు. నేడు రాష్ట్రంలో 70 శాతం మంది బడుగు బలహీన వర్గాలకు, పేదలకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని కొనియాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలనను కొనసాగిస్తున్నా రన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను చంద్రబాబు ఓటు బ్యాంకుగానే వాడుతుంటే ఆయా వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తున్న నేతగా ముఖ్యమంత్రి నిలిచిపోతున్నారన్నారు. దివంగత మహానేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇవ్వడం వల్ల నేడు అనేక మంది ముస్లిం యువత ఉన్నత చదువులు చదివి డాక్టర్లుగా, ఇంజినీర్లుగా నిలిచిపోయారన్నారు. అనంతపురం జిల్లాలో తిమ్మమ్మ మర్రిమానుకు ఉన్నంత వయస్సు చంద్రబాబుకు ఉందని కానీ ఏనాడూ ఆయన ప్రజా సంక్షేమ పాలనను అందించలేదన్నారు. ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు, మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ సీఎంగా జగనన్నను మరోమారు చేయాలన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ సిఎంతో అన్ని వర్గాలకు ప్రాధాన్యత చేకూరుతోందన్నారు.



కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు జ్ఞాపికను అందచేస్తున్న సీఎం జగన్

# సిఎం జగన్‌ను కలిసిన కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ

**విజయవాడ.డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను తన కార్యాలయానికి సాదరంగా ఆహ్వానించిన సీఎం జగన్ ఆయనకు జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం సీఎం జగన్, కేంద్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి మన్‌సుఖ్ మాండవీయలు కొద్ది సేపు బేటీ అయ్యారు. కేంద్ర సహకారంలో వైద్య ఆరోగ్యశాఖలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్నామని సీఎం జగన్ ఆయనకు వివరించారు. అనుహ్యామై రీతిలో వైద్య ఆరోగ్య సేవలు ఏపీలో ప్రజలకు అందుతున్నాయని కేంద్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ సీఎం జగన్‌తో అన్నారు. ఇది నిజంగా అద్భుతమన్నారు. జాతీయ స్దాయిలో ఏ రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్ద కీలకంగా ఏపీలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు.

## లైబీరియాలో పెట్రోల్ ట్యాంకర్ పేలి 40 మంది మృతి!

**మాన్‌రోవియా,డిసెంబర్ 29 :** లైబీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో 40 మంది పౌరులు దుర్మరణం పాలయ్యారు. ట్యాంకర్ నుంచి లీకవుతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి జనం గుమిగూడిన సందర్భంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ మేరకు లైబీరియా అధికారులు వెల్లడించారు. క్షతగాత్రుల సంఖ్యపై స్పష్టత లేదన్నారు. టొటోటా పట్టణంలో జరిగిన ఈ పేలుడు ఘటనలో 83 మంది గాయపడ్డారని తెలిపారు.



# వైఎస్సార్సీపీని టచ్ చేసే దమ్ము ఏ పార్టీకి లేదు

## అరకు ఎంపి గొట్టేటి మాధవి

**హుకుంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త** ఆదివాసీల సీమలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర ఉవ్వెత్తున ఎగసి... ఉత్సాహంగా సాగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్రలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బస్సుయాత్రలో భాగంగా వచ్చిన ప్రజా ప్రతినిధులు అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, ఎంపీ గొట్టేటి మాధవి, జీసీసీ చైర్ పర్సన్ శోభా స్వాతిరాణి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజులు హుకుంపేట మండలంలో నాడు - నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం హుకుంపేట జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరయ్యారు. చంద్రబాబుది ఒక మొగుడు... నాలుగు పెళ్లాల స్కీమ్... జనసేన కాదది... భజన సేన, బాణాల్లా ఓట్లను ఎక్కుపెట్టి గిరిజనులు జగన్‌ను సీఎం చేయాలి : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపు ఈ సందర్భంగా అశేషంగా తరలివచ్చిన బహిరంగ సభలో ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్రకు వస్తున్న జనసందోహాన్ని టీడీపీ చూస్తే గుండెల్లో రైళ్లు పరుగెడతాయని, చంద్రబాబు గిరిజనుల విషయంలో ఎన్నో డ్రామాలు ఆడాడని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు అప్పట్లో బ్రిటిష్ బానిస సంకెళ్ల తెంచేందుకు బాణాలు ఎక్కుపెట్టినట్టే వచ్చే ఎన్నికల్లో ఓట్ల రూపంలో గిరిజనులు జగన్‌కు వేసి గెలిపించుకోవాలని కోరారు. గిరిజన ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేసేందుకు జగన్ కంకణ బద్ధులై ఉన్నారని, అంతటా అద్భుతమైన రహదారులను నిర్మించి ఆదివాసీల ప్రాంత స్వరూపాన్ని మార్చేశారని కొనియాడారు. అటవీ భూమి హక్కుల చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే నన్నారు. చంద్రబాబు పేరు చెబితే ఒక స్కీమ్ గుర్తుకు రాదని, ఇప్పుడు కొత్తగా ఒక మొగుడు... నాలుగు పెళ్లాల స్కీమ్ పేరుతో ఎన్నికల ముందు ప్రజలకు వస్తున్నారని ధర్మశ్రీ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ది జనసేన కాదని, అది భజన సేన అని హేళన చేశారు. చంద్రబాబును ఎక్కడ పెట్టాలో పెట్టి.. ఎక్కడికి తొక్కాలో గిరిజన ప్రజలకు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. గిరిజనులంతా ఓట్ల బాణాలను ఎక్కుపెట్టి జగన్‌ను సీఎం చేయాలని పిలుపునిచ్చారు. అరకు ఎంపీ గొట్టేటి మాధవి మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో వైసీపీని టచ్ చేసే దమ్ము మరే పార్టీకి లేదని సాధికార యాత్రకు వస్తున్న జనాన్ని చూస్తుంటే తెలుస్తోందన్నారు. పొత్తులు పెట్టుకుని టీడీపీ, జనసేన గుంపులు గుంపులుగా వస్తుంటే, జగన్ అన్న ఒక్కరే పోటీకి దిగుతున్నందున రాష్ట్రమంతటా కూడా ఎగిరేది వైసీపీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు కోసం నిత్యం ఆలోచించే ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని గిరిజనులతో పాటుగా అందరి పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి పాడేరులో కాలేజీ ఏర్పాటు చేశారని, సాలూరులో గిరిజన యూనివర్సిటీ, గిరిజన ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనని ఉద్ఘాటించారు. గిరిజనుల జీవితాల్లో వెలుగు చూసేందుకు జగన్ నిరంతరం పరితపిస్తున్నారని, ఆదివాసీల పట్ల ప్రేమ, ఆప్యాయత చూపే నేత తెలుగుదేశం పార్టీలో ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో గిరిజన శాఖకు మంత్రి పదవి కూడా ఇవ్వలేదని, జగన్ తన హయాంలో డిప్యూటీ సీఎం పదవి ఇచ్చి ఆత్మగౌరవాన్ని నిలిపారన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు మరింత సౌకర్యవంతంగా వసతి

### తిరుపతిలో అచ్యుతం, శ్రీపథం బ్లాక్‌లకు శంకుస్థాపన



**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశవిదేశాల నుండి వస్తున్న సామాన్యభక్తుల సౌకర్యం కోసం తిరుపతిలో మరింత సౌకర్యవంతంగా వసతిసముదాయాలు నిర్మిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ సామాన్యభక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఎలాంటి అసౌకర్యం కలగకుండా శ్రీవారి దర్శనం, అన్నప్రసాదం, బస తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భక్తులకు మరింత మెరుగ్గా వసతి కల్పించడంలో భాగంగా తిరుమల, తిరుపతిలో ఉన్న విశ్రాంతి గృహాల్లో అవసరమైన వాటిని ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా తిరుపతిలో దాదాపు 70 సంవత్సరాల క్రిందట నిర్మించిన గోవింద రాజ స్వామి సత్రం(రెండవ సత్రం)స్థానంలో 209కోట్ల రూపాయలతో అచ్యుతం, కోదండరామస్వామి సత్రం(మూడోసత్రం)స్థానంలో 209 కోట్లరూపాయలతో శ్రీపథం వసతి సముదాయాలు నిర్మించేందుకు శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.. ఒక్కో బ్లాక్‌లో 4,100మంది లెక్కన మొత్తం 8,200మంది భక్తులు ఇందులో బసచేసే అవకాశం ఉంటుందన్నారు. దాదాపు 200కుపైగా కార్లు, ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. తిరుపతిలో పాత గోవిందరాజస్వామిసత్రాలు స్థానంలో నిర్మితంకానున్న అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం,సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు రోజురోజుకూ లక్షమందికిపైగా భక్తులు వస్తున్నారని, వీరందరికీ తిరుమలలో వసతి కల్పించడం గగనంగా మారడంతో తిరుపతిలో మరింత సౌకర్యవంతంగా టిటిడినే వసతి సముదాయాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలో మూడుసంవత్సరాల కాలవ్యవధిలో నిర్మాణంకానున్న వసతిసముదాయాలు ఒక్కో బ్లాక్‌ను 7.04లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎనిమిది ఫ్లోర్‌లతో నిర్మిస్తామన్నారు.

# తిరుపతిలో కరోనా

## బెంగళూరు నుండి వచ్చిన వృద్ధురాలికి పాజిటివ్

**తిరుపతి,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో మరోసారి కరోనా కలకలం రేకెత్తింది. తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆస్పత్రిలో నలుగురు అనారోగ్య రోగులకు చేసిన కోవిడ్ ర్యాపిడ్ పరీక్షల్లో నలుగురికి పాజిటివ్‌గా నిర్ధారణకావడంతో వైద్యాధికారులు ఉలిక్కిపడ్డారు. పక్కరాష్ట్రాల్లో వస్తున్న కోవిడ్ కేసులను దృష్టిలో ఉంచుకుని వైద్యఆరోగ్యశాఖ తిరుపతి జిల్లా పరిధిలోని రుయా ఆస్పత్రి, ఏరియా ఆస్పత్రి, ప్రాంతీయ వైద్యశాలల్లో పరీక్షా కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో రూయా ఆస్పత్రిలో 20మందికిపైగా ర్యాపిడ్ పరీక్ష నిర్వహించారు. నలుగురికి పాజిటివ్ లక్షణాలు గుర్తించగా,ముగ్గురు తిరుపతికి చెందిన వారు, ఒక వృద్ధురాలు బెంగుళూరు నుండి తిరుమలకు వచ్చి దర్శనానంతరం తిరుపతికి రావడంతో పాజిటివ్‌గా గుర్తించారు.అయితే కోవిడ్ ఐసోలేషన్ వార్డులోఉంచి ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. ఈ కోవిడ్ పరీక్షల పాజిటివ్ వచ్చిన వారిని అనుమానితులుగా భావిస్తున్నామని,
ఆర్టీపిసిఆర్ పరీక్షలో పాజిటివ్ వస్తేనే పాజిటివ్‌గా నిర్ధారణ చేస్తామని తిరుపతి డిఎంహెచ్ఒ డాక్టర్ యు.శ్రీహరి తెలిపారు.

# శ్రీవారి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలి

## - తిరుమలలో ప్రముఖులు





తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి ఎస్‌పి సింగ్‌బహిల్

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్త ప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ మంచి జరగాలని, రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో శుభాలు కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. తిరుమలఆలయంలో సామాన్యభక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి ఎస్‌పి సింగ్‌బహిల్, ఏపి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీలక్ష్మి,ఆర్మీజనరల్ అనిల్‌ఛౌహాన్, సింగర్ మంగ్లీ,టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ తదితరులు వేర్వేరుగా విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రంలో మరికొన్ని రైళ్ల రద్దు.. ఇంకొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 29 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రత పనుల కారణంగా సింహాద్రి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు మరికొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే ఇంకొన్ని కొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

**రద్దు చేసిన రైళ్లు :** గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 01 నుంచి 14 వరకు, అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనవరి 02 నుంచి జనవరి 15 వరకు రద్దు చేశారు. విజయవాడ- విశాఖపట్నం- విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 22702/01 ఉదయ్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను జనవరి 01, 02, 03, 05, 06, 08, 09, 10, 12, 13 తేదీల్లో ఇరువైపులా రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** జనవరి 01, 08 తేదీల్లో ఎర్నాకులం నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 22643 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 05, 10, 12 తేదీల్లో బెంగుళూరు నుంచి గౌహతికు బయల్దేరే నెంబర్ 12509 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 03, 05, 10, 12 తేదీల్లో ముంబై నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 11019 కొంణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 01, 03, 05, 06, 08, 10, 12, 13 తేదీల్లో విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు స్టేషన్‌ల మీదుగా మళ్లించారు. ధాన్‌బాద్ నుంచి అల్లెప్పీకు బయల్దేరే నెంబర్ 13351 బొకారో స్టీల్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 01 నుంచి 14 వరకు, టాటానగర్ నుంచి బెంగుళూరుకు వెళ్లే నెంబర్ 12889 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 05, 12 తేదీల్లో టాటానగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 18111 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 04, 11 తేదీల్లో, హరియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 02, 07, 09, 14 తేదీల్లో, జసిధి నుంచి తాంబరం వెళ్లే నెంబర్ 12376 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 03, 10 తేదీల్లో, హరియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18637 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 06, 13 తేదీల్లో నిడదవోలు, భీమవరం టౌన్, గుడిబండ, విజయవాడల మీదుగా మళ్లించామన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో స్వర్ణకారుల కుటుంబం ఆత్మహత్య



**అనకాపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త** అనకాపల్లి లో స్వర్ణకారులు కుటుంబం ఆత్మహత్య చేసుకుంది.అనకాపల్లి పట్నంలో తెనాలి ప్రాంతానికి చెందిన స్వర్ణకారుని కుటుంబం ఆత్మహత్య చేసుకున్న విషద సంఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ముగ్గురు పిల్లలతో సహా భార్యభర్తలు ఆత్మహత్య చేసుకోగా. 9 సంవత్సరాల చిన్నారి, కోనవూపిరితో ఉంటే స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి కి తరలించారు. వివరాల్లోకెళ్తే స్థానిక రెసిడెన్షియల్ ఫ్లాట్లో లో ఉంటున్నారు. స్వర్ణకార వృత్తి చేసుకుంటే జీవన సాగిస్తున్నారు. శివరామకృష్ణుడు(40) భార్య, ముగ్గురు కుమార్తెలతో నివాసం వుంటున్నారు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఫైనాన్సర్ ఒత్తిడి ఎక్కువై ఆత్మహత్యకి పాల్పడినట్టు తెలియవచ్చు భార్య పద్మావతి(38) ముగ్గురు పిల్లలతో కలసి గురువారం రాత్రి సైనైడ్ కలిపి తాగినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామునే పోలీసులకు అందిన సమాచారం ప్రకారం వెంటనే సంఘటన పరిశీలించిన అప్పటికే భార్యభర్తలు ఇద్దరు పిల్లలు వేదవైష్ణవి (15) జాహ్నవి లక్ష్మి (13) చనిపోయినట్లు ఒకరు చిన్న కుమార్తె కుసుమ ప్రియ కొన ఊపిరితో ఉన్నట్లు గ్రహించి చిన్నారిని స్థానిక ప్రభుత్వా ఆసుపత్రిలో తరలించారు. మిగతా వారిని ఎన్టీఆర్ హాస్పిటల్ పోస్టుమార్టంకి తరలించారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నాట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల్లో మైలవరం నుంచి పోటీ చేస్తా: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్త పతినిధి:** మైలవరం నుంచి వచ్చే ఎన్నికల్లోను పోటీ చేస్తానని ఆ నియోజకవర్గ ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్(కెపి)స్పష్టం చేసారు.సీఎం జగన్ ఆదేశాలను గౌరవిస్తానన్నారు.అవి తనకు శిరోధార్యమన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా విశ్వవ్యాపిత సమస్యగా మారిం దన్నారు. తాను సీఎంవోకు వెళ్ళి సీఎం జగన్‌ను కలిసిన మాట నిజమన్నారు. అయితే నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు,నిధుల కేటాయింపు తదితరంశాలపై సీఎం జగన్ తనతో మాట్లాడన్నారు.ఈ విషయంలో తాను ఎవ్వరి మాటలు పట్టించుకొనవసరం లేదని సీఎం జగన్ స్పష్టం చేసారన్నారు. ఎవ్వరి ప్రయత్నాలు వాళ్ళు చేస్తారు.ఎవో చెప్పుకుంటారు, వాటిని లెక్క చేయకుండా తన పనిని తాను చేసుకోవాలని సీఎం జగన్ సూచించారన్నారు.2019లో గతంలో నందిగామలో సానుభూతి ఓట్లతో తనను ఓడించిన వ్యక్తిపై గెలవా లన్న ఉద్దేశంతోనే మైలవరం నుంచి పోటీ చేసి గెలిచానన్నారు.మైలవరం ప్రజలు ఎప్పు డు తనకు అండగా ఉంటారని స్పష్టం చేసారు..మైలవరం నియోజక వర్గం నుంచి తాను గాని,తన సోదరు డినిగాని అధికార పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలబ డాలనే దిశలో మంత్రి జోగి రమేష్ విస్తృతంగా ప్రయత్నాలు చేసారు.ఈ దశలో వసంత రాజకీయాలకు దూరంగా ఉంటానని,ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించారు.దాంతో వసంతను అధి ష్టానం బుజ్జగించింది.
అక్కడి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కెపినే మైలవరం నుంచి తిరిగి పోటీలో నిలబడుతున్నారు.

# శివయ్య ఆలయంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ఎస్‌పిసిర్ భగేల్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు.ఆయన రాక సందర్భంగా దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.మంత్రి ఆలయానికి వచ్చిన తరువాత డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్యతో తాము ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. దాంతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు.
పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలు తీర్థ ప్రసాదాలను అందించారు.కాగా బిజెపి నాయకులు కోలా ఆనంద్‌కుమార్,బి.చంద్రప్పలు మంత్రిని కలసి స్వాగతం పలికారు.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.


CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 8th January 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 26-12-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 76 | HANUMAN JUNCTION | SHAIK KHASIM | 7711614 | 1 | 17297.67 | 3.7 |
| 77 | HANUMAN JUNCTION | SHAIK HUSSAIN | 7714880 | 2 | 1156605.24 | 245.4 |
| 78 | HANUMAN JUNCTION | KAMBALA VENKATESWARARAO | 7719886 | 1 | 73382.94 | 15.5 |
| 79 | ASWARAOPETA | MORLA VENKANNABABU | 7699233 | 1 | 350867.55 | 74.7 |
| 80 | ASWARAOPETA | AMBATI NAGA BABU | 7702088 | 1 | 372783.31 | 78.6 |
| 81 | ASWARAOPETA | KOMARAM BABURAO | 7705740 | 1 | 183791.92 | 38.9 |
| 82 | ASWARAOPETA | PAKANATI VENKATESWRA RAO | 7708066 | 3 | 299464.76 | 66.9 |
| 83 | ASWARAOPETA | GUVVALA SIVASANKAR NAIDU | 7708395 | 1 | 2231534.2 | 479 |
| 84 | ASWARAOPETA | NARLAPATI MAHESH BABU | 7711621 | 1 | 42427.56 | 8.9 |
| 85 | ASWARAOPETA | DEGALA SUGUNA KUMARI | 7711937 | 1 | 11384.32 | 2.4 |
| 86 | ASWARAOPETA | GADDIGOPULA VENKATA GANESH | 7713334 | 1 | 236711.33 | 50.1 |
| 87 | ASWARAOPETA | KODAPAKA LAKSHMI PATHI | 7715974 | 1 | 205204.58 | 43.5 |
| 88 | ASWARAOPETA | GOLLAKOTI MANGADEVI | 7716087 | 3 | 395813.86 | 83.5 |
| 89 | ASWARAOPETA | KOLA LAKSHMANA | 7716799 | 1 | 230324.59 | 49.4 |
| 90 | ASWARAOPETA | KAKANI NAGESWARARAO | 7717276 | 1 | 242276.88 | 53.5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

Krishna | 30th December 2023.



BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(16-01-24): అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL5863327. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5863241, 5913673, 5985243. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5878110, 5905280, 5905514. అనంత్‌పూర్; P567GOL5905306. భీమవరం భీమవరం జీఎల్; P519GOL5869881. చీరాల సంత బజార్ I; P6R9GOL5821779, 5856232, 6001800. కడప; P583GOL5919139. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5821587, 5871303. ద్వారకానగర్ జీఎల్; PI52GOL5857078, 5919552, 5919393, 5923882, 5923967, 5955593, 5985178. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5968236. గుడివాడ; P563GOL5860189, 5868030, 5907417, 5907894, 5907603, 5908057, 5965052, 5975301. గూడూర్; P5N7GOL5969976. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; P443GOL5846256, 5870045, 5947555, 5948003, 5948117, 5954696, 5986454, 5992814. (17-01-24) హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58GOL5868829, 5896193, 5916800. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; P4J6GOL5863910, 5934471, 5946910. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5807730, 5831379, 5885132, 5953994, 5964589. కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; P469GOL6014544. కంచర పాలెం జీఎల్; PI54GOL5879550, 5943253, 5957136, 5959924, 5968093, 6015763. కాశీబుగ్గ కేట్ రోడ్ జీఎల్; P6X9GOL5833932, 5907502, 5907646, 5907323, 6005712. కొత్తపేట గుంటూర్; P73FGOL5884156. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5840327, 5849378, 5855176, 5879834, 5886803, 5913668, 5913746, 5927293, 5976844, 5976938, 6005372, 6014570. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL6002837. (18-01-24) మదనపల్లె; P6Q8GOL5859848, 5934272, 5943176, 5987743. మధురవాడ జీఎల్; PI93GOL5844447, 5905533. మార్కాపూర్; PW03GOL5925676. ముర్రిపాలెం జీఎల్; PI94GOL5847672, 5935670. నంద్యాల శ్రీనివాస్ నగర్ జీఎల్; P4J5GOL5954050, 5985211, 5994932, 6015210, 6014607. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; P6W7GOL5896601, 5914075, 5987382. నెల్లూరు; P468GOL5883698, 5934710, 6001583. నెల్లూరు జీఎల్; P19IGOL5919285, 5958288, 5958471, 5957894, 5959187, 5958120. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట్ జీఎ; PXB4SGL5838734. నెల్లూరు వేదాయపాలెం జీఎల్; PXB5SGL5835501, 5835228, 5832903. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5822748, 5823030, 5823260, 5849094, 5878062, 5928078, 6004787. పాత గాజువాక జీఎల్; PB47GOL5832972, 5846952, 5924148, 5935506, 5955208, 5978371, 5994887, 6002692, 6018165. ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; P564GOL5863000, 5884539, 5917247, 5917068, 5986245, 6005048. పెద్దవాల్తేర్ జీఎల్; PI56GOL5869520, 6005206. పెందుర్తి జీఎల్; PI92GOL5840186, 5840029, 5845294, 5868173, 5868325, 5868266, 5876943, 5913024, 5924693, 5957773, 5964481, 5985812, 5983691, 6001280, 6017615. (19-01-24) రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PW04GOL5846904, 5855800, 5871150, 5904903, 5943345, 5954210, 5978073, 6015473. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; P467GOL5895901. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL5822036, 5855160, 5897284. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5839043, 5924499, 5978132, 5975705, 5986276, 5985497, 5983581, 6003151. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PX96GOL5917546, 5917365, 5928837. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్; P25WGOL5938132. సూళ్లూరుపేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PT47GOL5808111, 5816407, 5958169, 6002145. (20-01-24) తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; P6F5GOL5845438, 5845800, 5887255, 6016219. తెనాలి; P5L0GOL5859868, 5895549. తిరుపతి; P442GOL5815929, 5876548, 5956605, 5956713, 6003712, 6003864. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL5954349. తిరుపతి లీలామహల్ ఎల్; PNB1SGL6018271. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL5869291, 5880396, 5880233. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలనీ జీఎల్; PA76GOL5916967, 5968454, 5968595. విజయవాడ అజిత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL5869945, 5914084, 5934703, 5958527, 5977140, 6001133. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL5825980, 5826254, 5830306, 5830255, 5935158, 6006244. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL5875942, 5953985. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL5815661, 5854447, 5967298, 5975698, 5975557, 6016038. విజయవాడ లాబ్బీపేట్ జీఎల్; P409GOL5808942, 5809004, 5824590, 5955527, 5993489, 5993402. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL5978036, 5986072. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL5896544. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL5860471. వైజాగ్; P408GOL5816435, 5815817, 5849312, 5859817, 5884403, 5895601, 5917616, 5976252, 5978533, 6013875. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5849187, 5887527, 5955749, 6015961. విజయనగరం ఏ జె రోడ్ జీఎల్; P470GOL5831169, 5917817, 5955046, 5955520, 5954913, 5956143.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.

-ఆస్కార్ వైల్డ్

# ఎందుకీ బలవన్మరణాలు?

మేధస్సును పంచేవారు మనిషి.మనస్సును పంచే వారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగినంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రానురాను పెరిగిపోతుండటం ఆందోళనలోనా ఆందోళన కలిగిస్తున్నది. విద్యార్థిదశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావి భారత పౌరులనుచూసి దేశం నివ్వెరపోతున్నది. ముఖ్యంగా పరీక్షల సీజన్ ఆరంభమైన తర్వాత ఈ మరణాలు మొదలవుతున్నాయి. తెలంగాణలో పరీక్షల షెడ్యూల్ ప్రకటించిన గురువారం నాడే ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. వనపర్తి జిల్లా పీపనగండ్లకు చెందిన వర్ష అనే విద్యార్థిని హైదరాబాద్‌లోని హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నది.గురువారం మధ్యాహ్నం భోజన సమయం అనంతరం వాష్‌రూమ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.చదువుల ఒత్తిడిని తట్టుకోలేక ఆ విద్యార్థిని మృతిచెందిందనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇక ఈ యేడాది ఎంతమంది ఇలా బలైపోతారోననే ఆవేదన, ఆందోళన వ్యక్తమవుతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటి వారు దేశ భవిష్యత్తులో భాగస్వాములు కావాల్సిన చిన్నారుల అర్థాంతరంగా అస్తమించడం విచారకరం. భారత్‌లో 1995–2019 మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షాడెబ్బైరెండువేలు ఆరవైరెండుమంది బలవన్మరణాలకు పాల్పడినట్లుజాతీయ నేర గణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది. దేశంలో ప్రతిగంటకు సగటున ఒకవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని గతంలో ఎన్‌సిఆర్‌బి పార్లమెంటుకు నివేదించింది. పది,ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతోపాస్ అయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ఐఐటీల్లో సీట్లు పొందినవారు సైతం ఈచదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరమైన ఐఐటీల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. ఈ యేడాది జులైలో హైదరాబాద్‌లో ఐఐటీచదువుతున్న విద్యార్థి విశాఖపట్నం వెళ్లి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సంఘటన మరువకముందే మమతానాయక్ అనే మరో విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. 2019 నుంచి ఆ ఒక్క ఐఐటీలోనే ఏడుగురు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అక్కడేకాదు ప్రతిష్టాత్మకమైన జాతీయ విద్యాసంస్థల్లో చేరిన మెరికల్లాంటి విద్యార్థినీవిద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటీలో ఇప్పటివరకు 39మంది విద్యార్థులు,కేంద్రీయ యూనివర్సిటీల్లో 25 మంది, ఎన్ఐటిల్లో మరో 25మంది,ఐఐఎంలలో నలుగురు,త్రిపుల్ఐటిలో ఇద్దరు బలవన్మరణాలకు పాల్పడినట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి.విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాతనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. విధానాలు, ఆలోచనలు ఎన్నోఉన్నాయి. కానీ అమలుకు నోచుకోవడంలేదు. ఫలితంగా ప్రైవేట్‌విద్యపై ఆధారపడాల్సిన తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి.మరొకపక్క పిల్లల చదువులకై తల్లిదండ్రులకు ఆరాటం,ఆసక్తి అంతకంతకుపెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగా మారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలుచూస్తుంటే విస్తుపోవాల్సిందే. పిల్లల చదువుల కోసం స్వగ్రామాలను వదిలిపెట్టి కడుపు చేతపట్టుకొని నగరాలకు వలసవచ్చి చిన్నా,చితక జీవనం సాగిస్తున్నారు. కేవలం కార్పొరేట్ కాలేజీల్లో చదువుతేనే తాము కోరుకున్న కాలేజీల్లో కావాల్సిన కోర్సుల్లో సీటు దొరుకుతుందనే ప్రచారం పెరిగిపోయింది. మరొక పక్క ఇంజినీరింగ్, ఐఐటి,మెడికల్ వంటి ఉన్నత విద్యను అభ్యసించిన పిల్లలకు వెంటనేఉద్యోగాలు దొరకడమో,లేక విదేశాల్లో జీవనోపాధి లభించడమో చేస్తున్నతల్లిదండ్రుల్లో తమ పిల్లలకు కూడా అలాంటి జీవన సుఖం అందాలని ఆరాటం కలిగిస్తుంది.దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కార్పొరేట్ కాలేజీలు రకరకాలుగావల వేస్తున్నాయి.పిల్లలపై పడుతున్న ఒత్తిడి అంతాఇంతా కాదు. ఆటపాటలు లేవు, మరో ధ్యాస,వ్యాపకానికి అవకాశం లేకుండా చదివేలక్ష్యంగా రాత్రింబవళ్లు ఒత్తిడి పెంచి ఒక యంత్రంలా వారిని చదివిస్తున్నారు. ఈ మానసిక ఒత్తిడితోపాటు అశాంతిని భరించలేక ఇటు తల్లిదండ్రులను ఒప్పించలేక తమలో తాము నలిగినలిగి విపరీతమైన టెన్షన్‌కు గురైఆత్మహత్యలకుపాల్పడుతున్నారు.కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యకు పాల్పడాల్సివచ్చిందో స్పష్టంగా లేఖలు రాసి తనువు చాలిస్తున్నారు.మొత్తంమీద అలా బట్టిపట్టిర్యాంకులు సంపాదించిన వారిలో కొందరు ఐఐటిల్లాంటిసంస్థల్లో చేరినా అక్కడ బోధనాపద్ధతుల విధానంలో ఇమడలేకపోతున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి.స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానాల రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాలి. విద్యార్థి లోకాన్ని ఈ బలవంతపు చావులనుండి బయటపడేసేం దుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణ మిది. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులను దేశం కోల్పోతుంది.

ధైర్యం ఒక ఆయుధం. దాన్ని పట్టుకుంటే అసాధ్యాలన్నీ సుసాధ్యాలవుతాయి.



రోజర్

పదుగురు తలవంచే చోట మనమూ తలవంచటం వినయ లక్షణం.



టి. ఫుల్లర్

# మత్తుపై మాటల్లోకాదు చేతల్లో చూపాలి

**మానవ జీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు కూడా లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలు చేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది.**

దామెర్ల సాయిబాబ


ఒక్క మాట

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెప్తున్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో ఈ మహమ్మారి యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది.మరోవైపు నేరాల సంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతానికిపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత భారతే అగ్రస్థానం.2004లో భారతదేశంలో కోటిడెబ్బైలక్షల మందికిపైగా మత్తుమందు వాడకందారులు ఉండగా ప్రస్తుతం పదికోట్లకు చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. మత్తుమందుల వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పదివేల కోట్ల రూపాయలకుపైగా మత్తుమందులపై ఖర్చుపెడుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. నిత్యం ఎక్కడో ఒకచోట పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణలో ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో గంజాయిసాగు ఇటీవల కాలంలో బాగా విస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. 2021 అక్టోబరు మూడోవారంలో ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో నల్గొండ పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్‌గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ అక్రమ దారులను ప్రోత్సహిస్తుంది మీరంటే మీరని పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. అంతేకాదు విదేశాల నుండి భారీ ఎత్తున డ్రగ్స్ అటు ఆంధ్రప్రదేశ్‌కు, ఇటు తెలంగాణకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రాపోర్టులో ఇరవైఒక్క వేలకోట్ల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినప్పుడు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరా కోట్ల డాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాద సంస్థలకే చేరుకున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, ఉజ్బికిస్థాన్ తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశాల్లో ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కాశ్మీర్ ఉగ్రవాదులకు, పంజాబ్‌లోని మత్తుమందుల సరఫరా దారులకు గట్టి సంబంధమే ఉన్నట్లు బయటపడింది. అయితే పట్టుబడుతున్నది వందోవంతు కూడా లేదని చెప్పొచ్చు. అన్నింటికన్నా ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద నేర ముఠాలు,మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మలుచుకున్నాయి. మత్తుముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాయి.మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నారు.లాటిన్ అమెరికాలో తయారవుతున్నమత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారుచేసే యాంఫెటామైన్ ట్రైప్స్టిమ్‌లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారతదేశంలో ఈతరహా మత్తుమందులు పెద్దమొత్తంలో ఉత్పత్తి అవుతున్నాయి. అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికపరిజ్ఞానాన్ని కూడా ఈ మత్తుమందు వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతానుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయించగలిగే 'క్రిప్టోకరెన్సీ' వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండాపోయింది.గతంలో మత్తుమందులు కొనేవారు తెలిసినా వాడకందారులు నమ్మకం ఉన్న వ్యాపారినే సంప్రదించేవారు.మత్తుమందును తీసుకొని డబ్బుచేతిలో పెట్టేవారు. ఆ వ్యాపారికూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తుమందు తెప్పించి అప్పగించేవాడు. అయితే అత్యంత పకడ్బందీగా జరుగుతున్నా నిఘా విభాగం అధికారులు కన్నువేయడంతో ఎక్కడో అక్కడ దొరికిపోయేది. ఇప్పుడు ఆపరిస్థితి లేదు. ఇండియాలో మారుమూల ప్రాంతంలో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్న మత్తుమందు వ్యాపారికి ఆర్డర్ ఇవ్వవొచ్చు.మత్తుమందు రవాణా చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇలా ఈ మహమ్మారి ప్రపంచమంతా విస్తరించిపోయింది. మెక్సికో కేంద్రంగా రక రకాల మార్గాల్లో అన్ని దేశాల్లో ప్రవేశిస్తున్నది. యేటాకొకైన్ బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు రెండువేల టన్నులవరకు ప్రపంచ వ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాదికోట్ల వ్యాపారం జరుగుతున్నది. ఇప్పుడు తెలంగాణ ప్రధానంగా హైదరాబాద్‌లో కూడా పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించకపోవడంవల్లనో,లేక చట్టంలో ఉన్న లొసుగులో ఏమోకానీ జైళ్ల నుంచి బయటకువచ్చి తిరిగి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు పట్టుబడుతున్న కేసుల్లో సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు విఫలంకావడంతోఅధిక శాతం కేసులు న్యాయ స్థానాల్లో వీగిపోతున్నాయి. దీనికి తోడు ఈ ఆరోపణలకు గురవుతున్నవారు ప్రముఖులో, వారి సుపుత్రులో ఉండడంకూడా వీగిపోవడానికి కారణాలవుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం.గతంలో హైదరాబాద్ నగరంలో ఇలాంటి వ్యాపారం బయటపడడంతో పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. ఏకంగా ఆనాటి పోలీసు కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి మరికొన్ని పేర్లు ఉన్నాయనిదర్యాప్తు జరుగుతుందని ఆధారాలు లభిస్తే వదిలిపెట్టేప్రసక్తి లేదని ప్రకటించారు.అప్పుడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు,వారి సన్నిహితుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఆతర్వాత ఆ కేసు ఏమైందో తెలియదు.మళ్లీ ఒకసారి ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు ప్రముఖులను పిలిపించి విచారణ చేశారు. విచారణ సమయంలో చేసిన హడా విడి ప్రచారం అంతా ఇంతాకాదు. ఆకేసులో కూడా ఎవరిపై చర్యలు తీసుకున్నారో,ఏమైందో వెలుగుచూడలేదనే చెప్పొచ్చు.ఇలాంటి సంఘటనలతో చట్టాలు, అధికారులన్నా మత్తువ్యాపారులకు భయభక్తులు లేకుండాపోయాయనే విషయం మళ్లీ మళ్లీ పట్టుబడుతున్న సంఘటనలే స్పష్టం చేస్తున్నాయి. ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది.పాఠశాలలకు కూడా విస్తరించిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం మీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన విషయంలో పాలకులు త్రికరణ శుద్ధిగా వ్యవహరించలేదేమోననిపిస్తున్నది. తాజాగా తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఈ మత్తు మహమ్మారిపై యుద్ధమే ప్రకటించారు. తెలంగాణ స్టేట్ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్‌గా ఉన్నతస్థాయి పోలీసు అధికారిని నియమించి ఈ మత్తుమందులకు తెలంగాణలో స్థానం లేకుండా చేయాలని ఆదేశాలు ఇచ్చారు. గత రెండు వారాల్లో నార్కోటిక్ విభాగం పోలీసులు చేసినదాడుల్లో దాదాపు మూడుకోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడ్డాయి. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతోఅవసరం. వారి సహాయ సహకారాలు,తోడ్పాటు లేకుండా వీటిని నిరోధించడంసాధ్యం కాకపోవచ్చు. స్థానిక పోలీసులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలి. వారి పరిధిలో మాదకద్రవ్యాలు పెద్ద ఎత్తున పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేసే విధంగా చర్యలు ఉండాలి. ఏదిఏమైనా మానవ జీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒకరాష్ట్రం చర్యలుతీసుకుంటే ఆగే అవకాశాలు కూడా లేవు.అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలుచేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది. ●

# యువత మేల్కొంటేనే ప్రజాస్వామ్యానికి విజయం

సిహెచ్.వి.ప్రభాకర్

ప్రజాస్వామ్యం అంటేనే పౌరస్వేచ్ఛ. దేశంలోని, రాష్ట్రంలోని ప్రజలకు అందరికీ తమతమ భావాలను ఎలాంటి భయం లేకుండా వెల్లడించే పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణం ఉన్నరోజునే ఆ దేశంలో ప్రజాస్వామ్యం మనగలుగుతుంది. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉండాల్సింది నమ్మకం. ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడ్డ వారంతా ప్రజల బాగోగుల కొరకు నిస్వార్థంగా కృషి చేయాలని ప్రజలు కోరుకొంటారు. కానీ ప్రజాప్రతినిధులే ప్రజా కంటకులైన రోజు, అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. అది నిరంకుశ రాజరికంగా మారిపోతుంది. యువత వివిధ కారణాల వల్ల రాజకీయాల పట్ల నిరాసక్తతతో ఉండటమే దానికి ప్రధాన కారణం కావచ్చు. దేశ అత్యున్నత శాసనసభ అయిన పార్లమెంట్‌పై కొంతమంది ఆకతాయులు, పొగబాంబులతో దాడి చేయడం, దానిపై ప్రభుత్వ స్పందన లేదంటూ,ప్రతిపక్షాలు నిరసన తెలపడం, 143 మంది ప్రతిపక్ష సభ్యులు ఉభయ సభల నుండి బహిష్కరించబడడం ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చలా చెప్పుకోవాలి. ప్రతిపక్ష సభ్యుల డిమాండ్లకు అధికార పక్షం జవాబివ్వాల్సి ఉన్నా,దాన్ని తప్పించుకోవడానికే ఈ ప్రభుత్వం ప్రయత్నించిన ఘటనలు అనేకం. ఆరు నెలలుగా మణిపూర్‌లో రెండు తెగల మధ్య గొడవలు జరుగుతున్నా, అది మనకు సంబంధం లేదన్నట్టుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం,ప్రతిపక్షాలు దానిపై ప్రభుత్వ జవాబుకు పట్టుపట్టడం చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లుగా మారిపోయింది.అధికారపక్షం అయినా,ప్రతిపక్షం అయినా ప్రజలచే ఎన్నుకోబడిన వారే కదా? ప్రజల సమస్యలపై వివరణ ఇవ్వడానికి ఎందుకు ప్రభుత్వ పక్షం వెనుకాడుతుంది అనే ప్రశ్న సామాన్యులలో రావడం సహజమే. మణిపూర్ ఉద్యమం కానీ, పార్లమెంట్‌పై ఆకతాయిల దాడి కానీ, నిజానిజాలు తెలుసుకోవాల్సిన అవసరం సామాన్య ప్రజలకు లేదా? ఈ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిరంకుశ ధోరణి, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదని పరిశీలకులు భావిస్తున్నారు.ఎన్నికల్లో గెలిచినంత మాత్రాన, ఆ గెలుపుతో ప్రజల మనోభావాలు, మద్దతు అంతా గెలిచిన పార్టీ వెంట



ఉన్నాయనుకోవడం సరికాదు.ఎందుకంటే మన ప్రజాస్వామ్యంలో పోటీలో ఉన్న వారిలో ఎక్కువ ఓట్లు వచ్చిన వారే విజేతలు, నిజానికి ఇప్పటివరకు ఏపార్టీ కూడా పూర్తిగా మెజారిటీ భారతీయుల ఓట్లు పొందలేందటే అతిశయోక్తి కాదు. 30-40 శాతం ఓట్లతో అధికరణంలోకి వచ్చిన, వస్తున్న పార్టీలు దేశమంతా తమవెంటఉన్నదనే భ్రమలో ఉన్నారు.దేశంలో మిగతా 60-70శాతం మంది అధికార పార్టీ కాకుండా, ఇతరులకు ఓట్లు వేశారని,తమ విధానాలను,తమ ఆలోచనలను ఆమోదించని మిగతా జనంకూడా తాము పాలించే దేశంలోని భాగమేనని వారి ఆలోచనలను ఆశయాలను,విధానాలను, సంప్రదాయాలను కూడా గౌరవించాల్సిన బాధ్యత ఎన్నికైన ప్రభుత్వ ప్రతినిధులదే అన్నభావన మరచిపోతున్నారు.మారిన పరిస్థితులలో అది అనుకున్న మేరప్రజలకు న్యాయం చేయలేకపోతుంది. ఇది ఏఒక్క పార్టీ చేస్తున్న తప్పుకాదు.అన్నీ రాజకీయ పార్టీలు ప్రతిపక్షంలోని వారిని అణచడానికే ప్రయత్నిస్తున్నాయి.ప్రభుత్వంలో ఉన్నవారు చేస్తున్నదంత సరియైనదేఅని ప్రతిపక్షాలు అంటే దేశ, రాష్ట్ర ద్రోహానికి పాటుపడే వారేననే ధోరణిలో వ్యవహరించడం, దేశ,రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, స్వేచ్ఛాయుత సమాజ వికాసానికి ప్రతిబంధకాలుగా మారిపోయాయి. ఎక్కడో ఒకచోట కొంతమంది సమాజహితానికన్నా, వ్యక్తిగా స్వార్థప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చి అవకాశాలు ఉండవచ్చును. కానీ అందరూ ప్రజా ప్రతినిధులు అలాగే ఉంటారని భావించడం, వ్యక్తి ఆరాధన పెరిగిపోవడం, ఎన్నికల్లో నీతి, నిజాయితీలకన్నా, స్వంత ఎజెండాలే ప్రధానం కావడంతో, మళ్లీ పెత్తందార్ల ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టులాంటిదని ప్రజలు భావిస్తున్నారు. విద్యావంతులు,మేధావులు ముందుండి సమాజాన్ని ప్రజాస్వామ్యం వైపు నడపాల్సిన బాధ్యత ఉన్న, వివిధ కారణాల వల్ల వారంతా మౌనంగా, అచేతనంగా ఉండడంఅంటే సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్నట్లుగా భావించాలి. పార్టీ ఏదైనా, సామాన్యప్రజల సంక్షేమం కొరకు పాటుపడే నాయకత్వం ఉన్నప్పుడే అది ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టులా ఉంటుంది. నాయకత్వమే నిరంకుశ,రాజరిక, రాతియుగ విధానాలను ఆచరిస్తే ఎదిరించాల్సి యువత నిస్సహాయంగా ఉండిపోతే, మిగిలేది అరాచక, ఆటవిక జీవితమే. వివేకానందుడు చెప్పినట్లు ఈ సమాజం మేల్కొని, నిలబడి,ముందుకు పోవాల్సిన రోజులు వచ్చాయని,ఈనాటి యువత గ్రహించాలి. ●

# ప్రజావాక్కు

## భిన్నత్వంలో ఏకత్వం మనదేశం

**ఇటీవల** కాలంలో మనదేశంలో కొన్ని ప్రాంతాల్లో వేర్పాటువాద దారుణాలు పెరిగిపోతున్నాయి. జాతి, కుల, మతభేదాలు, ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల్లో కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు విషబీజాలు నాటేస్తున్నారు.ఇది చాలా బాధాకరం.ఏకులమైనా, ఏభాష అయినా,ఏమతమైనా,ఏప్రాంతమైనా మనమంతా భారతీయులం.భిన్నత్వంలో ఏకత్వం మననినాదం. ఆనాటి స్వాతంత్ర్య పోరాటయోధులు ఏ కులమైనా, ఏమతమైనా దేశం కోసం ప్రాణాలు అర్పించారు. అది మనం గ్రహించాలి.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేటజిల్లా

## గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలి

**చాలాచోట్ల** గ్రామాలకు, అనుబంధ గ్రామాలు ఏవైతే ఉన్నాయో,ఆ గ్రామాలను గ్రామ పంచాయతీలు చేయాలని చాలా మంది ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీలు కావడం వల్ల తమ గ్రామానికే నిధులు వస్తాయి. అలాగే రేషన్ పంపిణీ, పెన్షన్ పంపిణీ జరుగుతుంది. గ్రామాలలో నిధులతో సిసిరోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ లాంటివి బాగుపడతాయి. ఎక్కడైతే ప్రజలు గ్రామ పంచాయతీలు కావాలని డిమాండ్ చేస్తున్నారో సాధ్యాసాధ్యాలను పరిశీలించి అర్హత ఉన్న గ్రామాలను, గ్రామపంచాయతీలుగా మారుటకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## సిలబస్ మార్చాలి

**నేటి** సిలబస్ వాస్తవానికి చాలా దూరంగా ఉంది. కట్టు కథలు, పిట్టకథలు, అతీంద్రియశక్తులు లాంటివి ఉన్నాయి. నిజానికి భూమిపై అతీంద్రియ శక్తులు లేవు. అంతా భౌతిక సిద్ధాంతాలపై ఆధారపడి ఉంటాయి. ఒకవేళ అవి ఉన్నా అవి నిరూపణ కాలేదు. సిలబస్ అంతా సైన్సు పై పాఠాలుండాలి. మానవతా విలువలు, మోరల్ స్టోరీస్, కంప్యూటర్ సైన్సు, వ్యాధులు వాని నివారణ, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన, నీతి బోధించే కథలు అన్ని మతాలకు సంబంధించిన నీతి కథలు ఉండాలి. పిల్లలు ప్రపంచ గురించి తెలుసుకునేలా అన్ని విషయాలు అందులో ఉండాలి. ఉపాధ్యాయులు అన్ని విషయాలను జాగ్రత్తగా బోధించాలి.

-బి. సుబ్రహ్మణ్యం, విశాఖపట్నం

## ఉద్యమకారుల కాలనీలను ఏర్పాటు చేయాలి

**తెలంగాణ** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్‌రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా మండల స్థాయిలోను, జిల్లాస్థాయిలోను, రాష్ట్రస్థాయిలోను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల కాలనీల ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ రెవెన్యూశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ కాలనీలను ఏర్పాటు చేయాలి.తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలి.ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి. వారికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## మద్యం వద్దు

**మద్యం** తాగడం వల్ల రెండువందలకుపైగా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మద్యపానం కొట్లాటలు, మానభంగాలు, గృహహింస, రోడ్డు ప్రమాదాలు, హత్యలు, ఆత్మహత్యలు పెచ్చరిల్లడానికి కారణమవుతుంది. కాబట్టి ఎవరూ సరదాకోసం కూడా దీనిజోలికి పోకూడదు. దీనికి బానిసలు కాకూడదు. దీనికి బానిలైన వాళ్లు దీనిబారి నుండి వెంటనే బయటపడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఆడుదాం ఆంధ్ర

**నూతన** పథకాన్ని చేపట్టిన ఆంధ్రప్రదేశ్ 'ఆడుదాం ఆంధ్రా' దీని వలన మహిళలో ఉన్న కళలను వెలికితీయవచ్చు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా వాళ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ఈపథకం ముఖ్యాంశం. ఆడుదాం ఆంధ్రా అనేది కబడ్డి, క్రికెట్, బ్యాట్‌మెంటన్ వాటిలో కూడా పొందుపర చబడింది. ఈ కార్యక్రమం వలన ప్రతిఒక్కరిలో ఉండే కళలతోపాటు, మహిళలో ధైర్యాన్ని తీసుకురావచ్చు. గ్రామాల్లో ఉండే మహిళలు కేవలం వంటిల్లుకే పరిమితం అవుతారు. పట్టణాల్లో ఉండే మహిళలకు కనీసం ఉద్యోగం కోసం అయినా బయటి ప్రపంచాన్ని చూస్తారు. కాబట్టి గ్రామాల్లో ఉండే మహిళలను ఈ ఆడుదాం ఆంధ్రాలో భాగస్వాములను చేయాలి. వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలి.

-కె.ఇందు,ఆదివరంపేట, శ్రీకాకుళం జిల్లా

# ఉద్యోగ రంగంలో అన్యాయాలపై సుదీర్ఘపోరాటాలు!

రామ కిష్టయ్య సంగన భట్ల

తెలంగాణ ప్రాంతీయులకు ఉద్యోగ రంగంలో దశాబ్దాలుగా జరిగిన అన్యాయాన్ని సవరించి చక్కదిద్దేందుకు నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 610 జి.ఓ జారీ చేసిన రోజు డిసెంబరు 30. తెలంగాణ స్థానికులకు జరిగిన అన్యాయం ఏమిటి? అది ఎలా జరిగింది? సవరింపులు, చక్కదిద్దడాలు జరిగాయా? ముల్కి నిబంధనలు, ఆరు సూత్రాల పథకం, పెద్దమనుషుల ఒప్పందం, రాష్ట్రపతి ఉత్తర్వులు, 610 ఉత్తర్వులు,గిర్గ్లానీ నివేదికలు, తెలంగాణ వాసులకు జరిగిన అన్యాయాన్ని నిలువరించలేకపోయాయి. ఆంగ్లభాష రాదన్న సాకుతో, నిజాం పాలనలో ఉత్తరాది వారికే ఉద్యోగాలు అధికంగా దక్కగా, చాలాకాలం అనంతరం ఉవ్వెత్తున లేచిన ఉద్యమ ఫలితంగా మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1919లో ప్రవేశపెట్టిన ముల్కీ నిబంధనల ప్రకారం తెలంగాణలోని ఉద్యోగాలన్నీ స్థానికులకే చెందాల్సి ఉండెను. దీని ప్రకారం 15 సంవత్సరాల కనీస నివాస యోగ్యతగా స్థానికత్వ నిర్ధారణ జరగాల్సి ఉండేది. అంతేకాక ఉద్యోగ విరమణ తర్వాత కూడా తెలంగాణలోనే ఉండాలనే షరతులు విధించబడినాయి. తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగం పొందడానికి నివాస నిబంధన 12 సంవత్సరాలు ఉండాలని సవరించి, నిర్ణయించబడింది. 1973 సెప్టెంబర్ 23న జారీ అయిన ఆరు సూత్రాల పథకంలో భాగంగా 1975 అక్టోబర్ 18న రాష్ట్రపతి ఉత్తర్వులు 674 (ప్రెసిడెన్షియల్ ఆర్డర్) జారీ అయి రాష్ట్రాన్ని 1,2,3 కోస్తాంధ్ర, 4 రాయలసీమ, 5,6 తెలంగాణ జోన్లుగా విభజించారు. ఈ ఉత్తర్వులోని పేరా 14 ప్రకారం కొన్నింటిని స్థానిక రిజర్వేషన్ల పరిధి నుండి తప్పించడం జరిగింది. హైదరాబాద్‌లోని మినహాయించిన ఆఫీసులకు కాకుండా మిగిలిన అన్ని ప్రభుత్వ ఆఫీసులలో లోకల్ రిజర్వేషన్ పాటించాల్సిందని పేరా 20 సూచించింది. అలాగే పేరా 9 ప్రకారం 10వ తరగతి నుండి కింది స్థాయి 4వ తరగతి వరకు చదివిన విద్యాసంస్థ జిల్లా పరిధిగా, ఆ జిల్లాలో సంవత్సరాలు చదువును స్థానికంగా వివరించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం జిల్లాస్థాయి కేడర్లలో 80శాతం, జోనల్ స్థాయిలో 60శాతం స్థానికులకు ఉద్యోగాలు రిజర్వు చేయబడినాయి.రిజర్వు చేయబడినవి పోగా మిగిలినవి ఓపెన్ కాంపిటేషన్ ద్వారా భర్తీ చేయాలి. వాటిని స్థానికేతరులకు రిజర్వు చేయరాదని ఉత్తర్వులు స్పష్టంగా పేర్కొన్నాయి. 1919 నుండి అమలులోనున్న నివాసయోగ్యతను 15నుండి 21కు అనంతరం 1975లో నాలుగు సంవత్సరాలకు తగ్గించగా, వివక్షత కొనసాగింది. రాష్ట్రపతి ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా జోనల్ వారీ విధానాన్ని సైతం తుంగలో తొక్కి, స్వార్థమే పరమార్థంగా పాలన కొనసాగించడం జరిగింది. నాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు నియమించిన జయభరత్ రెడ్డి, కమల్‌నాథన్, ఉమాపతితో కూడిన సీనియర్ ఐఎఎస్ అధికారుల త్రిసభ్య కమిటీ, 1975 నుండి 1984 మధ్య కాలంలో జరిగిన ఉద్యోగ నియామకాలను పరిశీలించి సమర్పించిన 36 పేజీల 1981 జూన్ నాటి నివేదికలో జోన్ల రిజర్వేషన్లకు విరుద్ధంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన 1,2,3లకు చెందిన వారు తెలంగాణకు చెందిన 5,6 జోన్లలో 58,986 మంది నిబంధనలకు విరుద్ధంగా నియమింప బడినట్లు పేర్కొనడం జరిగింది. ఈ నివేదిక పరిశీలించిన నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1985 డిసెంబర్ 30న 610 జీవోను జారీ చేశారు. గత పాలకులు చేసిన తప్పులను దిద్దుకునే క్రమంలో 1986 మార్చి 30 కల్లా 610 జీవోను అమలు పరిచి, తెలంగాణలో ఉన్న ఆంధ్ర ఉద్యోగులందరినీ ఎవరి జోన్లకు వారిని పంపుతామని ఎన్టీఆర్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో రాయలసీమ ప్రాంతంలో నియుక్తులైన స్థానికేతర ఉద్యోగులను కోస్తాంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు పంపించాలన్న జి.వో 564 మాత్రం వెంటనే అమలైంది. తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. సదరు వివక్షత కారణం ప్రధానం కాగా, అట్టి వివక్షత రూపుమాపేందుకు సిఎం కెసిఆర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చించి ఏడు జోన్లు, రెండు మల్టీజోన్లను, 31 జిల్లాలను కలిపి ఖరారు చేశారు. తర్వాత 33 జిల్లాలలో కలిపి తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్ 2018ను అమల్లోకి తెచ్చారు. దీనికి అనుగుణంగా 33 జిల్లాలకు ఉద్యోగులను విభజించే ప్రక్రియ చేపట్టారు. 33 జిల్లాలతో రాష్ట్రపతి ఆమోదించిన కొత్త జోనల్ వ్యవస్థ 2018కి అనుగుణంగా ప్రభుత్వం ఈ మార్గదర్శకాలను రూపొందించింది. కొత్త జోనల్ వ్యవస్థలో స్థానిక కోటా కింద 95శాతం, ఓపెన్ కోటా కింద ఐదు శాతం చొప్పున జరిగే నియామకాల్లో పూర్తిగా 100 శాతం ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకే చెందేలా, ఓపెన్ కోటాలోని ఐదుశాతం ఉద్యోగాలకు కూడా తెలంగాణ నిరుద్యోగులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు కొత్త జోనల్ వ్యవస్థ అవకాశం కలిగించింది. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## విద్యాధరపురం స్టేడియంలో మౌలిక సదుపాయాలు : మున్సిపల్ కమీషనర్

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 29,ప్రభాతవార్త: విద్యాధరపురం స్టేడియంలో ఇండోర్,అవుట్‌డోర్ క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని పరిసర ప్రాంత ప్రజలకు క్రీడల్లో నైపుణ్యం పెంపొందేందుకు ఇదొక ప్రధాన కేంద్రంగా మారబోతోందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రిన్సిపల్ సెక్రటరీ



యూత్ అడ్వాన్స్‌మెంట్ టూరిజం అండ్ కల్చర్ ప్రద్యుమ్న,పశ్చిమ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్‌లతో కలిసి విధ్యాధరపురం స్టేడియంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యాధరపురం స్టేడియంలో జరుగుతున్న నేపథ్యంలో పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనవచ్చని లేదా ఆడుతున్న క్రీడాకారులను ప్రోత్సహించవచ్చన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడా మైదానంలోకి దిగి క్రికెట్‌ను ఆడారు.ప్రిన్సిపల్ సెక్రటరీ యూత్ అడ్వాన్స్‌మెంట టూరిజం అండ్ కల్చర ప్రద్యుమ్న ఆడుదాం ఆంధ్ర పోటీల నిర్వహణను పరిశీలించి ఎన్ని మ్యాచ్‌లు ఆడాలి, ఎన్ని మాచ్‌లు అయ్యాయని పరిశీలించారు. క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర పోటీల గురించి వివరించారు. ఆడుదాం ఆంధ్ర పోటీల్లో సచివాలయం పరిధిలో గెలిస్తే మండల స్థాయిలో పోటీలుంటాయని, మండల స్థాయిలో గెలిస్తే నియోజక వర్గం స్థాయిలో ఉంటుందని, జిల్లా స్థాయిలో గెలిస్తే రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించనున్నామని వివరించారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్,డిఎస్ఓ అజిత్,అడిషనల్ కమీషనర్లు కె.శకుంతల,కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు,చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ శిరన్‌రాయ్,ఎఇ నారాయణమూర్తి,వార్డ్ సెక్రటరీలు,గ్రౌండ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను స్వీకరించిన సిపి

విజయవాడ క్రైం,డిసెంబరు 29,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి శుక్రవారం జరిగే డయల యువర్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సిపి క్రాంతి రాణా టాటా శుక్రవారం ప్రజల నుండి 11 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ట్రాఫిక్,అసాంఘిక శక్తులు,కుటుంబ కలహాలు,ఆర్థిక నేరాలు,స్థలం తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులున్నాయి. సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో మాట్లాడి ఆయా సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## తడిపొడి చెత్త నిర్మాణ కేంద్రం పూర్తి చేయాలి

ఎ కొండూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :ఎ కొండూరు మండలం చైతన్యనగర్ తండాలో నిర్మించే తడిపొడి చెత్తకేంద్రం నిర్మాణం గతేడాది నుండి పూర్తికాకుండా ఎక్కడవేసిన గొంగళి అక్కడే



అన్నచందంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆగిపోవడంతో మత్రియా తండా, చైతన్యనగర్ తండా గిరిజనులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ తడిపొడి చెత్త కేంద్రం నిర్మాణ పనులు పర్యవేక్షించిన ఎంఎన్‌ఆర్‌ఇజిఎస్ అధికారులు కాంట్రాక్ట్‌పై గతేడాది నుండి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వత్తాసు పలుకుతున్నారని అధికారుల తీరును పై రెండు తండా గ్రామాల గిరిజనులు ఆరోపించారు. ఇకనైనా నిర్మాణంలో బేస్‌మెంట్ పిల్లర్స్ వరకు గతేడాది నుండి నిర్మాణంలో ఆగిన ఈ తడిపొడి చెత్త కేంద్రం పనులను వెంటనే ప్రారంభించే విధంగా కాంట్రాక్ట్‌పై చర్యలు తీసుకొని తమ ఇబ్బందులను తొలగించాలని గిరిజనులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు, ఎంఎన్‌ఆర్‌ఇజిఎస్ పిడి'కి విజ్ఞప్తి చేశారు.

## ఆర్‌బికెల నిర్మాణానికి కేంద్రం విడుదలచేసిన నిధులు దారిమళ్ళింపు

ఎ కొండూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి విడుదల చేసిన వేల కోట్ల నిధులను రైతు భరోసా కేంద్రాల నిర్మాణం అని చెప్పి ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం అలాగే జగనన్న పాలవెల్లువ పథకం ఒక పెద్ద స్కామ్ అని ఎన్‌టిఆర్ జిల్లా జనసేన తిరువూరు



నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు శుక్రవారం మీడియా సమావేశంలో విమర్శించారు. 2024లో జరిగే ఎన్నికల్లో ప్రజాకంటక పాలన సాగిస్తున్న వైసిపి'ని ప్రజలు బంగాళఖాతంలో నెట్టడం ఖాయమని గ్రామగ్రామన వైసిపి ప్రజా వ్యతిరేక పరిపాలనపై ప్రజల్లో ప్రచారం చేయాలని జనసైనికులకు దిశ నిర్దేశం చేశారు. జనసేన జెండా కార్యక్రమంలో భాగంగా కృష్ణారావుపాలెం, దీప్లానగర్ తండా రామచంద్రాపురం గ్రామాల్లో రాత్రిపూట చలిని సైతం లెక్కచేయకుండా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి టిడిపి సీనియర్ నాయకులు ఎస్కె ఖాదర్ బాబా, పిన్నమనేని శ్రీనివాసరావు (అబ్బు) గార్ల స్వగృహాలకు వెళ్లి ఉమ్మడి కార్యాచరణపై చర్చించారు. రాబోయే ఎన్నికల లోపు జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క జనసైనికుడు శక్తివంచన లేకుండా పనిచేయాలని శ్రీనివాసరావు కోరారు. లక్ష్మణ్‌రాథోడ్, భూక్యా చిరంజీవి, బాణోతు రఘు, మురళీకృష్ణ తరుణ్, రవి, రాంబాబు, మండల కార్యవర్గ సభ్యుడు ముదిగొండ్ల సాయికృష్ణ,రావుల కోటేశ్వరరావు, నాగేంద్రబాబు, వల్లారపు పూర్ణ, శ్రీకాంత్, చరణ్‌తేజ, తెలుగుదేశం నాయకులు షేక్ యాసిన్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి విద్యను అభ్యసించి మంచి ర్యాంకులతో ఉత్తీర్ణత సాధించాలి



వీరులపాడు డిసెంబర్ 29 ప్రభాత వార్త : విద్యార్థినీ, విద్యార్థులు విద్య పట్ల మక్కువతో చదివితే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునని వీరులపాడు జెడ్‌పిటీసి సభ్యురాలు అమర్లపుడి కీర్తి సౌజన్య తెలియజేశారు. మండల పరిధిలోని జమ్మవరం హైస్కూల్ నందు 10వ తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు ఫైనల్ పరీక్షకు సరిపడ స్ఫూర్తి మెటీరియల్స్‌ను జెడ్‌పిటీసి చేతులమీదగా గురువారం అందజేయడం జరిగనది. ఈ సందర్భంగా వీరులపాడు జెడ్‌పిటీసి సభ్యురాలు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న ఇప్పటి నుంచే విద్యార్థులు ఇష్టతతో కష్టపడి విద్యను అభ్యశించి మంచి ర్యాంకులతో పాస్‌అయ్యి వారి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో యంపీటీసి సభ్యులు యాదాల సుజాత, పేరెంట్ కమిటీ చైర్మన్ మంగళపుడి శ్రీను, సంచివాలయం సెక్రటరీ వెంకటరెడ్డి, ప్రాధానోపాధ్యాయులు ఉమా భారతితో పాటు అద్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

కంచికచర్ల డిసెంబర్ 29 ప్రభాత వార్త : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన ఆంధ్ర హాస్పటల్స్ అమరావతి కంటి ఆసుపత్రి, దుహితా డెంటల్ హాస్పటల్స్, హెచ్‌సిజి కేన్సర్ హాస్పటల్స్ విజయవాడ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె రామ్మోహనరావు తెలియజేసారు. అమ్రిత సాయి యన్‌యస్‌యస్ యూనిట్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్న వారిని పరీక్షించి తగు సలహాలు సూచనలతో పాటు మందులను సిఫారసు చేసారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె రామ్మోహనరావు మరియు కళాశాల ప్రిన్సపల్ డాక్టరు యమ్ శశిధర్ తదితరులు మాట్లాడారు.

## విద్యార్థులు చదువులో మరింత రాణించాలి

కంచికచర్ల డిసెంబర్ 29 ప్రభాత వార్త : విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చునని కంచికచర్ల జడ్‌పిటీసీ వేల్పుల ప్రశాంతి తెలిపారు. మండల పరిధిలోని గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉమ్మడి కృష్ణాజిల్లా జడ్‌పిటీసి చైర్మన్ ఉప్పాళ హారిక, సౌజన్యతో స్ఫూర్తి మెటీరియల్స్‌ను జడ్‌పిటీసి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్‌పిటీసి సభ్యురాలు వేల్పుల ప్రశాంతి విద్యార్థిని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిని, విద్యార్థులు స్ఫూర్తి మెటీరియల్స్‌లో ఉన్న పాఠ్యాంశాలను విధిగా చదివి మంచి ర్యాంకులతో ప్రతీ ఒక్కరు పాస్‌అయ్యి హైస్కూల్‌కు ఇటు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని జడ్‌పిటీసి కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండ : ఎమ్మెల్యే

నందిగామ డిసెంబర్ 29 ప్రభాత వార్త : నిరుపేద ప్రజల ఆరోగ్య పరిరక్షణేదేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. నందిగామ వైయస్ఆర్ పార్టి కార్యాలయం నందు సీయంఆర్‌ఎఫ్ (సీయం సహాయ నిధి) రూ.6.45 లక్షలు చెక్కులను 7రు లబ్ధి దారులకు ఎమ్మెల్యే చేతులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టినాటినుంచి వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్యం చేపించుకున్న నిరుపేదలకు ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందన్నారు. దివంగత స్వర్గీయ ద్విరాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ కృషిచేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు సీనియర్ వైయస్ఆర్‌సిపీ నాయకులు బొమ్మిశెట్టి భాస్కరరావు, రాష్ట్ర మైనార్టి డైరెక్టర్ షహనాజ్ బేగం, నెలకుదిటి శివనాగేశ్వరరావు తదితర వైయస్ఆర్‌సిపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమరావతి వార్త

## వైఎస్సార్ సిపి మూతపడటం తథ్యం :కంచర్ల



గుంటూరు,డిసెంబర్ 29,ప్రభాతవార్త : 2024ఎన్నికల అనంతరం రాష్ట్రంలో వైసీపీ జెండా పీకేయ్యడం తథ్యమని రాష్ట్ర టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు జోస్యం చెప్పారు.కొరిటెపాడులోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.రానున్న ఎన్నికల నాటికి రాష్ట్రంలో వైసీపీ లోని మెజార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు,ఎంపీలు పార్టీని వీడటం ఖాయమన్నారు.టిడిపి జనసేన పార్టీల అనుసంధానంతో వైసీపీలోని కీలకనేతలు పెద్ద సంఖ్యలో వైసీపీని విడదానికి సిద్ధంగా ఉన్నారన్నారు.త్వరలో గుంటూరు జిల్లాలో కీలకనేతలు వైసీపీని వీడనున్నారన్నారు.నాలుగున్నర సంవత్సరాల అడ్డగోలు పాలనతో ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయిన వైసీపీ ప్రభుత్వ పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపీలతోపాటు కీలకనేతల నమ్మకాన్ని కూడా సలహాదారుల తీరుతో అధినేత ఏకపక్ష ధోరణితో కోల్పోయిందన్నారు.పార్టీ దుకాణాన్ని మూసి వేయడానికి సిద్ధమైన వైసీపీ నేతలు క్లియరెన్స్ సేల్ కింద టిక్కెట్లు కొట్టిది రూపాయలు ఇచ్చినవారికే ఇస్తామంటూ ఆఫర్లు ఇస్తున్నారన్నారు.2024 ఎన్నికల తర్వాత రాష్ట్రంలో వైసీపీ కనుమరుగవడం టిడిపి,జనసేన కూటమి పాలనలో రాష్ట్రం రామరాజ్యం కావడం తథ్యమని కంచర్ల పేర్కొన్నారు.

# అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు లక్ష్యం

### -కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా

పొన్నూరు, డిసెంబరు 29,ప్రభాతవార్త: అర్హులైన ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని అందించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం పలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన స్వయంగా పరిశీలించారు. కేంద్ర మంత్రి మాండవియాతో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ, వైద్య విద్యశాఖామంత్రి విడదల రజని, రాష్ట్ర ప్రబరి అధికారి కేంద్ర ప్రభుత్వం తరపున సాల్మన్ ఆరోఖ్యరాజ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి కృష్ణబాబు, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.నివాస్, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారిలతో కలిసి సందర్శించారు. పంట పొలంలో రసాయనాలు వెదజల్లేందుకు ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ ప్రదర్శనను, పౌర సరఫరాలశాఖ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ఆరోగ్యశాఖ ఆయుష్మాన్ భారత్, టీబీ స్క్రీనింగ్, ఎలిమినేషన్, నెహ్రూయువకేంద్రం, గ్రామ వార్డు సచివాలయ శాఖ మై భారత్ వాలంటీర్ ఎన్రోల్మెంట్, అధార్ క్యాంప్, వ్యవసాయశాఖ భూసార పరీక్షలు, ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. సభలో తొలుత ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రసంగం వీడియోను, ప్రభుత్వ పథకాలపై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయా మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను ఉద్దేశించి, రైతులను ఉద్దేశించి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. అర్హులైన వారికి పథకాలు అందకపోతే వికసిత్ భారత్ యాత్ర ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు నానో ఫర్టిలైజర్ ఎరువులు అందించడం ద్వారా నాణ్యమైన పంటలను పండించవచ్చన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలు తీరును రాష్ట్రాలలో ప్రత్యక్షంగా పరిశీలించి తెలుసుకోవడానికి కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా రావడం చాలా సంతోషకరమన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర పథకాలను డాక్టర్ మన్‌సుఖ్ మాండవియాకు వివరించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య రంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పుల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా







17వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆసుపత్రులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో 8,500కోట్ల రూపాయలతో 11మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిలో ఐదు కళాశాలలు అందుబాటులోకి రానున్నాయన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా 90శాతం పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి యంటి కృష్ణబాబు ,తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్, జడ్పీ సిఈవో మోహనరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రావణబాబు, జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, జాతీయ లేబర్ బోర్డు చైర్మన్ వల్లూరి జయప్రకాష్‌నారాయణ, బీజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి వైవి సుబ్బారావు, బిజెపి జిల్లాస్థాయి నాయకురాలు పరాశరం రంగవల్లి,పొన్నూరు అసెంబ్లీ కన్వీనర్ సుధాకర్,మండల తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, మామిళ్ళపల్లి గ్రామ సర్పంచి జాలాది యానాదిరావు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు, సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లను తొలగించటం అన్యాయం : మాజీ ఎమ్మెల్యే

వీరులపాడు డిసెంబర్ 29 ప్రభాత వార్త : ఎమ్మార్వో పూర్తిగా అధికార పార్టీ నేతల తొత్తుగా వ్యవహరిస్తున్నారని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యా శుక్రవారం ఆరోపించారు. తే.దే.పా సానుభూతి పరుల ఓట్లను తొలగించినందుకు దేశం నేతలతో కలిసి జుజ్జూరు ఎమ్మార్వో



కార్యాలయం నందు నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దాపురం గ్రామంనందు తెలుగు దేశం పార్టీకి చెందిన 53 ఓట్లు తొలగించటం పై ఆమె ఆగ్రహం వెల్లబుచ్చుతూ ఒక వ్యక్తి తెల్లకాగితంపై పెడితే ఎమ్మార్వో ఓట్లను తొలగించటం ఎలా సాధ్య పడుతుందని ఆమె అన్నారు. పెద్దాపురం గ్రామంలో టీడీపి పార్టీకి చెందిన 53ఓట్లను అన్యాంగా నిష్కారణంగా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్త పరిచారు. దీనిపై తక్షణమే అధికారు స్పందించాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు. లేని పక్షంలో న్యాయపరమైన పోరాటం చేస్తాము ప్రతీ ఒక్కరు దీనిలో బాద్యులవుతారని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.

## ఆడుదాం ఆంధ్రను సద్వినియోగం చేసుకోవాలి

వీరులపాడు డిసెంబర్ 29 ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను అధికారుల సమర్ధవంతంగా నిర్వహించాలని యంపిపీ కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. మండల పరిధిలోని జుజ్జూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించిన టీ షర్టులతో పాటు, క్యాప్‌లను సచివాలయ సిబ్బందికి యంపిపీ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, క్రీడలు కూడా ఆడటం వలన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను శ్రీకారం చుట్టారన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్ది సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ అరుంధతి దేవి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 'క్రమబద్ధీకరించని ఉత్పత్తుల్లో పెట్టుబడులు వద్దు'

విజయవాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త : కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు అందచేసస్తోందని వివేకం శ్రద్ధతో ఆర్థిక వృద్ధికి సంబంధించిన ప్రయాణాన్ని ప్రారంభించమని ఎన్ఎస్ఈ ప్రోత్సహిస్తోంది. నమోదిత మధ్యవర్తులతో మాత్రమే లావాదేవీలు నిర్వహించండి. క్రమబద్ధీకరించని ఉత్పత్తుల్లో పెట్టుబడులు ఎప్పుడూ పెట్టకండి అని ఎన్ఎస్ఈ ఎండి సిఈవో ఆశిష్ కుమార్ చౌహాన్ తెలిపారు.

## వివాహ మధ్యవర్తుల సంక్షేమ సంఘ సమస్యలు పరిష్కరిస్తా



విజయవాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త : శ్రీ కళ్యాణ బంధం వివాహ మధ్యవర్తులు సంక్షేమ సంఘం నూతన సభ్యత్వ కార్యవర్గ ఎన్నిక శుక్రవారం స్థానిక గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. నూతన అధ్యక్షురాలిగా "కాంద్రు మీనా" ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి గౌరవాధ్యక్షుడు ఎస్.కోటేశ్వరరావు, గౌరవ సలహాదారుడు ఎస్.లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా కన్వీనర్ బి.మల్లిఖార్జునరావు, ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ ఎం.చిన్నారావు, ముఖ్య అతిధి సత్య శ్రీనివాస మూర్తి, ముత్యాల రాంబాబు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఏవోఐ'లో శస్త్ర చికిత్స విజయవతం

విజయవాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త : కానూరులో వున్న అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్, రాబ్డోమియా సార్కోమాతో 2022 నుండి ఎడమ కంటి లోపలి భాగంలో కంటి కాంతస్ వద్ద నొప్పి లేకుండా ఉన్న కణితితో బాధపడుతున్న 13ఏళ్ళ బాలునికి విజయవంతంగా చికిత్స చేయడం ద్వారా క్యాన్సర్ సంరక్షణలో ముఖ్యమైన మైలురాయిని సాధించింది.ఆర్ఎంఎస్ క్యాన్సర్ అరుదైన రూపంతో మృదు కణజాలాల్లో ముఖ్యంగా అస్థిపంజర కండరాల్లో లేదా కొన్నిసార్లు మూత్రాశయం లేదా గర్భాశయం వంటి బోలు అవయవాల్లో ఉద్భవిస్తుందని రీజనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేంద్రర్ రెడ్డి తెలిపారు.

## దేశంలో సగరులను ఒకే పేరుతో పిలవాలి




మంగళగిరి,డిసెంబర్ 29,ప్రభాతవార్త : భారతదేశంలో వివిధ పేర్లతో పిలవబడుతున్న సగరులను సంఘటితం చేసి,సగరులను సగర భగీరథ అనే ఒకే పేరుతో పిలవాలని కోరుతూ ఢిల్లీలో ఫిబ్రవరి 29వ తేదిన శ్రీసగర భగీరథ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే సగరుల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన భగీరథ జన్ కల్యాణ్ బస్సుయాత్ర మంగళగిరి భగీరథ సగర కమ్యూనిటీ హాల్ వద్దకు చేరుకుంది.ఈ సందర్భంగా స్థానిక గంగా భగీరథ సగర సంఘం నాయకులు బస్సుయాత్రలోని బృందానికి స్వాగతం పలికారు.అనంతరం మీడియా సమావేశంలో ట్రస్టు నేషనల్ కోఆర్డినేటర్ హరీష్ చౌహాన్ మాట్లాడారు.దేశంలో సుమారు 20కోట్లమంది ఉన్న సగరులు ఆర్థికంగా,రాజకీయంగా వెనకబడిపోయారన్నారు.వివిధ రాష్ట్రాల్లో సగరులను రకరకాల పేర్లతో పిలవబడుతు న్నారని,సగరులను ఒకే పేరుతో పిలవాలని ఢిల్లీలో భారీ బహిరంగ సభ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. 11మంది బృందంతో నిర్వహిస్తున్న బస్సుయాత్ర ఫిబ్రవరి 10వ తేదితో పూర్తిచేసి,29వ తేదిన ఢిల్లీలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.బహిరంగ సభలో సగరులను ఒకే పేరుతో పిలవాలని చేసే తీర్మానాన్ని ప్రధానమంత్రికి పంపుతామన్నారు.ఢిల్లీలో జరిగే బహిరంగ సభకు సగరులు భారీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. గంగా భగీరథ సగర సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు,నాయకులు జూట్రు ఏడుకొండలు,కర్నాటి శివ సత్యనారాయణ,దూపాటి రామకోటేశ్వరరావు,కలవకొల్లు వెంకయ్య,కటారి విష్ణుమూర్తి,గండికోట అచ్చయ్య,సంగళం ప్రసాద్,కగ్గా శ్రీనివాసరావు,గండికోట హేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బస్సుయాత్ర బృందాన్ని సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

## మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



మంగళగిరి,డిసెంబర్ 29,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్) లో జనవరి 9నుంచి 23వ తేది వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు.ఈ టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం,ఎమ్మెస్సెస్ భవన్‌లో టిడిపి నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రతిభ గల క్రికెటర్లు వెలుగులోనికి రావడానికి ఇలాంటి లీగ్‌లు ఉపకరిస్తాయని పేర్కొన్నారు.గత రెండు సంవత్సరాల నుంచి ప్రీమియర్ లీగ్ పోటీలను అద్భుతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్,తమి మ్మశెట్టి జానకీదేవి,దామర్లరాజు,తోట పార్థసారథి,వల్లభనేని వెంకట్రావు,కేశంనేని శ్రీఅనిత,అమరా సుబ్బారావు,షేక్ రియాజ్,అశోక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కార్తీక్‌కు హియోషి యంగ్ లీఫ్ అవార్డు



మంగళగిరి,డిసెంబర్ 29,ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఎన్విరాన్‌మెంట్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కార్తిక్ రాజేంద్రన్‌కు హియోషి గ్రూప్ ఏటా శాస్త్రవేత్తలకు అందించే ప్రతిష్టాత్మక యంగ్ లీఫ్ అవార్డు లభించింది.పర్యావరణ సంబంధ పరిశోధనల్లో విశేషమైన సేవలు అందిస్తున్నందుకు గాను 2023 సంవత్సరానికి డాక్టర్ కార్తీక్‌ను ఎంపికచేసి హియోషి కంపెనీ అవార్డును ప్రకటించింది.గురువారం మధ్యాహ్నం డాక్టర్ కార్తీక్ అవార్డును అందుకున్నారు.

## కాగితాల్లోనే అభివృద్ధి: ప్రత్యక్షంగా ఏదీ?

### కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ ప్రతిపక్ష నేత గంగా శ్రీనివాసరావు

చిలకలూరిపేట,డిసెంబర్29,ప్రభాతవార్త: పట్టణంలో అభివృద్ధి మీరు ఇచ్చిన పేపర్‌మీద అంకెలలో కనపడుతుందని కానీ పట్టణంలో ప్రత్యక్షంగా అభివృద్ధి ఎక్కడా కనపడటం లేదని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ సాధారణ నిధులకు సంబంధించి 2023-24 సంవత్సరం, సవరించిన ఆదాయ, వ్యయ అంచనాలు 2024-25 సంవత్సరం





ఆదాయ వ్యయ అంచనాలను కౌన్సిల్ ఆమోదం కొరకు ఎజెండాలో పొందుపరిచారు. సమావేశం ప్రారంభం కాగానే మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లడుతూ నియోజకవర్గంలో ఇక్కడ ఉన్న మంత్రి గత ప్రభుత్వంలో మంజూరైన ప్రాజెక్టులు మినహా, ఒక్క కొత్త ప్రాజెక్టునైనా తేలేకపోయారని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన వాటిని ప్రారంభించడం తప్ప కొత్తగా చేసింది ఏమీలేదని శ్రీనివాసరావు విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో 5,200 టిడ్కో గృహాలు నిర్మిస్తే వాటిని 4 సంవత్సరాల తరువాత కొంతమంది లబ్దిదారులకు కేటాయించడం జరిగిందని అన్నారు. అయినప్పటికి చేరినవారికి సరైన వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఈ కారణంగా లబ్దిదారులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని సమావేశంలో వివరించారు. ఆటోనగర్ ఏర్పాటుచేస్తానని చెప్పి శంకుస్థాపన చేయడం తప్పితే దానిని పూర్తిచేయలేదని అన్నారు. ముఖ్యంగా ముస్లింలకు సంబందించి ఖబరస్థాన్ ఏర్పాటుకోసం ప్రభుత్వ స్థలం అందిస్తానన్న హామీని ఇంతవరకు ఎందుకు అమలుపరచలేదని ప్రశ్నించారు. గత సమావేశాలలో ముఖ్యమంత్రి ప్రభుత్వ స్థలం ముస్లింలకు ఖబరస్థాన్ కోసం ఇవ్వమన్నారని గొప్పలు చెప్పారని కానీ దానిని ఇంతవరకు అమలుపరచలేదని విమర్శించారు. మున్సిపల్ పరిధిలో చేర్చిన గణపవరం, మానుకొండవారిపాలెం, పసుమర్రు గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి పని మున్సిపాలిటి చేయలేదని విమర్శించారు. ఎందుకు చేయలేదని సమావేశాలలో ప్రశ్నిస్తే కోర్టులో ఉన్నదని సమాధానం చెప్పి ఎటువంటి అభివృద్ధి జరగకుండా చూశారని శ్రీనివాసరావు ఆరోపించారు. ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన సమావేశాలలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్తను తీసుకువచ్చి సమావేశం నిర్వహించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

# కమల్‌కుమార్ మృతికి సంతాపం



చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన సాతులూరి కమల్‌కుమార్ మరణించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ శుక్రవారం కమల్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌తో పాటు సాతులూరు కోటి, సాతులూరు రాజ, చుక్కా డేవిడ్, గోపతోటి జాన్, సాతులూరి డేవిడ్, సాతులూరి లక్ష్మణ్, కొమ్మతోటి రాజేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## షేక్ రహంతుల్లాకు ఘననివాళులు



చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన షేక్ రహంతుల్లా మరణించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్. వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు శుక్రవారం శారదా హైస్కూల్ రోడ్డులో ఉన్న వారి నివాసానికి వెళ్లి రహంతుల్లా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలోవైసిపి నాయకులు సయ్యద్ బషీర్‌మేస్త్రి, పార్టీ పట్టణ క్లస్టర్1 అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, బుడే, అబ్దుల్లా, జాన్‌పీరా, సైదా కరిముల్లా, మైనారిటి కార్పొరేషన్ స్టేట్ డైరక్టర్ షేక్ దరియావలి, వైసిపి మాజీ అధ్యక్షుడు ఎవియం సుభాని, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మైనారిటి సెల్ పట్టణ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, పంగులూరి వెంగళరాయుడు పాల్గొని నివాళులు అర్పించారు.

## కాంప్లెక్స్ స్థాయిలో నేర్చుకున్న అంశాలను పాఠశాల విద్యార్థులకు నేర్పించాలి : కాంప్లెక్స్ చైర్మన్ రత్నజ్యోతి

చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త: కాంప్లెక్స్ స్దాయిలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్దాయిలో విద్యార్దులకు నేర్పించాలని కాంప్లెక్స్ చైర్మన్ రత్నజ్యోతి, ఉపాధ్యాయులు



తెలిపారు. భోదనలోనే సమయస్ఫూర్తి కలిగి ఉండాలని ఆమె వివరించారు. పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ కాంప్లెక్స్‌నందు శుక్రవారం జరిగిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆమె తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ డిజిటల్ విద్యాభోదన పద్దతులు అవలంభించడం, ఆటపాటలతో నాణ్యమైన ఇంగ్లిస్ మీడియం విద్యను అందించాలని అన్నారు. ఆటవస్తువలు ఉపయోగం, ఉపాధ్యాయులందరికి సహిత విద్య అమలు గురించిన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల నరసరావుపేటలో జరిగిన కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ పాఠశాలకు చెందిన విద్యార్దులు పలు బహుమతులను గెలుచుకున్నారు. ఆవిద్యార్దులను తీర్చిదిద్దిన ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు టి కుమారిని సీనియర్ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నార్నె విజయశ్రీ, యం అండమ్మలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ కార్యదర్శి ఉసా సుబ్బారావు, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎపి ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేయాలి

చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త: ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్దానిక న్యాయవాదులు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శిన నిర్వహించారు. అనంతరం డిప్యూటి తహసిల్దార్‌కు ఈమేరకు వినతిపత్రాన్ని అందించారు.



ఈ సందర్బంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యం నాగబాబు మాట్లాడుతూ ఈ యాక్ట్ రద్దుచేయకపోతే సామాన్యుడు తీవ్రంగా నష్టపోతాడని తెలిపారు. భూమికి సంబందించిన 30రకాల పత్రాలు రద్దు అవుతాయని ప్రజల ఆస్దులకు రక్షణ లేకుండా పోతుందని తెలిపారు. ఈ చట్టాన్ని రద్దుచేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. న్యాయవాదులు ఆందోళనకు ప్రజలు కూడా మద్దతు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేష్ కార్యదర్శి ప్రత్తిపాటి వీరయ్య, ఉపాధ్యక్షుడు వై శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఈవూరి బ్రహ్మనందం, న్యాయవాదులు మాదాసు భానుప్రసాద్, అన్నలదాసు వేంకటేశ్వర్లు, టిఆర్ గౌడ్, పొందూరి నరేంద్ర, పమిడి రాజకుమార్, జివిహెచ్ఎస్ ప్రసాద్, పుల్లగూరు జాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ సేవలు

చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త: ఆకలితో అలమటించే అభాగ్యులకు బిడ్డల ఆదరణకు నోచని వృద్దులకు, పూట గడవని అనాధలకు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ అండగా నిలుస్తుంది.




అన్నక్యాంటిన్ వద్ద నిత్యం వందలాదిమంది పేదలు తమ ఆకలిని తీర్చుకుంటున్నారు శుక్రవారం కళ్యాణి సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ వద్ద 594 మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ కరీమ్, ఉమర్, ఖాజా, జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఉదయ్ శంకర్‌సింగ్‌లు తమ సేవలను అందించారు.

## వైఎస్సార్ కంటి వెలుగుతో ప్రతి ఒక్కరికీ కళ్లజోళ్లు

కారంపూడి, డిసెంబరు 29 ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ కంటి వెలుగు కింద కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నట్లు గాదెవారిపల్లె పీహెచ్‌సీ వైద్యులు డా॥ ఎం.విజయనాయక్, డా॥ ఎం.లక్ష్మణరెడ్డిలు శుక్రవారం తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలోని చింతపల్లి, పేటసన్నెగండ్ల, పెద్దకొదమగుండ్ల గ్రామాల్లో కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు. కార్యక్రమంలో



సర్పంచ్ పంగులూరి హైమావతి రామకిష్టయ్య, కె.సాగర్, కె.రాణి, రామ్మోహన్, జయకుమారి, రమాదేవి, రాము, సునీత, లీలారాణి, కోటేశ్వరమ్మ, శాంతిబాయి, రత్నకుమారి, టి.వెంకటరత్నం, విజయలక్ష్మి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ తనయుడి ఆర్థికసాయం

విజయపురిసౌత్, డిసెంబరు 29 ప్రభాతవార్త: స్థానిక డౌన్ మార్కెట్‌లో నివసిస్తున్న షేక్ మొహిద్దీన్ (పొట్టి షెటు) భార్య షేక్ ఖైరున్నిసా (62) మృతి చెందారు. మరణవార్తను తెలుసుకున్న వైకాపా నాయకులు మాచర్ల ఎంపీపీ తనయుడు బూడిద శ్రీనివాసరావు పార్థివ దేహాన్ని సందర్శించి



నివాళులర్పించారు. మట్టి ఖర్చుల కోసం రూ.5 వేలు కుటుం బ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకం దారుల ఛైర్మన్ బూడిద సైదులు, బీర్నీడి రమేష్, పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## జిల్లాలో నేరాల సంఖ్యను నియంత్రించాం : ఎస్పీ

నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో గణనీయంగా నేరాల సంఖ్యను నియంత్రించామని, 2023లో పోలీస్‌శాఖ సమర్ధవంతమైన సేవలను అందించిందని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్దానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో




ఆయన మాట్లాడారు. 2022లో 4712 కేసులు నమోదు కాగా 2023లో 4546 కేసులు నమోదైనట్లు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే 1654 కేసులు తగ్గాయన్నారు. ప్రభుత్వం, ప్రజల సహకారంతో పాటు పోలీస్‌శాఖ వినూత్నంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా నేర నియంత్రణ సాధ్యమైందన్నారు. నేరాలకు పాల్పడినవారికి శిక్షలు పడే విధంగా పోలీస్‌శాఖ కృషి చేసిందన్నారు. తమపై బాధితులకు నమ్మకం పెరగడం వలనే ఆయా కేసులను పూర్తిస్దాయిలో దర్యాప్తు చేయడం సాధ్యమవుతుందన్నారు. హత్యల పెరుగుదల శాతం కూడా తగ్గిందన్నారు. ఆస్థి రికవరీ కేసులు 2023లో 15 శాతం చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు గత ఏడాది 733 కేసులు కాగా ఈ ఏడాది 567 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లోనూ 38 శాతం తగ్గాయని, మహిళలపై నేరాలు 262 కేసులు తగ్గాయన్నారు. సైబర్ క్రైమ్స్ ఈ ఏడాదిలో 19 కేసులు నమోదైనట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో 558 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. దిశయాప్‌ను 4,29,843 మందితో రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. రాబోయే కాలంలోనూ పల్నాడు జిల్లా ప్రజలకు పోలీస్‌శాఖ మెరుగైన సేవలను అందిస్తుందని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. సమావేశంలో అదనపు ఎస్పీలు ఎస్.కె.చంద్రశేఖర్, డి.రామచంద్రరాజు, డిఎస్పీలు బి.ఆదినారాయణ, కె.వి.మహేష్, రవిచంద్ర, పల్లపు రాజు, షేక్.సప్రుద్దీన్, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని శుక్రవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్దానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 11వతేదీన టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో బహిరంగ సభ నరసరావుపేటలో జరుగుతుందన్నారు. సభా వేదికకు సంబంధించి పలు ప్రాంతాలను వారు



పరిశీలించారు. ఈ బహిరంగ సభ ద్వారా పల్నాడు జిల్లాలో ఎన్నికల శంఖారావం పూరిస్తామన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ఈ సభ నుండి సమాధి కడతామన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు జనసేన పార్టీ నాయకులు సభలో పాల్గొనడం జరుగుతుందన్నారు. పెద్ద సంఖ్యలో ఈ బహిరంగ సభలో నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, కడియం కోటి సుబ్బారావు, జగ్గయ్య, ఖాశిం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన్ని, తండాలను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

విజయపురిసౌత్, డిసెంబరు 29 ప్రభాతవార్త: విజయపురిసౌత్‌లోని దేశవరపు క్యాంపు తండా కాలనీలోని శ్రీమాతా జగదాంబ, అభయాంజనేయస్వామి సద్గురు సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ప్రభుత్వ విప్, శాసనసభ సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో జూనుతల ప్రశాంత్‌శర్మ, వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా మాతృమూర్తుల విగ్రహాలకు కొబ్బరికాయ కొట్టి విగ్రహ ప్రతిష్ట గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినప్పుడు తండావాసులు కోరిన ఆలయ నిర్మాణాన్ని వెంటనే సంబంధిత అధికారులకు చెప్పి చేయించామన్నారు. గత నాలుగు నెలలక్రితం సుమారు 25 లక్షలతో శంకుస్థాపన చేశామన్నారు. ఈ రోజు ఆలయాన్ని ప్రతిష్ట చేసిన ఘనత వైకాపా గొప్పతనానికి నిదర్శనమన్నారు.



రాబోయే రోజుల్లో ఆలయ గోపుర నిర్మాణం జరిగేలా పనులు చేపడతామన్నారు. తండా వాసులకు కుళాయి నీళ్లు వస్తున్నాయా, కరెంటు, వీధి దీపాలు రాత్రుల్లో వెలుగుతున్నాయా అని ఆరా తీశారు. అక్కడే ఉన్న అధికారులకు చెప్పి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి ఇబ్బంది ఉంటే బోరును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తుందని, ప్రతి పల్లెకు, గ్రామానికి రోడ్లు, మంచినీటి సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అలాగే ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లి వారి విన్నపాలు, సమస్యలు విని వవెంటనే పరిష్కారానికి కృషి చేశామన్నారు. ప్రతి గ్రామాన్ని, తండాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామన్నారు. అనంతరం దేశవరపు క్యాంపు తండా కాలనీ వాసులు జేజేలు పలుకుతూ పిన్నెల్లి కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. ఆలయంలోని సేవాలాల్ పాలరాతి విగ్రహం కోసం మాజీ జడ్పీటీసీ, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి రూ.లక్ష విరాళంగా ఇచ్చారని తండావాసులు ధన్యవాదాలు తెలిపారు. ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సహకరించిన బూడిద శ్రీనివాసరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతిష్టకు వచ్చిన భక్తులకు భారీగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లుస్వామి, మాజీ జడ్పీటీసీ వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, ఎంపీటీసీ తనయుడు బూడిద శ్రీనివాసరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల ఛైర్మన్ బూడిద సైదులు, మాజీ విశ్రాంత డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జేఈ బాబూమియా, డీఈ వెంకటసుబ్బయ్య, తంగిరాల రామిరెడ్డి, లాకా వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, సైదులు, సుమన్, పూరి, ఆనంద్, పలువురు నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తండావాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త: ప్రజలు ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 9వ వార్డుకు



చెందిన 20 టీడీపీ కుటుంబాలు శుక్రవారం ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే పీఆర్కే వీరికి వైసీపీ కండువాలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచితస్థానం ఉంటుందన్నారు. పార్టీని మరింత పటిష్టపరిచేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వ్యసనాలకు భానిస అవకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి: సీఐ శరత్‌కుమార్

మాచర్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త: యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని పట్టణ సీఐ శరత్‌కుమార్ అన్నారు. విజిబుల్ పోలీస్ కార్యక్రమంలో



భాగంగా శుక్రవారం ఆయన రైల్వేస్టేషన్ వద్ద యువతకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నిషేదిత సారా, జూదం, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి పోకుండా దూరంగా ఉండాలన్నారు. విద్యపై మక్కువ కనబరిచి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మాచర్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం పురపాలక సంఘ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నారు. పట్టణాభివృద్ధికి సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని చైర్మన్ ఏసోబు కోరారు.

## శ్రీరామ జన్మభూమి మందిర ప్రతిష్ట కోసం 25 వేల అక్షింతల ప్యాకెట్లు

కారంపూడి, డిసెంబరు 29 ప్రభాతవార్త: స్థానిక శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు కారంపూడి విశ్వహిందూ పరిషత్ వారికి అందజేశారు. అక్షంతల కలశానికి దేవస్థాన ప్రధాన అర్చకులు కొమండూరు సత్యనారాయణాచార్యులు పూజలు నిర్వహించారు. మండలమంతా అక్షంతలు పంచడానికి వాసవి మహిళా సంఘం, విశ్వహిందూ పరిషత్ సభ్యులు



కలిసి 25 వేల ప్యాకెట్లలో సిద్ధం చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు చెన్నకేశవస్వామి ఆలయం నుండి మహిళా భక్తులచే దాండియా, కోలాటాలు, మంగళవాద్యాలతో ఊరేగింపుగా కారంపూడి పురవీధుల్లో స్వామి వారి చిత్రపటాన్ని శోభాయాత్ర జరుగుతందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు, సభ్యులు కజ్జం ఆంజనేయులు, భవిరిశెట్టి రామారావు, హనుమంతరావు, కొత్త నరసింహారావు, వెచ్చ వాసు, గఉుండా సుబ్బారావు, గణితీ అమరయ్య, కొత్త బ్రహ్మేశ్వరరావు, కటకం రంగయ్య, ఆర్ఎస్ఎస్ నాయకులు అనంత నరసింహారావు, వాసవి మహిళా సంఘం సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## గతం గుంతల మయం... ప్రస్తుతం దుమ్ముమయం

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆర్అండ్‌బీ అధికారులు

కారంపూడి, డిసెంబరు 29 ప్రభాతవార్త: ఏళ్ల తరబడి నిరీక్షణ... ఎప్పుడు రోడ్లు బాగుపడతాయోనని మండల ప్రజలు ఎదురు చూస్తున్నా ఆ కల నెరవేరడం లేదు. ప్రజలు, వాహనదారులకు ఉపశమనం కలిగించేందుకు రోడ్లు నిర్మాణం చేపడతామని ఆర్అండ్‌బీ అధికారులు చెప్పటమే కానీ సాకారం కావడం లేదు. మండలంలోని నరమాలపాడు గ్రామం శాంతి నగర్ నుండి పేటసన్నెగండ్ల గ్రామం కిలోమీటర్ దూరం వరకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు నిత్యం




కారంపూడి నుండి మాచర్ల వరకు వాహనాల్లో ప్రయాణిస్తుంటారు. నరమాలపాడు నుండి ఒప్పిచర్ల జంక్షన్ వరకు భారీగా గుంతలు ఏర్పడ్డాయి. రాత్రుల సమయంలో ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. కారంపూడి చెక్‌పోస్టు సెంటర్ నుండి ఒప్పిచర్ల జంక్షన్ వరకు గత 15 రోజులక్రితం ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డు నిర్మాణం చేపడతామని రోడ్డుపై ఉన్న తారుచెక్కులు తొలగించి వాటిని రోడ్డు పక్కనే వేశారు. వాహనాల రద్దీతో రోడ్లపై వచ్చే దుమ్ము, ధూళితో ద్విచక్రవాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల పక్కన ఉన్న




ప్రజలకు దుమ్ము వెళ్లి అనారోగ్యాల పాలవుతున్నారు. 15 రోజులు గడుస్తున్నా అధికారులు రోడ్ల నిర్మాణ పనులు చేపడతామని చెప్పి, ఇందుకు సంబంధించి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. కానీ రోడ్డు మరమ్మతులు, నూతన రోడ్డు నిర్మాణానికి నోచుకోక ప్రజలు దుమ్ముధూళితో అనారోగ్యాల పాలవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గతంలో ప్రతిపక్ష నేతలు కూడా నూతన రోడ్డు నిర్మించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కానీ అధికారులు మాత్రం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లపై వచ్చే దుమ్ముధూళిని అరికట్టేందుకు కనీసం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అంటున్నారు. రోడ్డు నిర్మాణ పనుల గురించి ఆర్అండ్‌బీ డీఈ గోపీకృష్ణను ఫోన్‌లో వివరణ కోరటానికి ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు కలుగజేసుకొని రోడ్లపై వస్తున్న దుమ్ము ధూళిని పరిశీలించి త్వరితగతిన పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## విజయపురిసౌత్‌లో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడాపోటీలు

క్రీడాపోటీలను ప్రారంభించిన వైకాపా రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి



విజయపురిసౌత్, డిసెంబరు 29 ప్రభాతవార్త: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆడుదాం ఆంధ్రా'లో భాగంగా విజయపురిసౌత్, నాగులవరం, చింతలతండా సచివాలయాల పరిధిలో క్రీడాపోటీలను వైకాపా రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతోపాటు, స్థానికులు కూడా ఈ క్రీడల్లో పాల్గొనవచ్చన్నారు. అనంతరం క్రీడాకారులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురజాల డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, మండల ప్రత్యేక అధికారి గబ్బునాయక్, ఎంపీడీఓ సరోజినిదేవి, పంచాయతీ సెక్రటరీ దస్తగిరి, ఎంపీపీ తనయుడు, మండల నాయకులు బూడిద శ్రీనివాసరావు, నాగులవరం సర్పంచ్ గోగిరెడ్డి వెంకట్రావమ్మా వెంకటేశ్వరరెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల ఛైర్మన్ బూడిద సైదులు, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, సుమన్, బీర్నీడి రమేష్, పూరి, నారి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాదీవెన నిధులు విడుదల

నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త : జగనన్న విద్యాదీవెన నిధులను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌లు విడుదల చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. నరసరావుపేట మండలానికి సంబంధించి 1561 మందికి విద్యాదీవెన కింద రూ.కోటి 35 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా నరసరావుపేట పట్టణ పరిధిలో 1574 మందికి



రూ.కోటి 44 లక్షలు అందించామన్నారు. రొంపిచర్ల మండలానికి సంబంధించి 1100 మందికి రూ.93 లక్షల 82 వేలు విద్యాదీవెన పథకం కింద ఆయా కుటుంబాలకు అందించడం జరిగిందని తెలియజేశారు. అదే విధంగా చిలకలూరిపేట, గురజాల, నాదెండ్ల, మాచర్ల, పెదకూరపాడు, సత్తెనపల్లి, వినుకొండ నియోజకవర్గాలకు విద్యాదీవెన నిధులు అందించామన్నారు. మొత్తంగా పల్నాడు జిల్లాలో 33 వేల మందికి పైగా విద్యార్థులకు రూ.26 కోట్ల 64 లక్షలు విద్యాదీవెన నిధులు అందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌లో పల్నాడు జిల్లా ఉపాధ్యాయుల ప్రతిభ

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌లో పల్నాడు జిల్లా ఉపాధ్యాయులు మంచి ప్రతిభను చూపారు. మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల




ఉపాధ్యాయులు దావల అంకమయ్య విజేతగా నిలిచారు. ఎస్ఈఆర్‌టి డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, కడప జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి, పల్నాడు జిల్లా డిఈవో పి.శామ్యూల్, జిల్లా సైన్స్ అధికారి ఏపి మధుకుమార్, హెచ్.ఎం.సురేష్‌బాబు అంకమయ్యను అభినందించారు.

## విద్యార్థులే దేశ భవిష్యత్తు : కలెక్టర్, ఎమ్మెల్యే

నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త : విద్యార్థులే దేశ భవిష్యత్తు అని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శుక్రవారం చిరుమామిళ్ళ గ్రామంలో గోల్కొండ హోటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులతో ఈ సందర్భంగా వారు ముచ్చటించారు. పాఠ్యాంశాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దేశంలో గొప్ప నాయకులు, వారి జీవిత



విశేషాలను విద్యార్థులకు గుర్తు చేశారు. చిరుమామిళ్ళ వంటి గ్రామంలో కార్పోరేట్ స్థాయిలో పాఠశాల ఉండటం గొప్ప విశేషమన్నారు. గ్రామంతో పాటు సమీప గ్రామాలలోని విద్యార్థులు ఇటువంటి పాఠశాల సదుపాయాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల నుండే డాక్టర్లు, లాయర్లు, కలెక్టర్లు వంటి ఆఫీసర్లు తయారవుతారని తెలిపారు. నడికట్టు రామిరెడ్డి గ్రామానికి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల చంద్రకిరణ్‌రెడ్డి, ఇంజనీర్స్ అండ్ ప్లానర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొమ్మసాని కమలాకరరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## 33వ వార్డులో టిడిపి నాయకుల పర్యటన

నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త : పట్టణంలోని 33వ వార్డులో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అనే నినాదం గురించి తెలియజేశారు. వైకాపా పాలనలో నియంతృత్వం పెచ్చుమీరిందన్నారు. ప్రజలు ఏ స్థాయిలో అవస్థలుపడ్డారో ఈ కార్యక్రమం ద్వారా అర్థమవుతుందని తెలిపారు. సత్తెనపల్లిరోడ్డులోని సాయిబాబా గుడి వద్ద నుండి నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, కెజిబివి సిబ్బంది, విద్యుత్ ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో అధికారపార్టీకి అభ్యర్థులు సైతం దొరకడం లేదని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవ్వతాత కంటి వెలుగు.. కార్యక్రమం

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : అవ్వతాత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా లింగంగుంట్ల గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి కె.వి.శివప్రసాద్, లింగంగుంట్ల-1 సచివాలయ పరిధిలో 65 మందికి కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్న వారిని పరీక్షించి ప్రభుత్వమే ఉచితంగా కళ్ళజోళ్ళను అందిస్తుందన్నారు. జగనన్న ఆరోగ్యసురక్షలో భాగంగా కంటి వెలుగు క్యాంప్ నిర్వహించి దృష్టి లోపం ఉన్నవారిని గుర్తించి సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ విధంగా కళ్ళజోళ్ళను అందించడం ఎంతో గొప్ప విశేషమని కార్యదర్శి కె.వి.శివప్రసాద్ తెలిపారు. ఏఎన్ఎం సురేఖ, వినీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభను గుర్తించటానికే ఆడుదాం-ఆంధ్ర-ఎమ్మెల్యే అన్నాబత్తుని



కొల్లిపర,డిసెంబరు 29 ప్రభాతవార్త: గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గురి ్తంచటానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం-ఆంధ్ర పోటీలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.శుక్రవార ం ఆడుదాం-ఆంధ్ర ఆటల పోటీల్లో భాగంగా మండల పరిధిలోని తూములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. వైఎస్సార్ విలేజ్ క్లినిక్ సెంటర్‌ను ప్రార ంభించి ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డులను స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేసారు.కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి,మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి,తహశీలా ్ధర్ నాంచారయ్య,ఎంపీడీఓ విజయలక్ష్మి,మండల వైద్యాధికారి లక్ష్మీసుధ,సర్పంచ్ అరుణాబాయ్,వైసీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి,నాయకులు ఈమని హరికోటిరెడ్డి,అవుతు బసవపున్నారెడ్డి,కొల్లి రాఘవారెడ్డి,మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి నూకలు చెల్లాయి


బాపట్ల,డిసెంబర్29,ప్రభాతవార్త : రా ష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.పట్టణంలోని దేవుడు మాన్యం,మండల పరిదిలోని మూలపాలెం గ్రామాల్లో మీ మాట నాబాట కార్యక్రమాన్ని శుక్రవారం



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రా ష్ట్రంలో వైసిపి పాలనలో ఆరాచకాలు ఎక్కువయ్యాయన్నారు.అభివృద్ధే ధ్యేయంగా పాలన అందించే తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ప్రత్యేక ంగా ఉద్యోగ అవకాశాలు కలి ్పంచే బాధ్యత తనదని హామి ఇచ్చారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశంపార్టీని అత్యధిక మేజార్టీతో గెలిపంచాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే అవకాశాలను విద్యార్థులు సద్వినియోంగం చేసుకోవాలి

బాపట్ల,డిసెంబర్29,ప్రభాతవార్త : ప్రభుత్వం అందించే అవకాశాలను,ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.జగనన్న విద్యాదీవెన నగదు పంపిణి కార్యక్రమాన్ని సిఎం వైఎస్ జగన్ భీమవరంనుంచి బటన్ నోక్కి ప్రారంబించారు.ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యక్ష




ప్రసారంద్వారా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష,ఎమె ్మల్యే కోనా రగుపతిలు పాల్గొని వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన,వసతీ దీవెన ,విదేశీ విద్యా దీవెన పథకాలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. విద్యాభివృద్ధికి ఏరాష్ట్ర ంలోనూ ఇటువంటి పథకాలు ,అవకాశాలు లేవన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్న స్థాయికి ఎదగాలన్నారు. విద్యారంగానికి రా ష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు.నాణ్యమైనవిద్యను విద్యార్థులకు అందించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిట్ విద్యా బోధన అందిస్తూ విద్యారంగంలో సమూల మార్పులు తెచ్చారన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద జిల్లాలోని పేదలైన ఎస్సీ ,ఎస్టీబీసి,ఈబీసి,ముస్లీం,క్రిస్టియన్,మైనార్టీ,కాపు సామాజిక వర్గానికి చెందిన 25.937 మంది విద్యార్థులకు రూ.20,73కోట్ల నగదు విడుదలైందన్నారు. బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ ్యమైన విద ్య అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. విద్య బారం కారాదనే దృక్పదంతో విద్యార్థుల కోస ం అనేక పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ప్రవేశపెట్టారన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయన్నారు. మానవ వనరుల అభివృద్ధితోనే రాష్ట్రంపురోభివృద్ధిలో పయనిసు ్త ందని నమ్మిన గొప్ప వ్యక్తి సిఎం జగన్ అని అన్నారు. పేదల పక్షాన నిలిచి పనిచేసే ప్రభుత్వంగా వైసిపి ఏపిలో చెరగని ముద్ర వేసుకుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సాంఘీకసంక్షేమ సాధికారత అధికారిని జె.రాజాదిబోరా,బీసి సంక్షేమశాఖ అధికారి బి.అర్జునరావు,పర్యవేక్షకులు అంద్ర శ్రీనివాసరావు,సహాయ సంక్షేమ అధికారులు ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వ్యాప్తి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పొన్నూరు, డిసెంబరు 29,ప్రభాతవార్త: కోవిడ్ వ్యాప్తి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రవి కార్డియాక్ సెంటర్ డాక్టర్ల బృందం సూచించారు. స్థానిక వైద్యశాలలో



శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జెఎన్1 వేరియంట్ ప్రస్తుతం వేగంగా వ్యాప్తి చెందుతుందన్నారు. వేరియంట్లు రెండు రకాలని, అందులో వేరియంట్ ఆఫ్ కన్సర్న్ ఒకటని, రెండోది ఇంట్రస్ట్ వేరియంట్ అని చెప్పారు. ప్రస్తుతం ఇంట్రస్ట్ వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతుందని, అయితే మరణాలు మాత్రం అరుదుగా మాత్రమే జరుగుతాయన్నారు. సమావేశంలో రవి కార్డియాక్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, ప్రొఫెసర్ డాక్టర్ నీలం మోహనార్జున, డాక్టర్ బత్తుల రఘువీర్, డాక్టర్ నల్లమోతు రమ్యశ్రేష్ఠ ఉన్నారు.

## ఫ్లెక్సీ చించినవారిపై చర్యలు తీసుకోవాలి


పొన్నూరు, డిసెంబరు 29,ప్రభాతవార్త: పట్టణంలోని 18,19వార్డు, వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారని, సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు అర్బన్ స్టేషన్‌లో ఎఎస్సై షేక్ మహబూబ్ సుబానికి



ఫిర్యాదు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదు చేసినవారిలో పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు షేక్ కరిముల్లా, నాగిశెట్టి సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్ళూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, మళ్ళీపోయిన గోపికృష్ణ, ఆకుల గోపి, ఎలవర్తి వెంకటేశ్వరరావు, సొంగా సత్యనారాయణ, అంబటి గోపికృష్ణ, కొండముది రామారావు, పసుపులేటి సుబ్బారావు తదితరులున్నారు.

## మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

పొన్నూరు, డిసెంబరు 29,ప్రభాతవార్త: మునిసిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు డిమాండ్ చేశారు. స్థానిక ఆచార్య ఎన్జీ రంగా విగ్రహం వద్ద మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు టిడిపి నాయకులు



మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆకుల సాంబశివరావు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్ని రకాల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయ ుకులు మాదల వెంకటేశ్వరరావు, పఠాన్ ఫిరోజ్ ఖాన్, టి.లక్ష్మీనారాయణచౌదరి, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, మున్నంగి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

## రామమందిరం ఆహ్వాన పత్రికలు

పొన్నూరు, డిసెంబరు 29,ప్రభాతవార్త: ప్రతి గడపకు బాల రామునికి అభిషేకించిన అక్షతలు, రామ మందిర చిత్రము, ఆహ్వాన పత్రికలను అందజేస్తున్నట్లు అయోధ్య రామమందిర ట్రస్ట్ ప్రతినిధి కౌతా బాలకృష్ణమూర్తి అన్నారు. తెలగపాలెం రామ మందిరం వద్ద శుక్రవారం అయోధ్య రామమందిర



ప్రతిష్టకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ నుంచి ప్రతి గడపకు అక్షతలను అందజేస్తామన్నారు. రామమందిరంలో జరిగే ప్రతిష్ఠా మహోత్సవానికి లక్షలాదిగా భక్తులు తరలి రావాలని పిలుపునిచ్చారు. పరాశరం రంగవల్లి, చల్లా ఉమామహేశ్వరరావు,పాతూరి సోమేశ్వరరావు, పరాశరం శేషకుమారి, కలపాల విజయలక్ష్మి, చిలకపాటి లక్ష్మణ్‌రామాచార్యులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటి సభ్యునిగా గూడవల్లి

పొన్నూరు, డిసెంబరు 29,ప్రభాతవార్త: తెనాలి డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటి సభ్యుడుగా పట్టణానికి చెందిన గూడవల్లి గంగాధరరావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జిల్లా స్థాయిలో కమిటి ఉండేది. అయితే రెవెన్యూ డివిజన్ల వారీగా కమిటీలను ఏర్పాటు చేశారు. తెనాలి డివిజన్ కమిటిలో గూడవల్లి గంగాధరరావును మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా గూడవల్లి గంగాధరరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అంశాలపై సమావేశాల్లో మాట్లాడి న్యాయం చేస్తానన్నారు. గతంలో జిల్లా కమిటీలో సభ్యుడిగా ఉన్నప్పుడు అనేక ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై మాట్లాడి పురోగతి సాధించినట్లు చెప్పారు. అదే విధంగా తెనాలి డివిజన్‌లో శనివారం జరిగే కమిటీలో కూడా పాల్గొని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన విషయాలపై చర్చించి న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు.

## బూత్ ఇన్‌చార్జిలు, నాయకులతో కన్నా సమావేశం



సత్తెనపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : పట్టణంలో శుక్రవారం తెలుగుదేశంపార్టీ క్లస్టర్-1కు సంబంధించి యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, నాయకులతో మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అదే విధంగా బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్ళాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు టిడిపి గెలుపుకు శక్తివంచెన లేకుండా కృషి చేయాలని కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు టి.జయప్రకాష్‌నారాయణ, వసంత సత్యనారాయణ, కటకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చ మీడియా ట్రాప్‌లో పడవద్దు : మంత్రి అంబటి

సత్తెనపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : పచ్చ మీడియా ట్రాప్‌లో పడవద్దని, అసత్యాలను, విష




ప్రచారాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీకి విధేయతతో బాధ్యతాయుతంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కొన్ని ఛానల్స్, పత్రికలు కావాలని తనపై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రజలకు వాస్తవాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు వివరించాలన్నారు. ఏదైనా నియోజకవర్గంలో అభ్యర్థుల మార్పులు, చేర్పులు ఉంటే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా వారిని పిలిపించి మాట్లాడుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో తానే పోటీ చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

## వసతి గృహం కోసం వినతి



సత్తెనపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : వసతి గృహం కోసం 108 సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, డైరెక్టర్ రామకృష్ణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సిబ్బంది కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి 108ని మార్కెట్‌యార్డులో పార్కింగ్ చేసుకుంటున్నట్లు తెలిపారు. వెయిటింగ్ రూమ్‌కు పూర్తిగా మరమ్మత్తులు అవసరమయ్యాయని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అత్యవసర సమయాలలో 108 ప్రయోజనాలను తెలియజేశారు. డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ 108 సిబ్బంది సేవలు అమూల్యమైనవని తెలిపారు. ఈ కార ్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా..కు మంచి స్పందన



సత్తెనపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : ఆడుదాం ఆంధ్రాకు ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ పోటీల ద్వారా ప్రతిభకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. యువకులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా వారిని తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. క్రికెట్ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. 47 రోజుల పాటు ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడా స్ఫూర్తితో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార ్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మిర్చియార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జడలమ్మ గుడి దగ్గర మురుగునీరు తొలగించండి

పెదకూరపాడు, డిసెంబర్ 29 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని సత్తనపల్లి బజారులో గల జడలమ్మ గుడి దగ్గర వ్యర్థ నీరు రోడ్డుపై నిలబడి దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు తెలిపారు. జడలమ్మ గుడి ఎదురే మురుగునీరు నిల్వ ఉన్నాయని బిసి కాలనీవాసులు తెలిపారు. పంచాయితీ అధికారులు స్పందించి మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా కాలువలో పూడిక తీసి నీళ్ళు సాఫీగా వెళ్ళేలా చూడాలని కోరారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్, స్టిక్కర్లు ఆవిష్కరణ

పెదకూరపాడు, డిసెంబర్ 29 ప్రభాతవార్త : రాష్ట్రోపాధ్యాయ సంఘం డైరీలు, క్యాలెండర్‌లు, స్టిక్కర్లు, ప్యాకెట్ క్యాలెండర్లను శుక్రవారం ఆవిష్కరించారు. మండల విద్యాశాఖాధికారి ఎ.ప్రసాదరావు, తాడిశెట్టి




సత్యనారాయణ, హెచ్ఎం కాకాని రమణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌టియు ఏపి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు సర్వీస్ పట్ల సంఘం నిబద్ధతతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.న్యామతుల్లా, రవిబాబు, పి.వి.డి.ప్రసాద్, రమేష్, రాధాకృష్ణ, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

రాజుపాలెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త : దేవరంపాడు కొండపై వేంచేసియున్న మచ్చవతార వేంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించారు. మూడు నెలలకు గాను రూ.3,97,345లు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే మూడు నెలల కాలానికి రూ.3,31,843లు వచ్చిందన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది రూ.65,502లు అదనంగా ఆదాయం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతా లక్ష్మి, సర్పంచ్ పి.దీనమ్మ - కోటేశ్వరరావు, మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి సైదమ్మ బాయి, కార్య నిర్వహణాధికారి గుర్రం శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, అర్చక స్వాములు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగింపు

కొల్లిపర,డిసెంబరు 29 ప్రభాతవార్త: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగించనున్నట్లు ఏపిరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీల సమ్మె 18 వ రోజుకు చేరుకుంది.అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ గత 18 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు.22 సంవత్సరాలుగా




ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు కోటా చంద్రశేఖర్,మండల స్థాయి నాయకులు భూషణకుమారి,గెడ్డం నిర్మలా జ్యోతి,అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు డి.శివపార్వతీ,ఆదిలక్ష్మి,గుంటూరు స్వర్ణలత,దీప్తి,శ్రీలక్ష్మి, సువర్ణలత,మాధవి తదితరులు పాల్గొన్నారు.




# 'డెవిల్'ను సక్సెస్ చేసిన అభిమానులకు ధన్యవాదాలు

డిఫరెంట్ మూవీస్‌ను చేసూనహీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్,, తాజా చిత్రం డెవిల్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్స్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈసినిమాను రూపొందించారు.. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలైన నుంచి స్పందన రాబట్టుకుంటోంది..ఈ నేపథ్యంలో యూనిట్ హైదరాబాద్‌లో డెవిల్ సక్సెస్‌ను నిర్వహించారు.. నందమూరి కళ్యాణ్‌రామ్ మాట్లాడారు.. మా డెవిల్ మూవీని పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు అన్నారు.. అందరికి రుణపడిఉంటానన్నారు.. సినిమా సక్సెస్ అయితే అంతా బాగుంటుందని, కాబట్టే సినిమా సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్ అన్నారు. 1040 బ్యాక్‌డ్రాప్ చేయటం అంత సులభం కాదన్నారు..శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారని అన్నారు. ఈసినిమా స్టార్ట్ చేసిన కొన్ని ర్జోఉలకు సౌందర్‌రాజన్ గారికి గుండె ఆపరేషన్ జరిగిందన్నారు.. వైద్యులు మూడు నెలలపాటు రెస్ట్ అవసరం అని చెప్పినా, 18 రోజుల్లోనే సెట్స్ లోకి అడుగుపెట్టారన్నారు. సినిమాపై అయనకున్న ప్రేమను తెలియజేస్తోందన్నారు. మా నిర్మాత , డైరెక్టర్ అభిషేక్ నామాగారు బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టి మంచి ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా డైరెక్టు చేశారన్నారు.. వాసుగారు, మొహిత్, నవీన్ అందరూ మిగతా ప్రొడక్షన్ వ్యవహారాలను చక్కగా డీల్ చేశారన్నారు.. టీం అంతా ఎంతోకష్టపడ్డారన్నారు.. కార్యక్రమంలో షఫీ, చిత్ర దర్శకుడు, నిర్మాత అభిషేక్ నామా మాట్లాడారు.. డెవిల్ సినిమాకు వసనతన్న స్పందన చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉందన్నారు. ఎందుకంటే రెండున్నరేళ్ల కష్టమ




న్నారు.. సినిమాను ఆడియెన్స్‌తో కలిసి చూస్తుంటే ఎక్స్‌ట్రార్డినరీ స్పందన వస్తోందన్నారు. ఎంటైర్ టీమం సపోర్ట్ తోనే ఈ బ్లాక్‌బస్టర్ ప్రోడక్ట్‌ను చేయగలిగామన్నారు.. కళ్యాణ్‌రామ్ గారి సపోర్ట్, గైడెన్స్‌తో డెవిల్ లాంటి మంచి సినిమాను చేయగలిగామన్నారు.. ఈ జర్నీలో పార్ట్ అయిన అందరికీ థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో వెంకట్ మాస్టర్, రైటర్ శ్రీకాంత్ విస్సా,షఫీ, సౌందర్ రాజన్, ఆర్ట్ డైరెక్ట్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## 'కల్కి' కోసం కొత్త ప్రపంచం

ప్రభాస్, నాగ్ అశ్విన్, వైజయంతి మూవీస్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం కల్కి 2898 ఏడి' ,. వైజయంతి బ్యానర్‌పై అశ్వినీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈచిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పడుకొనే,దిశాపటానీ, ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్ గ్లింప్స్‌కు అనూహ్య స్పందన వచ్చింది. తాజాగా దర్శకుడు నాగ్‌అశ్విన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...మన వద్ద సైన్స్ ఫిక్షన్ చిత్రాల ఎక్కువ రాలేదనే చెపానపలి.. కొన్ని టైం



ట్రావెల్ సినిమాలు వచ్చాయి... కల్కి చాలా డిఫరెంట్ మూవీ.. ఒక ప్రత్యేక ప్రపంచంలో జరిగే కథ అన్నారు. కల్కి కోసం చాలా డిజైన్ వర్క్‌చేశాం.. కాన్సెప్ట్ ఆర్టిస్టులు, ప్రొడక్షన్ డిజైనర్స్ అంతా కలిసి చాలా మేథోమథనం చేశారు. ఇందులో వాడే టెక్నాలజీ ఆయుధాలు, కాస్టూమ్స్ ప్రతిది భారతీయ మూలంతో మడిపడేదే అన్నారు. భవిష్యత్తులో ఎలా మార్పు చెందే అవకాశం ఉందనే అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డిజైన్ చేశామని తెలిపారు. తెరపై అది అద్భుతంగా కన్పిస్తుందనే నమ్మకంఉందన్నారు. అమితాబ్‌గారు, కమల్‌హాసన్ గార్లతోపాటు దీపికా పడుకొనే , వాళ్ల అభిమానులంతా అమితీంగా ఆనందపడే పాత్రల్లో కన్పించనున్నారని తెలిపారు. ఈసినిమా వెనుక ఒక లాజిక్ ఉందని, అయితే అది సినిమా విడుదలకు దగ్గరపడుతున్న సమయంలో చెబుతాను.. ఇండియన్ రూత్‌తో వరల్డ్ ఫీలింగ్ కల్గించే మ్యూజిక్ ఇచ్చే కొద్దిమంది కంపోజర్స్‌లో సంతోష్ నారాయణ్ ఒకరని అన్నారు. కల్కిలో ఫ్యూచర్ ప్రభాస్‌ను చూస్తారు. అందరూ అద్భుతమైన నటులు చాలా హంబుల్‌గా ఉంటారు. వారికి సినిమా అంటే ప్రేమ , ఇష్టం. వీరిలో ఉండే సిమిలర్ క్వాలిటీ ఈచిత్రమన్నారు

## సస్పెన్స్ థ్రిల్లర్‌గా రైట్ మూవీ టైటిల్ లాంచ్



సినిమా పరిశ్రమలో కష్టసుఖాలు, ఒడిదుడుకులను దాటుకుని, అందరూ మంచి స్నేహితులుగా ఉన్నామన్నారు. వివేక్‌మాట్లాడుతూ, స్వశర్తితో ఎదిగిన వ్యక్తి కల్యాణ్ అన్నారు. ఈచిత్రంలో డాలీ హీరోయిన్ నటిస్తోంది. డిసెంబర్ 30న ఈచిత్రం విడుదలకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నటుడు విజయ్ మాల్లాడుతూ, స్వశక్తితో ఎదిగిన గాయాలను సూఫ్ఞరిగా నిలిచిందన్నారు. హీరో కౌశిల్ మాట్లాడారు..

## 'హను-మాన్' సెన్సార్ కంప్లీట్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వసునతన్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హనుమాన్.. తేజ సజ్జ హీరోగా నటిస్తున్నారు. సంక్రాంతికి విడుదల కానుంది... తాజాగా ఈచిత్రం సెన్సార్ పనులు పూర్తిచేసుకుంది.. సెన్సార్ బోర్డు ఈచిత్రానికి యుబైవి సర్టిఫికెట్ అందించారు. హనుమాన్ విజువల్‌గా అద్భుతంగా ఉంది.. ఎమోషన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నాయి.. కంటెంట్ చాలా మెస్మరైజింగ్‌గా ఉంది అని యూనిట్‌ను



సెన్సార్ సభ్యులు అభినందించారు. హనుమాన్ సంక్రాంతికానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈచిత్రంలో అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్‌గా నటిస్తున్నారు.. వరలక్ష్మీశరత్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతర్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అఫ్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్‌గా విడుదల చేయనున్నారు.


## ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా యంగ్ హీరోయిన్స్‌శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'గుంటూరు కారం'. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ ఎంటర్‌టైనర్ ఇది.. భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈచిత్రం కోసం మహేష్ అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈచిత్రంట్రైలర్‌కు




సంబంధించి రీసెంట్‌గానే ఓ క్రేజీ బజ్ బయటకు వచ్చింది... జనవరి 1వతేదీన మేకర్స్ కొత్త సంవత్సరం కానుకగా ట్రైలర్‌ను రిలీజ్ చేస్తారని టాక్ వచ్చిందని తెలిసిందే.. అయితే ఇపుడు మరో సాలిడ్ బజ్ వచ్చింది.. ఈచిత్రం నుంచి రెండు ట్రైలర్స్‌ను మేకర్స్ విడుదలచేసే ప్లాన్‌లో ఉన్నారని తెలిసింది..మొదట నార్మల్ ట్రైలర్ ఆ తర్వాత రిలీజ్ ట్రైలర్ ..ఇలా రెండు ట్రైలర్స్ విడుదల కానున్నట్టు తెలిసింది..

## స్పెషల్ సాంగ్ ఆనందంగా అన్పించింది:



ఇండియాలో వన్ ఆఫ్ ది బెస్ట్ వెబ్‌సిరీస్‌గా పిలవడడే సీక్రెడ్ గేమ్స్‌లో నటించి మంచి పేరు తెచ్చుకున్న నటి ఎల్నాజ్ నౌరోజీ,,, కాందహార్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది.. తాజాగా డెవిల్ చిత్రంలో ఈ ముద్దుగుమ్మ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది.. డిసెంబర్ 29న డెవిల్ రిలీజ్ కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ ఎల్నాజ్ నౌరోజీ మీడియాతో ముచ్చటించారు.. నేను చిన్నప్పటి నుంచి హాలీవుడ్, టాలీవుడ్ నుంచి ప్రోత్సహిస్తున్నారు. నాకు బాగా నచ్చింది., పీరియాడిక్ ఫిల్మ్ తీయటం చాలా కష్టమన్నారు. చాలా అంచనాలు ఏర్పడ్డాయి.. నేను ఈసినిమాలో స్పెషల్ సాంగ్ చేశానని తెలిపింది.

# నాటకం సజీవం : నంది నాటకోత్సవాల ముగింపు సభలో ఏపి మంత్రి అంబటి



గుంటూరు కల చ్చరల్,డిసెంబర్ 29,ప్రభాతవార్త : నాటకం సజీవమైనదని దానికి జరామరణాలు లేవని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం శ్రీవేంకటేశ్వర విజా ్ఞనమందిరంలోని బలిజేపల్లి లక్ష్మీకాంతం కళావేదికపై జరిగిన రాష్ట్రప్రభుత్వ నంది నాటకోత్సవాల ముగింపు సభలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ సామాజిక చైతన్యమే నాటకం పరమార్ధం అని ఆయన పేర్కొన్నారు.నిర్ధిష్ట సమాజ నిర్మాణంలో కళాకారులు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు.రాష్ట్రప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తూ నాటక ప్రదర్శనలను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు.ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర చలనచిత్ర,టివి,నాటక రంగాభివృద్ధి సంస్థ చైర మ్న్ పోశాని కృష్ణమురళీ మాట్లాడుతూ అర్హత కలిగిన కళాకారులకు అవార్డులు అందించి ప్రోత్సహించడమే ధ్యేయంగా ఈ ప్రదర్శనలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ 22వ నంది నాటకోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.వారం రోజులపాటు కళాభిమానులు ప్రదర్శనలు తిలకించి తమ ఆనందాన్ని



వ్యక్తంచేసినట్లు తెలిపారు.వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన కళాకారులకు భోజన,వసతి,రవాణా సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ రంగస్థల అవార్డు 2022ను విశాఖకు చెందిన ప్రముఖ రంగస్థల నటుడు,రచయిత డాక్టర్ మీగడ రామలింగస్వామికి అందించి సత్కరించి,రూ.5లక్షల చెక్కును అందజేశారు.వైఎస్సా ర్ రంగస్థల పురసా ్కరాన్ని కాకినాడ యంగ్‌మెన్స్ హ్యాపి క్లబ్‌కు అందించి సత్కరించారు.సీనియర్ కళాకారులు కెఎస్ సాయిని ఘనంగా సత్కరించారు.అనంతరం నంది ఉత ్తమ నాటక అవార్డులు అందించి పారితోషికాన్ని ఇచ్చారు.పద్యనాటక విభాగంలో మాధవవర్మ శ్రీకాంత కృష్ణమాచార్య,వసంతరాజీయం నాటకాలకు స్వర్ణ,రజిత,కాంస్య నందులను అందజేశారు.సాంఘీక నాటక విభాగంలో ఇంద్రప్రస్థం,ఇంపోస్టర్ ్ర కలనేతలకు, సాంఘీకనాటిక విభాగంలో ఆసి ్థకలు,కమనీయం, చీకటిపువ్వు,బాలల నాటికలలో ప్రపంచ తంత్రం,బాధ్యత,మూడు ప్రశ్నలు,కళాశాల విద్యార్థుల నాటికల విభాగంలో ఇంకానా ,కసిరాజు,ఉద్దంసింగ్ నాటికలు వరుసగా స్వర్ణ,రజిత,కాంస్య నందులను అందుకున్నాయి.కార్యక్రమంలో రాష్ట్ర చలనచిత్ర నాటక,టివి రంగ చలనచిత్ర జనరల్ మేనేజర్ శేషసాయి,రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం,జిల్లా గిరిజన సంక్షేమాధికారి ప్రభాకర్ రెడ్డి,ఎఫ్‌డిసి అధికారులు పాల్గొన్నారు.మొత్తం 73వ వ్యక్తిగత నందులను అందజేయడం జరిగింది.

# ప్రపంచవ్యాప్తంగా పెరిగిన కరోనా కేసులు

## జెఎన్1 వేరియంట్ కొన్ని దేశాల్లో వేగంగా వ్యాప్తి




**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** ప్రపంచవ్యాప్తంగా కరోనా మరోసారి వేగంగా విస్తరిస్తోంది. వైరస్‌లో మ్యుటేషన్స్ మారుతున్నట్లుగా పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఫలితంగా ఒమిక్రాన్ సబ్ వేరియంట్ జెఎన్1 ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాన్ని మరోసారి పెంచుతున్నది. కొత్త వేరియంట్ అంత ప్రమాదమేమి కాకపోయినప్పటికీ వేగంగా వ్యాప్తి చెందుతుండడం కారణంగా ముప్పు పెరుగుతుందని పరిశోధకులు గుర్తించారు. ఎందుకంటే ఒమిక్రాన్ వేరియంట్ల తరహాలోనే వ్యక్తుల శరీరంలోకి వేగంగా ప్రవేశించగలదని వ్యాధి నిరోధక వ్యవస్థను తప్పించుకుంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చైనా, సింగపూర్, అమెరికా, భారత్ సహా పలు దేశాల్లో జెఎన్1 వేరియంట్ కేసులు వెలుగు చూశాయి. కొన్ని దేశాల్లో వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతుడడంతో నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే జెఎన్1ను వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌గా వర్గీకరించింది. ప్రపంచ వ్యాప్తంగా మహమ్మారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకుందాం. అమెరికాలో కరోనా కేసుల పెరుగుదలకు జెఎన్1 వేరియంటే కారణమని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ విడుదల చేసిన డేటాను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ డిసెంబర్ మధ్య నాటికి, దేశవ్యాప్తంగా 44 కొవిడ్ కేసులకు ఈ వేరియంట్ కారణమని పేర్కొంది. నవంబర్‌లో వేరియంట్ ప్రభావం 7 శాతం ఉండగా నెలలోనే భారీగా కేసులు పెరిగాయి. యుఎస్ వాండర్‌బిల్ట్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌లోని ఇన్ఫెక్షియస్ డిసీజ్ స్పెషలిస్ట్ విలియం షాఫ్నర్ మాట్లాడుతూ వేరియంట్‌తో కేసులు పెరిగేందుకు సమయం పడుతుందని ఒకసారి ఊపందుకుంటే విస్తృతంగా వ్యాపిస్తుందని చెప్పారు. వేరియంట్ వేగంగా పెరిగిన సమయంలో ఇన్‌ఫెక్షన్ వేగాన్ని వేగవంతం చేయడమే కాకుండా రాబోయే కొద్ది నెలల్లో కొత్త ఉత్పరివర్తనలు, కొత్త వేరియంట్ ప్రమాదం సైతం పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం జెఎన్1 వేగాన్ని నియంత్రించడంపై దృష్టి పెట్టడం ముఖ్యమన్నారు. సిడిసి నివేదిక ఇటీవల కొవిడ్ ప్రమాదంపై హెచ్చరించారు. వృద్ధులకు, శిశువులకు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వారికి సోకితే ప్రమాదకరంగా ఉంటుందని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో జెఎన్1 వేరియంట్ తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు తక్కువ ఉన్నప్పటికీ దాన్ని తేలిగ్గా తీసుకుని తప్పు చేయకూడదని నిపుణులు పేర్కొంటున్నారు. జెఎన్1 వేరియంట్ కారణంగా చైనా మరణాలు పెరిగినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే మరణాలు కరోనాతో సంబంధం ఉందా? లేదా? అనేది అధికారులు ధృవీకరించడం లేదు. వృద్ధులే కాకుండా యువకులు, పిల్లల సైతం కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోగ్య అధికారి ఒకరు పేర్కొన్నారు. కరోనా మరణాలతో చైనాలో పరిస్థితి భయానకంగా మారుతున్నది.



మకరజ్యోతి భక్తులకు శుభవార్త

# మళ్లీ తెరుచుకుంటున్న శబరిమలై ఆలయం

**తిరువనంతపురం, డిసెంబరు 29:** శబరిమలైలో మండలపూజలు పూర్తికావడంతో బుధవారం రాత్రినుంచే అయ్యప్ప ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేసారు. తిరిగి మకరవిలక్కుకోసం శనివారం ఆలయ ద్వారాలను తెరిచి భక్తులకు స్వామిదర్శనం కల్పించనున్నారు. అలాగే జనవరి 13న ప్రసాదశుద్ధక్రియ 14న బింబ శుద్ధక్రియలను నిర్వహించి 15న మకరవిలక్కు వేడుకను జరపనున్నట్లు ట్రావెన్‌కోర్‌దేవస్థానం బోర్డు ఒకప్రకటనలో తెలిపింద.ఇ గతంలో ఎన్నడూ లేనివిధంగా మండలపూజల సీజన్‌కు భక్తులు పోటెత్తడంతో మకరజ్యోతి సందర్భంగా వర్చువల్ క్యూ టికెట్లు జారీ విషయంలో టిబిడి కీలక నిర్ణయం ప్రకటించింది. జనవరి 14,15 తేదీల్లో వర్చువల్ క్యూ బుకింగ్‌లను 50 వేలకు తగ్గించనున్నట్లు టిబిడి ప్రెసిడెంట్ పిసి ప్రశాంత్ చెప్పారు. యాత్రీకుల రద్దీని ఊహించి ముందస్తు బుకింగ్‌లు లేకుండా ఈ రెండురోజుల్లో స్పాట్ బుకింగ్‌లను పదివేలకి పరిమితంచేయనున్నారు. ఇంకా ఈరోజుల్లో ఆలయానికి వచ్చే భక్తులు నేరుగా పంపాకి వెళ్లేబదులు నిలక్కల్‌లో స్పాట్ బుకింగ్‌లు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ రెండురోజుల్లో ఆలయం అత్యంత రద్దీగా ఉంటుంది. జనవరి 15న మకరజ్యోతి రద్దీని అదుపులో ఉంచేందుకు ఈచర్యలు తీసుకుంటున్నట్లు టిబిడిఛైర్మన్ తెలిపారు. మకరవిలక్కుకోసం వచ్చే శబరి యాత్రీకులకు వివిధ పాయింట్ల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై ఎరుమేలిలో జరిగే బోరునడ సమావేశంలో నిర్ణయిస్తామని తెలిపారు. ఈసీజన్‌లో పెద్ద సంఖ్యలో యాత్రీకులు వచ్చిన పులుమేడులో విస్తృత ఏర్పాట్లుచేయాల్సి ఉందన్నారు.గత ఏడాది ఈప్రాంతంనుంచి మకరజ్యోతిని 35వేలమంది దర్శించుకున్నట్లు ఆలయ బోర్డు అంచనావేస్తోంది.

# కాల్పులు ఆపండని ఆదేశించినా.. బందీలపై తూటాల వర్షం



**హమాస్,డిసెంబర్ 29:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతోన్న భీకర దాడుల్లో సొంతసైన్యం చేతిలోనే బందీలు చనిపోయిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. దీనిపై తుది దర్యాప్తు వివరాలు వెల్లడయ్యాయి.తమ దేశానికే చెందిన ముగ్గురు బందీలను శత్రువులుగా పొరబడి ఇజ్రాయెల్ సైన్యం గాజాలో కాల్చి చంపడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఉత్తర గాజాలోని షిజియా ప్రాంతంలో డిసెంబర్ 15న ఈ ఘటన జరిగింది.దీనికి సంబంధించి ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఆ ప్రాంతంలో బందీలు ఉన్నట్లు నిఘా సమాచారం ఉన్నప్పటికీ బలగాలకు తగిన అవగాహన లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తేలింది. 'గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరదాడులు జరుగుతోన్న సమయంలో ఇస్లామిక్ బ్రిగేడ్ 17వ బెటాలియన్‌కు చెందిన సైనికుడు ముగ్గురు వ్యక్తులపై కాల్పులు జరిపాడు. వారిని హమాస్ సభ్యులుగా భ్రమించి అతడు దాడికి దిగాడు. ఆ కాల్పులు ఆపాలని అక్కడే ఉన్న కమాండర్ సైనికులను ఆదేశించాడు.అలాగే ఆ వ్యక్తి ఎవరనేది గుర్తించాలని చెప్పాడు.ఆ తర్వాత కొద్దిసేపటికి ఆభవనం నుంచి సహాయం చేయండి. వారు నన్ను షూట్ చేస్తున్నారు' అని హిబ్రూ భాషలో అరుపులు వినిపించాయి. దాంతో కాల్పులు నిలిపివేయాలని కమాండర్ మరోసారి ఆదేశాలు జారీ చేశాడు. ఆ తర్వాత మూడో వ్యక్తి భవనం నుంచి బయటకు వచ్చాడు. సైన్యం దిశగా వచ్చే ప్రయత్నం చేశాడు. పక్కన ట్యాంక్ నుంచి చప్పుడు వస్తుండటంతో కమాండర్ ఆ దేశాలు సైనికులకు వినిపించలేదు. దాంతో అక్కడున్న ఇద్దరు సైనికులు సదరు మూడో బందీపై కాల్పులు జరిపారు. అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ జరిపిన తుది దర్యాప్తులో వెల్లడైంది.డ్రోన్ ఫుటేజ్ దర్యాప్తు ఆధారంగా గుర్తించిన వివరాల ప్రకారం ఆ ముగ్గురు బందీల ఒంటిపై చొక్కాలు లేవు.బలగాలకు దగ్గరగా వస్తున్నప్పుడు వారిలో ఒకరు తెల్ల జెండాను ఊపారు. బలగాలకు వారు సరిగా కనిపించకపోవడమే కాల్పులకు దారితీ సిందని తేలింది.తర్వాత ఆ ముగ్గురి మృతదేహాలను గుర్తింపు నిమిత్తం ఇజ్రాయెల్‌కు తరలించారు. కాగా ఆ భవనం వద్ద డిసెంబర్ 14నే ఆర్మీ డ్రోన్ బందీలను గుర్తించింది. డిసెంబర్ 15న ఈ ఘటన జరిగింది. కాగా, ఆ భవనం వద్ద డిసెంబర్ 14నే ఆర్మీ డ్రోన్ బందీలను గుర్తించింది. డిసెంబర్ 15న ఈ ఘటన జరిగింది. బందీలను రక్షించే విషయంలో ఆర్మీ విఫలమైందని ఐడీఎఫ్ ఐడీఎఫ్ చీఫ్ విచారం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనకు ముందు డిసెంబర్ 10న షిజాయా ప్రాంతంలో టన్నెల్ షాఫ్ట్ ముందు ఒక నోట్‌ను గుర్తించారు. దానిలో హిబ్రూ భాషలో హెల్ప్ అని రాసి ఉంది. అయితే, ఆ నోట్ పక్కనే హమాస్‌కు చెందిన ఐడీ కార్డు కూడా ఐడీఎఫ్‌కు కనిపించింది. ఆ షిజాయా ప్రాంతంలో బందీలున్నారనే సమాచారం ఏదీ లేదని.. దీనిని హమాస్ కుట్రగా బలగాలు అంచనా వేసినట్లు దర్యాప్తు పేర్కొంది.హమాస్ ఆ ముగ్గురిని సొరంగంలో బంధించినట్లు, భూతల దాడులు తీవ్రం కావడంతో మిలిటెంట్లు సొరంగం నుంచి బయటకు వచ్చి రహస్యభవనానికి మారినట్లు అంచనా వేస్తున్నామని ఐడీఎఫ్ ప్రతినిధి వెల్లడించారు.అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడి జరిపి 240 మందిని బంధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రెండు వర్గాల మధ్య గాజాలో భీకర దాడులు జరుగుతున్నాయి.కాగా బందీలను కాల్చి చంపిన ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'ముగ్గురు బందీల మృతితో నేను కూడా విచారంతో తలవంచుకుంటున్నాను. ఇది అంతులేని విషాదం' అని ఆవేదన వ్యక్తం చేశారు.

# ట్రంప్‌కు మరోసారి ఎదురు దెబ్బ

## ప్రైమరీలో పోటీ చేయకుండా నిషేధం విధించిన మైన్ రాష్ట్రం !




**పోర్ట్‌లాండ్ (అమెరికా), డిసెంబర్ 29:** రెండోసారి అమెరికా అధినేతగా ఎన్నికయ్యేందుకు బరిలోకి దిగిన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్‌కు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. దేశాధ్యక్షుడి పదవికి ఆయన అనర్హుడని ఇటీవల కొలరాడో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రాష్ట్రం ఆయనపై వేటు వేసింది. ఈసారి మైన్ ప్రైమరీ బ్యాలెట్ పోరు నుంచి ట్రంప్ పేరును తొలగిస్తున్నట్లు ఆ రాష్ట్ర సెక్రటరీ తాజాగా వెల్లడించారు. కొలరాడో తీర్పుపై రిపబ్లికన్ పార్టీ అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించిన వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. కొలరాడో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మైన్ రాష్ట్రంలో ట్రంప్ అభ్యర్థిత్వాన్ని కొందరు సవాల్ చేశారు. వారి అప్పీళ్లను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర సెక్రటరీ షెన్నా బెల్లోస్ ట్రంప్ పేరును ప్రైమరీ బ్యాలెట్ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈ ఉత్తర్వులపై ట్రంప్ కోర్టుకెళ్లేందుకు అవకాశం కల్పించారు. అప్పటిదాకా ఆదేశాల అమలును నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీంతో బెల్లోస్ నిర్ణయాన్ని రిపబ్లికన్ పార్టీ మైన్ రాష్ట్ర కోర్టుల్లో సవాల్ చేయనుంది. కాగా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి పేరును ఓ ఎన్నికల అధికారి ఇలా బ్యాలెట్ నుంచి తొలగించడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. 2020 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోయినప్పుడు బైడెన్‌ను అడ్డుకోవడానికి 2021 జనవరి 6న రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు యూఎస్ క్యాపిటల్ భవనంపై దాడికి దిగారు. వారిని ట్రంప్ సమర్థించారని, హింసను ప్రేరేపించన్న అభియోగాలపై ఇటీవల కొలరాడో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. దేశాధ్యక్ష పదవికి ఆయన అనర్హుడని తేల్చింది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని నిర్ణయించే ప్రక్రియలో భాగంగా నిర్వహించే కొలరాడో రాష్ట్ర ప్రైమరీ బ్యాలెట్ పోరులో ఆయన పేరును చేర్చరాదని స్పష్టం చేసింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆ రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. 2020 నాటి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కొలరాడోలో ఓడిపోయారు. ఆ రాష్ట్ర ఓట్లు ఈసారి ట్రంప్‌కు అంతగా అక్కర్లేకపోయినా ఆయన గెలిచి తీరాల్సిన రాష్ట్రాల్లో కూడా కోర్టులు, ఎన్నికల అధికారులు ఆ తీర్పును పాటిస్తే, ఆయన పోటీకి పూర్తిగా దూరమవుతారు. కొలరాడో తీర్పు నేపథ్యంలోనే ఇప్పుడు మైన్ రాష్ట్రంలో ఆయనపై వేటు పడింది. దీంతో ఈ అనర్హత విషయంలో అమెరికా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పుపై ట్రంప్ భవితవ్యం ఆధారపడి ఉంది.

# పిఎస్‌ఎల్‌వి నంబర్ 60

## 30 ఏళ్లలో ఇస్రోకి కీర్తిప్రతిష్టలు తెచ్చిన రాకెట్

### జనవరి 1న ఎక్స్‌పో శాట్ ఉపగ్రహ ప్రయోగం పిఎస్‌ఎల్‌వితోనే



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా ఉన్న 60వ పిఎస్‌ఎల్‌వి రాకెట్

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 29 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాలలో భారత శాస్త్రవేత్తలకు ఎంతో కీర్తి ప్రతిష్టలు తెచ్చింది పిఎస్‌ఎల్‌వి రాకెట్లే. అసలు రాకెట్ ప్రయోగం అంటేనే పిఎస్‌ఎల్‌వి పేరే గుర్తుకొస్తుంది. 1993 సెప్టెంబర్‌లో మొదలైన పిఎస్‌ఎల్‌వి సిరీస్ వచ్చే జనవరి 1కి 60 రాకెట్ల ప్రయోగాన్ని పూర్తి చేసుకోనుంది. ఇందులో కేవలం మూడు మాత్రమే అపజయం పొందడం విశేషం. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎస్‌ఎల్‌వి, ఎఎస్‌ఎల్‌వి రాకెట్ల ద్వారా అతి తేలికైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెడుతున్న సమయాన బరువైన ఉపగ్ర హాలను కూడా మన రాకెట్ల ద్వారా నింగికి చేర్చాలని ప్రయత్నించారు. అందులో భాగమే పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఈ రాకెట్ నాలుగు దశలతో నిర్మాణం జరుపుకొని అతి వేగంగా అంతరిక్షం వైపు దూసుకెళ్లే సామర్థ్యం కలిగి ఉంది. ఈ తరహా రాకెట్లను ఇస్రో శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు డిజైన్లు మార్చుకుంటూ తమ విజయ అశ్వంగా మలుచుకున్నారు. రాకెట్ మొదటి దశను అంటిపెట్టుకొని ఉన్న స్ట్రాపాన్ల సంఖ్యను మార్చుకుంటూ తేలికైన ఉపగ్రహాలను ప్రయోగించడానికి స్ట్రాపాన్లు లేకుండానే తయారు చేస్తున్నారు. తేలికైన ఉపగ్రహాలను ప్రయోగించ డానికి అసలు స్ట్రాపాన్లు లేకుండా కూడా పిఎస్ ఎల్‌విలు రూపొందించారు. మొత్తంమీద జనవరి 1న ప్రయోగిస్తున్న పిఎస్‌ఎల్‌వి సి-58 ఈ తరహా రాకెట్లలో 60వది.

**60 నంబరు ఎలా అంటే:** ప్రారంభంలో పిఎస్ఎల్‌వి రాకెట్లను అభివృద్ధి చేస్తూ డెవలప్‌మెంటల్ రాకెట్లుగా రూపొందించారు. ఈ విధంగా పిఎస్‌ఎల్‌వి డి1, డి2, డి3 పేరుతో మూడు రాకెట్లు రూపొందించి ప్రయోగించారు. అనంతరం ఈ సిరీస్ పిఎస్‌ఎల్‌వి సిగా మొదలైంది. అప్పటి నుంచి సి సిరీస్‌లో ఇప్పటిదాకా 58 రాకెట్లు తయారయ్యాయి. అయితే మధ్యలో పిఎస్‌ఎల్‌వి సి-13 పేరుతో రాకెట్‌ను మాత్రం నిర్మించలేదు. ఈ కారణంగా డి తరహా మూడు, సి తరహా 57 కలిపి ప్రస్తుతం పిఎస్‌ఎల్‌వి రాకెట్ నంబర్ 60గా నిలిచింది. ఇదిలావుంటే పిఎస్‌ఎల్‌వి రాకెట్ల ద్వారానే భారత శాస్త్రవేత్తలకు వరుస అంతరిక్ష విజయాలు సాధ్యమయ్యాయి. ఒక ఉపగ్రహం మాత్రమే కాకుండా ఉపగ్రహాలను పెంచుకుంటూ పోవడం పిఎస్ఎల్‌విలతోనే సాధ్యమైంది. ఒక దశలో ఏకంగా పిఎస్‌ఎల్‌వి రాకెట్ ద్వారా 104 ఉపగ్రహాలను ప్రయోగించగలిగారు. కీలకమైన చంద్రయాన్-1, ఆదిత్య ఎల్1తో పాటు మరెన్నో కమర్షియల్ ఉపగ్రహాలను పిఎస్‌ఎల్‌విల ద్వారా ప్రయోగించి భారత్ వాణిజ్య లాభాలను ఆర్జించింది. ఎన్నో చిన్న దేశాల అంతరిక్ష పరిశోధన సంస్థలు వారు రూపొందించిన ఉపగ్రహాలను మన పిఎస్‌ఎల్‌విల ద్వారా ప్రయోగించడానికి ఉత్సాహం చూపుతున్నారు.

**నేడు ఎంఆర్ఆర్, రేపటి నుంచి కౌంట్‌డౌన్:** శ్రీహరికోటలో ప్రస్తుతం పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఈ రాకెట్ ద్వారా భారతదేశ ఖగోళ అధ్యయనం కోసం శాస్త్రవేత్తలు రూపొందించిన ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. 44.4 మీటర్ల ఎత్తు, 260 టన్నుల బరువు కలిగి, నాలుగు దశలతో నిర్మించిన పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై నింగికి ఎగరడానికి సిద్ధంగా ఉంది. ఇందుకు సంబంధించి శనివారం షార్‌లో ఎంఆర్ఆర్, ఎల్ఎబి సమావేశాలు నిర్వహిస్తారు.



షార్‌లోని మొదటి ప్రయోగ వేదికపై పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్

ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంట్‌డౌన్ మొదలుపెడతారు. సోమవారం ఉదయం 9.10 గంటలకు రాకెట్‌ను ప్రయోగిస్తారు. ఈ ప్రయోగం అనంతరం అంతరిక్షంలోని రెండు ఆర్బిట్‌లలో ప్రయోగాలు జరుగుతాయి. మొదటి ఆర్బిట్‌లో ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టిన రాకెట్ ఆ తర్వాత రెండవ ఆర్బిట్‌లో పిఎస్‌ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-3 అనే పరికరాన్ని ప్రవేశపెడుతుంది. ఈ తరహా ప్రయోగం ఇంతకుముందు కూడా ఇస్రో చేపట్టి ఉంది.

# ఐక్యరాజ్యసమితి బృందం కాన్వాయ్‌పై ఇజ్రాయెల్ ఆర్మీ కాల్పులు




**గాజా, డిసెంబర్ 29:** యుద్ధంలో సర్వస్వం కోల్పోయిన పాలస్తీనా శరణార్థులకు సాయం చేసేందుకు వెళ్లిన ఐక్యరాజ్యసమితి బృందానికి చెందిన కాన్వాయ్‌పై ఇజ్రాయెల్ సైన్యం కాల్పులు జరిపింది. కాన్వాయ్ గాజా వెళ్లి తిరిగి వస్తుండగా ఈ కాల్పులు జరిగాయి. అయితే ఈ కాల్పుల్లో ఎవరూ మృతి చెందలేదని యుఎన్ అధికారులు తెలిపారు. ఉత్తర గాజాలో సహాయక చర్యల కోసం వెళ్లి వస్తున్న సమయంలో మా కాన్వాయ్‌పై ఇజ్రాయెల్ సైన్యం కాల్పులు జరిపింది. సైన్యం చెప్పిన రూట్లోనే మేం ప్రయాణిస్తున్నాం. ఈ కాల్పుల్లో మా సిబ్బంది ఎవరూ గాయపడలేదు. అయితే ఒక వాహనం మాత్రం డ్యామేజ్ అయింది అని యుఎన్ బృందం డైరెక్టర్ ఎక్స్‌లో తెలిపారు. గాజా ప్రజలకు వారికి సాయం చేయాలనుకున్న వారికి అసాధ్యమైన పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయని యుఎన్ హ్యూమానిటేరియన్ చీఫ్ మార్టిన్ గ్రిఫిత్‌ఎక్స్‌లో తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యేడాది అక్టోబర్ 7న పాలస్తీనాకు చెందిన హమాస్ ఉగ్రవాద సంస్థ ఇజ్రాయెల్‌పై మెరుపు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడులు జరిగినప్పటి నుంచి గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా గాజాలోని కొంత భాగాన్ని కూడా ఇజ్రాయెల్ సైన్యం తన ఆధీనంలోకి తీసుకుంది.



# వీధిరౌడీల్లా కొట్టుకున్న కౌన్సిలర్లు


**లక్నో, డిసెంబరు 29:** ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులు తమ హోదాను మరిచిపోతున్నారు. ప్రజాసమస్యలను విస్మరించి వీధిరౌడీల తరహాలో కొట్టుకున్నారు. ఏకంగా మున్సిపల్ కౌన్సిల్ హాలులో బల్లలు ఎక్కి మరీ తన్నుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి పురపాలక సంఘం సమావేశంలో చోటుచేసుకుంది. ఈ దృశ్యాలను రాష్ట్రమాజీ మంత్రి ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ సోషల్‌మీడియాలోపోస్టుచేసి బిజెపిపై విమర్శలు గుప్పించారు. ఈ ఘటన స్థానిక సంస్థల దుస్థితిని తెలతియజేస్తోందని చెప్పారు.ఎలాంటి అభివృద్ధి లేనపుడు సమీక్షా సమావేశంలో ఇంకేం జరుగుతుంది. అందుకే షామ్లికౌన్సిలర్లమధ్య ఘర్షణ జరిగింది. ప్రతి ఒకనకరూ సొంతంగాభద్రతనేర్పాటుచేసుకున్న తర్వాత సమీక్షా సమావేశాలకు వెళ్లాలి. ఇదిబిజెపి పాలనలో మనంనేర్చుకోవాల్సిన పాఠం అని అఖిలేష్ మండిపడ్డారు. షామ్లిలో నాలుగుకోట్ల విలువైన అభివృద్ధి పనులగురించి చర్చించేందుకు కౌన్సిలర్లు ఈసమావేశానికి వచ్చినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఈ ఘర్షణ సమయంలో మున్సిపల్‌ఛైర్మన్ అరవింద్ సాంగల్, స్థానిక ఎమ్మెల్యే ప్రసన్న చౌదరిలు అక్కడే ఉండటం గమనార్హం. చివరకు సభ్యులందరికీ సర్దిచెప్పి శాంతపరిచేందుకు వీరిద్దరూ కూడా తలలు పట్టుకున్నారు.

# పెట్టుబడుల్లో గుజరాత్‌ను దాటేసిన ఉత్తరప్రదేశ్!




**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు రోజురోజుకూ పెరుగుతుండటం భారత్‌లో పెట్టుబడులకు అవకాశాలు పెరుగుతున్నాయని స్పష్టం అవుతోంది. కేవలం స్టాక్ మార్కెట్లలోనే కాకుండా రాష్ట్రాల్లో పెట్టుబడులకుకూడా ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తలు పెట్టుబడులకు ముందుకువస్తున్నారు. దేశంలోని బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు రికార్డుస్థాయిలో పెట్టుబడులు అందుకున్నాయి. స్టాక్ మార్కెట్లలో ఉన్న బూమ్‌కు తోడు ఈరాష్ట్రాలకు పెట్టుబడులు రావడం కూడా దేశం అభివృద్ధిచెందుతున్నదనడానికి నిదర్శనంగా చెపుతున్నారు. వాస్తవానికి స్టాక్ ఎక్స్ఛేంజిల్లో 8 కోట్లమందికిపైగా ఇన్వెస్టర్లు నమోదుచేసుకున్నారు. ఏటికేడాది పెరుగుతున్న ఈ సంఖ్య గత ఏడాదితోపోలిస్తే ఈ ఏడాది 22.4శాతం పెరిగినట్లు తేలింది. అలాగే రాష్ట్రాల్లో పెట్టుబడులకుసైతం ఇన్వెస్టర్లు ముందుకువస్తున్నారు. అతితక్కువ పెట్టుబడులు వచ్చే రాష్ట్రంగా పేర్కొనే బీహార్‌లో ఈ ఏడాది పెట్టుబడుల్లో 36.6శాతంపెరిగాయి. రాష్ట్రంలోని ఆర్థిక మార్కెట్లలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 36.6శాతం పెరిగినట్లు తేలింది. అలాగే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా భారీ ఎత్తున పెట్టుబడులకు ముందుకువస్తున్నారు. యుపిలో 33.8శాతం, మధ్యప్రదేశ్‌లో 28.9శాతం చొప్పున ఇన్వెస్టర్లు ఎరిగినట్లు గణాంకాలు చెపుతున్నాయి. దేశ ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబయిలోను మహారాష్ట్రలో కూడా పెట్టబడులు పెరుగుతున్నాయి. అయితే ఈ మూడు రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉనానయి. 16,.9శాతం మాత్రమే ఉన్నారు. ఈనెల 25వ తేదీనాటికి 1.48 కోట్లమంది రిజిస్టరు అయిన ఇన్వెస్టర్లు ఉన్నట్లు తేలింది. ఉత్తరప్రదేశ్ ఈసారి గుజరాత్‌ను అధిగమించింది. రాష్ట్రాలవారీగాచూస్తే పెరిగిన ఇన్వెస్టర్లపరంగా రెరండోస్థానంలో నిలిచింది. డిసెంబరు 25నాటిక ఇయుపిలో 89.5 లక్షలమంది ఇన్వెస్టర్లు ఉంటే గుజరాత్‌లో కేవలం 76.5 లక్షలమంది మాత్రమే ఉన్నారు. భారత్‌లో మొత్తంగా 8.49 కోట్లమబంది ఇన్వెస్టర్లు ఉన్నట్లు తేలింది. గత ఏడాదితోపోలిస్తే 22.4శాతం మందిపెరిగారు. అంతేకాకుండా టాప్ మెట్రోనగరాలకు బయటనే ఎక్కువ ఇన్వెస్టర్లు నమోదవుతున్నారు. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులపై యూట్యూబ్ వంటి వాటిలో అవగాహన పెంచుతుండటంతో ఇన్వెస్టర్లుకూడా పెరుగుతున్నారు. 2023లో దేశంలోని స్టాక్ మార్కెట్ మూలధన విలువలు నాలుగు లక్షలకోట్ల డాలర్లుగా ఉన్నాయి. అమెరికా, చైనా, జపాన్ తర్వాత భారత్‌లోనే అత్యధిక టర్నోవర్ నడుస్తున్నట్లు తెలుస్తోంది.

# హఫీజ్ సయీద్‌ను అప్పగించాలని పాక్‌కు భారత్ లేఖ



**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ముంబయి ఉగ్రదాడుల మాస్టర్‌మైండ్ హఫీజ్ సయీద్‌ను తమకు అప్పగించాలని భారత్ పాకిస్థాన్‌కు విజ్ఞప్తిచేసింది. 71 ఏళ్ల హఫీజ్ సయీద్‌కు పాకిస్థాన్‌కోర్టు 33 ఏళ్ల జైలుశిక్షను కూడా విధించింది. 2022 ఏప్రిల్‌లో ఉగ్రవాదానికినిధులు అందచేసారన్న ఆరోపణలపై పాకిస్థాన్ కౌంటర్ టెర్రరిజం శాఖ ఆయనపై కేసులు నమోదుచేసింది. అయితే శిక్షణు తప్పించుకుంటూనే ఉన్నాడు. ప్రత్యేకించి 26/11 కేసులో ఇప్పటికీ ఆతడికి శిక్షపడలేదు. అంతకాకుండా అంతకుమించిన అనేక కేసుల్లో ఆయనకు శిక్షపడింది. 2020లో కూడా ఉగ్రవాదులకు నిధులు సాయంచేస్తున్నారన్న ఆరోపణలపై 15 ఏళ్లపాటు జైలుశిక్ష విధించారు. కొంతకాలం జైలులోను, కొంతకాలం డిటెన్షన్, మరికొంతకాలం గృహనిర్బంధం ఇలా కొనసాగించాడే కానీ జైలులో శిక్షను అనుభవించలేదు. అయితే పాకిస్థాన్ దేశం మొత్తం ఆయన స్వేచ్ఛగా విహరిస్తూ భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి పౌరులను రెచ్చగొడుతూ ప్రసంగాలుచేసాడు. 26/11 దాడులను సమర్థించిన ఒక రాజకీయ కూటమి హఫీద్‌సయీద్ కుమారుడు ఎన్నికల్లో పోటీచేస్తున్నట్లు ప్రకటించడంతో ఇపుడు హఫీజ్ ఉనికి బయటపడింది. సయీద్‌కుమారుడు హఫీజ్ తల్హా సయీద్ ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు ప్రకటించినట్లు తెలిసిందే. లష్కరేతాయిబాలో నంబర్ టూ హోదాలోన్న హఫీజ్ తల్హా తన తండ్రి తర్వాత సంస్థను అన్నీ తానై చూసుకుంటున్నాడు.గత ఏడాది హోం మంత్రిత్వశాఖ అతడిని కూడా చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధకచట్టం కింద నిషేధిత ఉగ్రవాదిగా ప్రకటించింది.

# తాళం వేసిఉన్న ఇంట్లో ఐదు అస్థిపంజరాలు లభ్యం

**బెంగళూరు, డిసెంబరు 29:** అది ఒక పాడుబడిన ఇల్లు. గతంలో అందులో నివసించే కుటుంబం కొన్నే ళ్లుగా కనిపించకుండా పోయింది. ఆ ఇంటికి కూడా తాళం వేసి ఉండేది. అయితే ఆ ఇంట్లో ప్రస్తుతం 5 అస్థిపంజరాలు బయటపడ్డాయి. ఆ ఇంటి విషయంలో అనుమానాస్పదంగా ఉన్న స్థానికులు చివరికి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వచ్చి తనిఖీలు చేసి షాక్ అయ్యారు. ఐదుగురి అస్థిపంజరాలకు సంబంధించిన అవశేషాలు కనిపించాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాలో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. చిత్రదుర్గ జిల్లాలోని పాత బెంగళూరు రోడ్డులో ఉన్న ఓ పాడుబడిన ఇంట్లో గురువారం రాత్రి ఆ అస్థిపంజరాలను గుర్తించిన పోలీసులు ..ఆ తర్వాత ఆ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. తర్వాత ఫోరెన్సిక్ నిపుణులు కూడా ఘటనా స్థలానికి చేరుకుని ఆ అస్థిపంజరాల అవశేషాల నుంచి నమూనాలను సేకరించారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని స్థానికులు తెలిపారు. ఆ ఇంట్లో 80 యేళ్ల జగన్నాథరెడ్డి, ఆయన భార్య 70 యేళ్ల ప్రేమ ఉండేవారని పేర్కొన్నారు. వారి కుమార్తె త్రివేణి, ఇద్దరు కుమారులు కృష్ణారెడ్డి, నరేంద్రరెడ్డి కూడా తాజాగా అస్థిపంజరాల రూపంలో కనిపించారు. అయితే జగన్నాథరెడ్డి ఇంజినీర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారని.. ఆయన పెద్ద కుమారుడు మంజునాథరెడ్డి కొన్నేళ్లక్రితం మరణించినట్లు స్థానికులు వెల్లడించారు. అయితే జగన్నాథరెడ్డి కుటుంబం ఎవరితో కలవకుండా ఒంటరిగానే ఉండేదని ఇరుగుపొరుగు వారు తెలిపారు. ఆ ఐదుగురి కుటుంబం చివరిసారిగా 2019 జులైలో కనిపించారని పేర్కొన్నారు.

ఆ తర్వాత ఆ ఇంటికి తాళం వేసి ఉండేదని చెప్పారు. గత నాలుగేళ్లుగా ఆ ఇల్లు తాళం వేసి ఉందని వివరించారు. మొదట్లో ఆ ఇంటి నుంచి దుర్వాసన వస్తే ఏదో ఎలుక చనిపోయిందని భావించినట్లు చెప్పారు. అయితే ఇటీవల ఆ ఇల్లు కాస్త అనుమానాస్ప దంగా అనిపించడంతో చివరికి పోలీసులకు ఫిర్యాదుతో ఆ ఇంట్లో తనిఖీలు చేపట్టగా.. 5 అస్థిపంజరాల అవశేషాలు కనిపించాయి. ఈ విషయమై పోలీసులు విచారణ ప్రారంభించారు. అయితే జగన్నాథరెడ్డి కుంటుంబం ఇలా అను మానాస్పదంగా మృతి చెంది.. ఇంత దారుణంగా కనిపించడంతో ఆయన బంధువు పవన్‌కుమార్ వారి మరణాలపై అనుమానాలు వ్యక్తం చేశారు.

# దుర్గమ్మకు బంగారు డైమండ్స్ నత్తు



## - అమ్మను దర్శించిన ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి
## - పాత శివాలయం హుండీలు లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 29, ప్రభాతవార్త** : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మ వారికి కారాబీన్ వాస్, విక్టోరియా, ఆస్ట్రేలియాకు చెందిన జి.వాసుదేవరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి అలంకారం నిమిత్తం 7.1 గ్రాముల బరువు గల బంగారు డైమండ్స్ నత్తు-1ని ఆలయ అధికారులకు విరాళముగా అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, అధికారులు ప్రసాదములు, అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం అందచేశారు. అలాగే ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకమునకు విజయవాడ బృందావనం కాలనీకి చెందిన దరిసి రవి, లీలావతి'లు ఆలయాధికారులకు రూ.1,00,000/-లు మరియు గుడివాడకు చెందిన ఎస్ దీపిక కుటుంబ సభ్యులతో కలసి రూ.1,02,458/-లు విరాళమును అందచేయగా, దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అధికారులు ప్రసాదములు, అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం అందచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి శ్రీ స్వామి అమ్మవార్ల



దర్శనార్థమై రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, పాలక మండలి సభ్యులు, ఆలయాధికారులు ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. విజయవాడ వన్‌టౌన్ ఇంద్రకీలాద్రి దిగువన కొలువైయున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం హుండీలు శుక్రవారం ఎండోమెంట్ శాఖ విజయవాడ వారు నియమించిన పర్యవేక్షణాధికారి కె.వెంకట అనురాధ, తనిఖీ అధికారి విజయవాడ వారి పర్యవేక్షణలో సిబ్బంది, అర్చకులు, దేవాలయ చైర్మన్ బొమ్ము మధు, నాగోతి గురు రామ్ ప్రసాద్, నాగోతి విజయనిర్మల, ఏనుగుల దుర్గాభవానీ, రాంపిళ్ల వాసు, వేలాడి శాంతి, భక్తులు, శ్రీ దుర్గ శివసాయి సేవ సంఘం, కెనరా బ్యాంకు అధికారులు మరియు స్థానిక పెద్దల సమక్షములో ఉదయం 10 గంటలకు 35 హుండీలు లెక్కించగా 172రోజుల కాలము అనగా ఈ సంవత్సరం జులై 12 నుండి డిసెంబర్ 29 వరకు రూ.6,98,099/-లు ఆదాయం సమకూరినది. వెండి, బంగారము ఏమియునూ వచ్చియుండలేదని ఆలయ ఈవో తెలిపారు.

# రాష్ట్రంమీదుగా తిరిగే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

## - నేడు ప్రధాని మోడీచే ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 29 ప్రభాతవార్త** సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే చార్జీలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా టౌన్ నుంచి బెంగళూరుల మధ్య తిరిగే అమృత్ భారత్ సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 30న శనివారం ఉదయం 11:00 గంటలకు మాల్డాటౌన్ నుంచి బయల్దేరే ప్రారంభోత్సవ ప్రత్యేక రైలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తుని, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంటల మీదుగా బెంగుళూరుకు జనవరి 01న రాత్రి 8:00 గంటలకు చేరుకుంటుంది. ప్రారంభోత్సవ ప్రత్యేక రైలుకు ఖరగ్‌పూర్, విజయవాడ పట్టణాల్లో సాయంత్రం 7:00 గంటల నుంచి ఉదయం 7:00 గంటల వరకు ప్రజల సందర్శనార్థం పన్నెండు గంటలపాటు నిలుపుతున్నట్లు తెలిపారు. మాల్డా టౌన్-బెంగుళూరు-మాల్డా టౌన్‌ల మధ్య తిరిగే అమృత్ భారత వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌రైలు రెగ్యులర్ సర్వీసులను జనవరి 07 నుంచి, మాల్డా టౌన్ నుంచి జనవరి 09 తేదీల నుంచి నడుపుతున్నామన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు టిడిపిని అధికారంలోకి తీసుకొస్తాయి

## - మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో** బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లప్రక్రియ వేగవంతం చేయాలని, ఈ పథకాలే ఎన్నికల్లో మనకు విజయాలు చేకూరుస్తాయని మాజీ మంత్రి పరిటాల సీునత పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో అనంతపురం రూరల్ మండల తెదేపా నాయకులతో సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో రాప్తాడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచాలన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించినప్పటి నుంచి గత వారం వరకు సుమారు 50 శాతం జరిగిందని, గత వారం నుంచి నెమ్మదించిందన్నారు. ఇప్పటి నుంచి నాయకులు ఇంకను రిజిస్టర్ చేయకుండా మిగిలి పోయిన ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టోలో పథకాలను వివరించి, ప్రతి ఇంట్లో రిజిస్ట్రేషన్లు చేయించాలని ఆదేశించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆమె సూచించారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలు మనకు అస్త్రం లాంటివని, దీనిని మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఎక్కడ ప్రజల్ని కదిలించినా ఈ పథకాలు గురించి చెబుతున్నారని, అలాంటప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించడం చాలా సులువుగా మారిందన్నారు. ముఖ్యంగా మహిళలు, రైతులు, నిరుద్యోగులు మన పథకాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఆయా వర్గాల ద్వారా రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. ఎన్నికలు ఇక ఎన్నో రోజులు లేవని, నాయకులు దీనిని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఇప్పటికే తాను కాలనీలు, గ్రామాలలో పర్యటించానని పథకాలపై మంచి స్పందన వచ్చిందన్నారు.

# ఎమ్మెల్యేలను మార్చడం ఎన్నికల ప్రక్రియలో ఒక భాగమే

## మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం, డిసెంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు చంద్రగిరి నుంచి మారి కుప్పం నుంచి ఎందుకు పోటీ చేస్తున్నాడని, ఇక్కడి నుంచి అక్కడికి ఎందుకు మారాడని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తలను, తాజా ఎమ్మెల్యేలను మరో నియోజకవర్గానికి మార్చడంపై టీడీపీ చేస్తున్న వ్యాఖ్యలపై బొత్స తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఇదొక భాగమన్నారు. 175/175 లో భాగంగానే సమన్వయకర్తలు, కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల మారు ్ప జరుగుతోందన్నారు. ఈ టార్గెట్‌లో ఫిక్స్ అవడం లేదు కాబట్టే తమ నాయకుడు జగన్ ఆ యా నియోజకవర్గాల్లో మార్పునకు శ్రీకారం చుట్టారని బొత్స స్పష్టం చేశారు. 2014లో పోటీ చేసిన అభ్యర్థులను 2019లో చంద్రబాబు మార్చలేదా అని ఆయన ప్రశ్నించారు. లోకేష్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వైసీపీలో ఎవరు ఓడిపోతారో, ఎవరు గెలుస్తారో ఆయన్నే ఓ లిస్ట్ ఇవ్వమనండంటూ ఆక్షేపించారు. లోకేష్ మంగళగిరిలో గెలిచాడా అని, గెలుస్తాడా అని కామెంట్ చేస్తూ అసలు ఆయన ధీమా ఏంటని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే దశల వారీగా మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పామని, అందులో భాగంగానే బెల్టు షాపులు లేకుండా చేశామని ఆయన చెప్పుకొచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్ మద్య నిషేధం అమలు చేస్తే మళ్ళీ చంద్రబాబు ఎందుకు పెట్టాడని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా అప్పులు తెచ్చి స్నోలు, పౌడర్లు,దోపిడీకి వాడాడని ఆరోపించారు. కానీ వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులు ప్రజా సంక్షేమానికి వెచ్చించిందని, కాబట్టే దేశంలో ఏపీ జీడీపీ రేటు పెరిగిందని మంత్రి బొత్స అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే వెయ్యి రూపాయలు పెంచుతామని అంగన్వాడీలకు చెప్పామని, ఆ మేరకు పెంచామని ఆయనన్నారు. అయితే, ఇది ఎక్కువా, తక్కువా అని తాను అనబోనని, కానీ తెలంగాణా పెంచినప్పుడల్లా ఏపీలో కూడా పెంచుతామని తామెక్కడా చెప్పలేదని బొత్స వ్యాఖ్యానించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కొంచెం సమయం కావాలని మాత్రమే తాము అడుగుతున్నామని చెప్పారు. ట్యాబ్‌ల కొనుగోళ్ళలో 2,500 కోట్ల అవినీతి జరిగిందని సీపీఎం చేసిన ఆరోపణలను ఆయన తప్పుబట్టారు. గత రెండేళ్ళలో ట్యాబ్‌ల కొనుగోళ్ళకు వెచ్చించిందే సుమారు 14 వందల కోట్లయితే 2,500 కోట్ల అవినీతి ఎలా జరుగు తుందని ఆయన ప్రశ్నిస్తూ సీపీఎం నాయకుల కామెంట్లను నాన్సెన్స్‌గా అభివర్ణించారు. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# సాగులో 'ప్లాంట్ డాక్టర్స్' అమలు



## రాయితీలపై రైతులకు కిసాన్ డ్రోన్‌లు : సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు29, ప్రభాత వార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను అమలులో అధికారులు కార్యదక్షతతో పని చేయాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. వ్యవసాయరంగం,మార్కెటింగ్ వ్యవస్థపై ఆయన ఉన్నత స్థాయి అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారుజ. నుంచి అమలు కచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు విధానం పారదర్శకంగా ఉండాలన్నారు.భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులు వాడాలి?, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు.దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు.దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు.భూసారాన్ని పరిరక్షించేందుకుఉ అవకాశం ఏర్పడుతుందన్నారు.ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం.జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డిఅన్నారు. రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు,దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలుక్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే.వారిని తొలగించడమే కాదు.. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి.రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు. డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సిన పరికరాలపై హేతుబద్ధత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి(ప్లాంట్ డాక్టర్) తరచు వెళ్ళాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు.భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు.ఈ పరికరాలను అన్ని ఆర్ బికెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు.దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. .పొగాకు రైతులకు నష్టం రాకుండా తగిన రీతిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు,పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్కెట్లో ప్రభుత్వ అధికారులు నిరంతరం జోక్యం చేసుకోవాలన్నారు.దీని వల్ల ధరలు పతనం కాకుండా రైతులకు మేలు జరుగుతుందన్నారు.బ్రోకెన్ రైస్‌ను ఇథనాల్ తయారీకి వినియోగిస్తామన్నారు.ఇఫ్కో ద్వారా ఒక ప్లాంటు, మహీంద్రా ద్వారా మరో ప్లాంటు ఇథనాల్ తయారీ కాబోతుందన్నారు.ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సాయిల్ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.దీని ద్వారా ఆధునీక పద్ధతుల్లో మట్టిపరీక్షలు జరిపించి.నేలకు అనుకూల పంటను సూచిస్తామన్నారు.రాష్ట్రంలో ధాన్యానికి ఎక్కడైన తగిన ధర రాకుంటే వెంటనే సీఎం యాప్ ద్వారా సమాచారాన్ని అందించాలన్నారురబీ తరుణం వస్తున్నందున రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు వ్యవసాయాధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఎరువులు విత్తనాలు అన్ని రకాలుగా రైతులకు కావాల్సినవన్ని సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక డ్రోన్ ఉంచేలా కార్యచరణ సిద్ధం చేయాలన్నారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు.పశువులకు ఆర్గానిక్ ఫీడ్ కూడా అందుబాటులో ఉండాలి. ఆర్గానిక్ మిల్క్‌పై మార్కెటింగ్‌పైన దృష్టిపెట్టండి. దీనివల్ల రైతులకు మంచి ఆదాయాలు లభిస్తాయి.అలాగే ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పైన కూడా దృష్టిపెట్టండిజిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.,విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు,వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్సందేహ ంగా చెబుతున్నామన్నారు.అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలిచివుంటుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికి ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు.పంటల బీమా చెల్లించడమనేది రైతులకు గుదిబండ మాదిరిగా మారకూడదనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ప్రభుత్వం రైతులకు అన్ని సమయాల్లోను అండగా ఉంటుందన్నారు.రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు,రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు,.రైతులకు పంట సాగు ప్రణాళిక,పండిన పంట కు గిట్టుబాటు ధర కల్పింపు,మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు.రైతులు తాము పండించిన పంటకు స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు,ప్రత్యమ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యమ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యమ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించినా రైతులకు మంచి ఆదాయం వచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సిఎం వైఎస్ జగన్ అన్నారు.

# జగన్ ప్రభుత్వ అసమర్థత వల్లే మున్నేటికి గండి

## - టిడిపి మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



మునేటి ప్రాజెక్టును పరిశీలిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి, జనసేన, సిపిఐ నాయకులు.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాల కారణంగానే అనర్థాలు జరుగుతున్నాయని, మునేటికి గండి పడటాన్కి రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతే కారణమని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని పోలంపల్లి మునేటి డ్యామ్‌కు పడిన గండిని టిడిపి, జనసేన, సిపిఐ నాయకులతో కలిసి రాజగోపాల్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునేటికి వరద రావటంతో తెలంగాణాలోని పొలాలు నీట మునిగిపోయినట్లు అధికారులకు రైతులు విన్నవించుకోవటంతో సంబంధిత రైతులకు ఈనెల 11 కల్లా నష్టపరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చిన పాలకులు ఇంత వరకు స్పందించలేదన్నారు. పంటపొలాలు మునిగిపోతున్నాయని రైతులు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన ఆయకట్టుకు గండి పెట్టటంతో వరదనీరు వృధాగా పోయిందన్నారు. గండి పెట్టటం వలన మునేటి ఆయకట్టు కింద సాగుచేసిన మిరప, వరి పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పాడిందని రైతులు ఆందోళన వ్యక్తంచేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెలంగాణా రైతులకు నష్టపరిహారం ఇవ్వడంతోపాటు మునేటి కింద సాగు అవుతున్న రైతులను వెంటనే ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామని రాజగోపాల్ హెచ్చరించారు. కాగా తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటనరసింహారావు, వడ్లమూడి రాంబాబు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణప్రసాద్, వేగినేటి గోపాలకృష్ణమూర్తి, యార్లగడ్డ విశ్వనాథం, చింతల సీతారామయ్య, తోట నాగమల్లేశ్వరరావు, కర్ల వెంకటనారాయణ, కె నాగేశ్వరరావు, గజ్జి కృష్ణమూర్తి, చిట్టూరి సుభాష్, కిలారు సూర్యనారాయణ, కె విశ్వనాధ్ ఆవుల రామారావు, అత్తులూరి అచ్యుతరావు, జనసేన నాయకులు బాడిశ మురళీకృష్ణ, రామిశెట్టి తిరుమలదేవి, మాణిక్యాలరావు, సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్, పొన్నం నరసింహారావు, చుండూరు సుబ్బారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 19న భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని జనవరి నెల19న ప్రారంభిస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు,ఆయన ఈ విషయాన్ని వెల్లడిస్తూ విజయవాడను అంబేద్కర్ విగ్రహం విశ్వనగరంగా మారుస్తుందన్నారు.సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా 125 అడుగుల ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు. ఇందుకు రూ.404 కోట్లు వ్యయం చేసామన్నారు.ఈ విగ్రహ ఆవిష్కరణ,ప్రాధాన్యతపై సచివాలయం స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి సచివాలయం పరిధిలో కుడా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారం చేయాలన్నారు. ప్రతి సచివాలయం నుంచి 5 మంది అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు.ప్రతి మండలం కేంద్రం నుంచి ప్రతే ్యక బస్సులను విగ్రహవిష్కరణకు ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు, సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా అంబేద్కర్ విగ్రహం నడుస్తుందన్నారు.అంబేద్కర్ స్మృతి వనంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ హాలు,పలు చారిత్రకంశాల ప్రదర్శన,విలువైన సాహిత్యంతో కూడిన గ్రంథాలయం ఉంటాయని తెలిపారు,ఇక దాదాపు నిర్మాణం పూర్తి



చేసుకున్న అంబేద్కర్ స్మృతివనంలోని ఆయన భారీ విగ్రహం విజయవాడ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది.

# రాప్తాడులో 30 వేలకు పైగా మెజార్టీతో గెలుస్తాం

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే ఎన్నికల్లో రాప్తాడు శాసనసభ స్థానం నుంచి పోటీ చేసి 30 వేల మెజార్టీతో నేను గెలుస్తాను. మా తాతల కాలం నుంచి ఈ నియోజకవర్గంలో ప్రజా సేవ చేస్తున్నాం.. ఇక్కడే పుట్టాను ఇక్కడే పోటీ చేస్తానని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నెరవేరని హామీలతో 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రజల్ని నమ్మించి నిలువునా మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. శుక్రవారం ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడులో ఆయా మండలాల పార్టీ కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. 2024 జనవరి 1 నుంచి 3 వేలకు పింఛన్ పెంచుతున్నాం. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోనూ పండుగల నిర్వహిద్దాం. ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. వైఎస్ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా 17 వేల ఇల్లు ఇచ్చాం. 1000 కోట్లు ఇంటి పట్టాలు, ఇళ్లకే ఖర్చు చేశాం. టిడిపి జెండాలు మోసిన వారికి కూడా ఇల్లు కట్టించాం. పథకాలు అందించాం. ఎక్కడా లేని విధంగా రాప్తాడు నియోజకవర్గాన్ని అహుడా పరిధిలోకి తీసుకొచ్చాం. పదవులు లేకున్నా రైతులు బాగుకోసం సొంత ఖర్చుతో ఉచిత బోర్లు వేశాం. ప్రకాష్‌రెడ్డి అనే వ్యక్తి జగనన్న పెట్టిన ప్రతినిధి అని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడానికి ప్రాణాలకు తెగించి క రోనా సమయంలో తిరిగా. ణండు కోట్లు ఖర్చుతో ఆక్సీజన్ సిలిండర్లు అందించా. నియోజకవర్గ



ప్రజలకు కాయగూరలు సరుకులు అందించాం. కరోనా సమయంలో సునీతకు ప్రజలు కనబడలేదు. నెల రోజుల్లో తగరకుంట రోడు ఉడ పూర్తి చేస్తాం. ఇంటింటికీ కొళాయిలో భాగంగా పిఏబిఆర్ నుంచి 36 కోట్లతో పనులు ప్రారంభిస్తాం. 21 కిలోమీటర్ల పైప్‌లైన్లు చేయిస్తున్నాం అని చెప్పారు. నిజాయితీగా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంటా, జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయి. రాప్తాడులో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం ఉండాలంటే వైఎస్ఆర్‌సిపి జెండా ఎగరాలి.

# ఆరోగ్యరంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ క్రియాశీలత, ప్రగతి అభినందనీయం

## కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ



**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్య రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ క్రియాశీలత,ప్రగతి అభినందనీయమని కేంద్ర ఆరోగ్యం,కుటుంబ సంక్షేమశాఖా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు.మారుమూల ప్రాంతంలో చిట్టచివరి వ్యక్తికి.పేదలందరికి నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు గౌరవ భారత ప్రధాన మంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ ఆరోగ్యరంగ అభివృద్ధికి సమ్మిళిత, సమగ్ర విధానం అనుసరిస్తోందన్నారు.ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక వసతుల మిషన్(పీఎం అభిమ్) కింద రూ.23,.75కోట్ల చొప్పున వ్యయంతో ఎన్టీఆర్, అనకాపల్లి జిల్లాలకు మంజూరైన క్రికికల్ కేర్‌బ్లాక్ శంకుస్థాపనతో పాటు, రూ.1.25 కోట్లు చొప్పున వ్యయంతో పశ్చిమగోదావరి, ప్రకాశం,విజయనగరం,గుంటూరు.కృ కృష్ణా,అన్నమయ్య,శ్రీకాకుళం జిల్లాల్లోన ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో ఏర్పాటు చేసిన ఏడు సమీకృత ప్రజారోగ్యలేబొరేటరీలు ప్రారంభోత్సవం,రూ.30కోట్లు ఏర్పాటయ్యే బయోసేఫ్టీ లెవెల్-3 లేబొరేటరికి శంకుస్థాపన కార్యక్రమం విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో జరిగింది. రాష్ట్ర వైద్య,ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మంత్రి విడదల రజని,విజయవాడ,అనాకపల్లి ఎంపీలు కేశినేని శ్రీనివాస్(నాని),డాక్టర్ బి.వెంకట సత్యవతి, విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఏ మల్లాది విష్ణు,నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి పి.అశోక్‌బాబు, రాష్ట్ర వైద్య,ఆరోగ్యం,కుటుం సంక్షేమ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, కమీషనర్ జె.నివాస్,ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ డి.మురళీధర్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్,ఢిల్లీరావు తదితరులతో కలిసి మంత్రి మాండవీయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.శిలా ఫలకాలను ఆవిష్కరించారు.ఏపీలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఆరోగ్య రంగంలో ఏపీకి పూరినత స్థాయిలో సహకరిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతోనే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఏపీ ప్రభుత్వం హెల్త్ సెక్టార్‌పై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమన్నారు. సీఎం జగన్‌కి, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనికి కేంద్రమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ప్రధాని మోదీ హెల్త్ సెక్టార్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. దేశవ్యాప్తంగా 1.70 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను నిర్మించాం. గత తొమ్మిదేళ్లలో 350 కి పైగా కొత్త మెడికల్ కళాశాలలను ప్రదాని మోదీ నిర్మించారు. గ్రామీణ స్థాయిలో హెల్త్ వెల్ నెస్ సెంటర్లని జిల్లా ఆసుపత్రులు, ఎయిమ్స్ లాంటి సంస్థలతో అనుసంధానం చేశాం. గ్రామీణ ప్రాంతవాసులకు స్పెషలిస్ట్ సేవలు టెలీ కన్సల్టేషన్ ద్వారా ఉచితంగా అందిస్తున్నాం. ప్రతీ రోజు 4 లక్షల వరకు టెలీ కన్సల్టేషన్ సేవలు అందిస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 5లక్షల వరకు ఉచితంగా చికిత్స అందిస్తున్నాం అని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులపై రైతుల్లో సందిగ్ధం

## రైతు భరోసాకు 'రైతుబంధు' లబ్ధిదారుల గందరగోళం

.హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త: తెలంగాణ సర్కార్ ప్రవేశపెట్టిన ప్రజా పాలనా దరఖాస్తు విషయంలో అన్నదాతల్లో సందిగ్ధం నెలకొంది. ఇప్పటి వరకూ రైతు బంధు లబ్ధిదారుల పథకంలో ఉన్న రైతులకు కొత్త ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసాకు అర్హత పొందే విషయంలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ప్రజా పాలన దరఖాస్తు ఫారం ప్రత్యేకించి తెల్ల రేషన కార్డులేని వారికి ఇప్పుడు రైతు భరోసా ప్రయోజనాలను నిలిపివేస్తారనే చర్చ రైతుల్లో విస్తృతంగా సాగుతోంది. ప్రభుత్వ కొత్త ఆదేశాల ప్రకారం ప్రజా పాలన దరఖాస్తుదారు లందరూ తాజాగా అప్‌డేట్ చేసిన ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు కాపీని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంది. ఇటువంటి వారు ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలలో ఐదు హామీలకు అర్హులు. ప్రతీ పథకానికి వేర్వేరుగా దరఖాస్తు చేసుకోనవసరం లేకుండా అన్నింటికీ అర్హత ఉన్నట్లయితే వాటన్నింటికీ కలిపి ఒకే దరఖాస్తును ప్రభుత్వం స్వీకరిస్తోంది. ఏ పథకానికి అర్హులైన వారు ఆ పథకానికి అవసరమైన వివరాలను మాత్రమే దరఖాస్తు ఫారంలో నింపాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారంతో పాటు, రేషన్ కార్డు, తాజాగా అప్‌డేట్ చేసిన ఆధార్, జిరాక్స్‌లు, దరఖాస్తుదారుని ఫోటో ఇవ్వాల్సి ఉంది. రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందా, అందుకు రేషన్ కార్డు సమర్పించాలా అనే సందేహాలు పలువురు రైతుల్లో వ్యక్తమవు తోంది. నిబంధనల ప్రకారం అయితే దరఖాస్తులో పేర్కొన్నట్లుగా రేషన్ కార్డు, ఆధార్ కార్డు కాపీలు సమర్పించాలి. కానీ రాష్ట్రంలోని పలువురు రైతులకు రేషన్ కార్డులు లేవు. దీనికి తగినట్లుగా ప్రస్తుతం ఉన్న సామాజిక భద్రతా పింఛన్‌ల లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని దరఖాస్తులో స్పష్టంగా పేర్కొనప్పటికీ, కొత్త రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం కోరుతున్న రైతు బంధు వంటి పథకాల ప్రస్తుత లబ్ధిదారులకు అలాంటి ఆదేశాలు లేవు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఐఆర్ఎస్, కస్టమ్స్, టాక్స్ శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్‌బాబు

# యువత మేల్కొనే సమయం ఇదే

## డ్రగ్స్ మహమ్మారిని అంతం చేద్దాం.. మాదకద్రవ్యాలపై మాట్లాడడం నేరం కాదు

## డ్రగ్స్ తీసుకోవడం నేరం : ఐఆర్ఎస్, కస్టమ్స్, టాక్స్ శాఖ డిప్యూటీ కమిషనర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** యువత మేల్కొనే సమయం ఇదేనని..డ్రగ్స్ మహమ్మారిని అంతం చేద్దామని.. మాదకద్రవ్యాలపై మాట్లాడడం నేరం కాదని డ్రగ్స్ తీసుకోవడం నేరమని ఐఆర్ఎస్, కస్టమ్స్, టాక్స్ శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు విపంచి ఆడిటోరియంలో డ్రగ్స్, ఎడిక్షన్ అనే అంశంపై శుక్రవారం సిద్దిపేట మెడికల్, నర్సింగ్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన అవగా హన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజాన్ని డ్రగ్స్ మహమ్మారి కబలిస్తుం దని ఆవేదన వ్యక్తం చేశారు.
యువత డ్రగ్స్ దాని వలన కలిగే దుష్ప్రభావాల పట్ల అవగాహన పెంచు కోవాలన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం నార్కో చట్టం దేశంలో అమలులో ఉందన్నారు. ఒకప్పుడు అరుణాచల్ ప్రదేశ్‌లో విచ్చలవిడిగా గంజాయి సాగు ఉండేదని ప్రజల్లో ఒక చైతన్యం, అవగాహన తీసుకరావడంతో గంజాయి సాగు కట్టడి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొకైన్, హేరాయిన్, గంజాయి లాంటి రకాల వలన యువత పెడత్రోవలో పడి తమ జీవితాల్ని అగమ్యగోచరంగా చేసుకుంటున్నారని వాపోయారు. పెయిన్ కిల్లర్స్ శరీరానికి ఉత్తేజం ఇస్తాయి కానీ భవిష్యత్‌లో ఇబ్బందులు చాలా ప్రమాదకరంగా ఉంటాయన్నారు.
మెదడుపై చాలా ప్రభావం ఉంటుందన్నారు. విద్యా సంస్థలకు చెందిన ల్యాబ్స్‌లో లభించే పొటాషియం పర్మాంగనెట్ కొకైన్ తయారీలో వినియోగం చేస్తారని దానిని కూడా డ్రగ్స్ జాబితాలోకి తేవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రిస్క్రిప్షన్స్ డ్రగ్స్ అనేవి మనిషిని అనారోగ్యం పాలు చేస్తాయని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయన్నారు. ఢిల్లీలో హేరాయిన్ కిలో ధర రూ.10 లక్షల వరకు ఉండగా అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 2 కోట్లు ఉండొచ్చనని మాదకద్రావ్యాలపై వివరించారు. సదస్సులో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# కోహెడ మార్కెట్‌ను దేశంలోనే బెస్ట్ మోడల్‌గా తీర్చిదిద్దాలి

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** కోహెడ మార్కెట్‌ను దేశంలోనే బెస్ట్ మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దాలని మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచించారు. సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కోహెడ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలన్నారు.
మొదటి దశలో మార్కెట్‌కు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే సోలార్ ఎనర్జీ ప్యానల్స్ ఏర్పాటు, వ్యర్థ పదార్థాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇక హ్యాండ్లూమ్స్‌పై జరిగిన సమావేశంలో కేంద్ర నిధులతో పాటు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదాయం పెంచుకునేలా కార్పొరేషన్లను బలోపేతం చేయాలని సూచించారు. గోల్కొండ షోరూంల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

# హైకోర్టులో ముందస్తుగా న్యూఇయర్ 2024 వేడుకలు

## హాజరైన సిజె, న్యాయమూర్తులు

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉన్నత న్యాయస్థానం ప్రాంగణంలో ముందస్తుగా న్యూ ఇయర్ 2024 వేడుకలు జరిగాయి. న్యాయస్థానం లాన్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన వేడుకల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో పాటు న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిజె అలోక్ అరాధే కేక్ కట్ చేశారు. నంబర్ టూ జడ్జి జస్టిస్ పి శ్యాంకోషీ 2024 క్యాలండర్‌ను చీఫ్ జస్టిస్ సమక్షంలో ఆవిష్కరించారు. హైకోర్టుకు ఈ ఏడాది 2023 చివరి పనిదినం కావడంతో రెండు రోజులు ముందే కొత్త సంవత్సరం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు అభినందకుమార్ షావిలీ, టి వినోద్‌కుమార్, కె లక్ష్మణ్, జి రాధారాణి, పి శ్రీసుధ, టి మాధవిదేవి, సూరేపల్లి నంద, ఎం గిరిజా ప్రియదర్శిని, సుజనా కలాసికం, విజయసేన్‌రెడ్డి, కె శరత్‌తో పాటు హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కళ్యాణ్ చెంగల్వ, కట్లా ప్రదీప్ రెడ్డి, పూర్ణశ్రీ వంగాల, శారదాకటకం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

# హైకోర్టును బుద్వేల్‌కు తరలించవద్దు

## నాలుగో గేటు వద్ద న్యాయవాదుల నిరసన

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** హైకోర్టు ప్రస్తుత భవనాన్ని రాజేంద్రనగర్ మండలంలోని బుద్వేల్‌కు తరలించాలన్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని అభ్యర్థిస్తూ న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రకటించారు. హైకోర్టు 4వ గేట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం అరగంట సేపు నిరసన వ్యక్తం చేశారు. గతంలోనే ఉన్నత న్యాయస్థానాన్ని తరలిం చడానికి ప్రయత్నాలు జరిగితే న్యాయవాదులు వ్యతిరేకించడంతో నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారని హైకోర్టు పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు. నగరంలో ఉన్న న్యాయవాదులతో పాటు రాష్ట్ర ప్రజలకు ఇప్పుడున్న కోర్టు భవనం అందుబాటులో ఉందని చెప్పారు. బార్ అసోసియేషన్ నేతలు, న్యాయవాదులను సంప్రదించిన తర్వాతనే అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని న్యాయవాది వేణుమాధవ్ కోరారు.

# కాంగ్రెస్, సిపిఐ మధ్య విభేదాలు లేవు

**సింగరేణి ఎన్నికలు కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు మాత్రమే**

**కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు**

**సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీపీఐ, కాంగ్రెస్ మధ్య ఎటువంటి విబేధాలు లేవని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పష్టం చేశారు. సింగరేణిలో జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ సంఘం గెలుపొందిందని.. అక్కడ ఐఎన్‌టీయూసీ సంఘం కూడా కార్మికుల తరపున గుర్తింపు సంఘంగా పోటీ చేసిందని గుర్తు చేశారు.
రెండు సంఘాలు కార్మికుల కోసం పోరాడుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో పాల్గొన్నాయన్నారు. అంత మాత్రానా కాంగ్రెస్, సీపీఐ పార్టీల మధ్య విబేధాలు ఉన్నాయనడం సరైంది కాదన్నారు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ సింగరేణి ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో ప్రలోభాలకు గురిచేసే సంప్ర దాయాన్ని తీసుకొచ్చిందని.. ఇది మంచి పద్ధతి కాదని నారాయణ అన్నారు.
కాంగ్రెస్, సీపీఐ ఇప్పటికీ కలిసే ఉన్నాయని.. రెండు పార్టీల మధ్య ఎటువంటి విభేదాలు లేవని అన్నారు.

# రూ.400 కోట్లతో టిఎస్ఆర్టీసికి 1,050 కొత్త బస్సులు



## నేడు అందుబాటులోకి 80 అధునాతన బస్సులు

## లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కొత్త బస్సులు కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. త్వరలో రూ.400 కోట్లతో అధునాతనమైన 1050 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేయనుంది. ముందుగా అత్యాధునిక హంగులతో కూడిన 80 బస్సులు శనివారం నుంచి వినియోగం లోకి రానున్నాయి. హైదరాబాద్‌లోని ఎన్టీయార్ మార్గ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి లాంఛనంగా ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఈ మేరకు టీఎస్ఆర్టీసీ ఎండీ విసి సజ్జనార్ మీడియాకు వివరాలను వెల్లడించారు. సంస్థ కొనుగోలు చేయాలనుకునే వాటిలో 400 ఎక్స్‌ప్రెస్, 512 పల్లె వెలుగు, 92 లహరి స్లీపర్ కమ్ సీటర్, 52 ఏసీ రాజధాని బస్సులు ఉన్నాయని తెలిపారు. వీటికి తోడు హైదరాబాద్ నగరంలో 540, తెలంగాణలోని ఇతర ప్రాంతాలలో 500 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విడతల వారీగా 2024 మార్చి నాటికి ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం స్కీంలో భాగంగా రద్దీ పెరగడంతో కొత్త బస్సులను వినియోగించుకోనున్నట్లు చెప్పారు. కాగా, శనివారం నుంచి అత్యాధునిక హంగులతో కూడిన 80 కొత్త బస్సులు అందుబాటులోకి రానున్నాయి. వాటిలో 30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని ఏసీ, 20 లహరి స్లీపర్ కమ్ సీటర్ బస్సులు ఉన్నాయి.

# దరఖాస్తులను అమ్మిన మీసేవ నిర్వాహకుడిపై కేసు

## వాటిని అమ్మితే కఠినచర్యలు.. ఉచితంగానే పంపిణీ

## జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రజాపాలన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనే కొనుగోలు చేయవద్దని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ ప్రజలకు సూచించారు. అలా తీసుకున్న డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. ఐదు గ్యారంటీలకు సంబంధించిన అభయహస్తం దరఖాస్తులకు ఎలాంటి కొరతలేదని, వాటిని ఉచితంగానే అందిస్తామన్నారు. ఎవరైనా ప్రజాపాలన దరఖాస్తులు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. పటాన్‌చెరులో రూ.20 చొప్పున ఒక్కో దరఖాస్తును అమ్మిన మీ సేవా నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు కమిషనర్ వివరించారు.

# కెబిసిలో రేవంత్‌పై ప్రశ్న

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిపై కెబిసిలో ప్రశ్న అడిగారు. తాజాగా సోని టీవి కోసం బాలివుడ్ సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ సంధానకర్తగా వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోడ్‌పతి కార్యక్రమం ద్వారా రేవంత్ పేరు ప్రపంచ మంతటా మారుమోగింది. ఏ రాష్ట్ర ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారని, కంటెస్టెంట్‌ను అమితాబ్‌బచ్చన్ ప్రశ్నించారు. దీనికి సమాధానంగా చత్తీస్‌గఢ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ అని నాలుగు ఆప్షన్లు ఇచ్చారు. తెలంగాణాకు సిఎం రేవంత్ అని కటెస్టెంట్ కరెక్టుగా సమాధానం చెప్పారు. ఈ ప్రశ్న ద్వారా కంటెస్టెంట్‌కు రూ.40,000 గెలుచుకున్నారు.

# పడిపోయిన పత్తి ధరలు

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** పత్తి ధరలు దారుణంగా పడిపోయాయి. గత సీజనులో క్వింటాల్‌కు 12 వేల నుండి 14 వేల రూపాయల వరకూ ధరల పలకగా, ఈ సారి 7 వేల రూపాయలు మించడం లేదు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులు, మిల్లుల వద్దకు తీసుకెళ్తే తేమ పేరుతో కొర్రీలు పెడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాయిశ్చర్ రీడింగ్ 8 నుండి 12 వరకూ ఉంటేనే గరిష్టంగా 7,020 రూపాయలు చెల్లిస్తోంది. ఇదే అదనుగా ప్రైవేట్ వ్యాపారులు సిండికేట్ అయ్యారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బేళ్ల, గింజల రేట్లు పడిపోయానే సాకులు చెబుతూ రేట్లు తగ్గించి 6 వేల రూపాయల నుండి 6,500 రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నారు.

## విద్యుత్‌లో కర్బన వ్యర్థాల తగ్గింపుపై దృష్టి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రాల్లో అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను ఎదుర్కోవడంతో పాటు, విద్యుత్ పరికరాల నుండి వెలువడే కర్బన వ్యర్థాల తగ్గింపునకు కేంద్రం నడుం కట్టింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ ఎఫిషి యన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్), గ్లోబల్ గ్రీన్ గ్రోత్ ఇనిస్టిట్యూట్ (జీజీజీఐ) ప్రత్యేక ప్రాజెక్టును చేపట్టాయి.

# పాస్‌పోర్టుల జారీలో సికిందరాబాద్ ఐదోస్థానం

## మిడిల్‌మెన్ వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తున్నాం

## ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ





సమావేశంలో మాట్లాడుతన్న ఆర్‌పిఒ స్నేహజ

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** పాస్‌పోర్టుల జారీ సికింద్రాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం దేశంలోనే ఐదో స్థానంలో నిలిచిందని ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిణి (ఆర్‌పివో) జొన్నలగడ్డ స్నేహజ తెలిపారు. దేశంలోని 37 ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాల్లో మొదటినాలుగు స్థానాల్లో ముంబాయి, బెంగళూరు, లఖ్‌నవూ, చండీగఢ్ కార్యాలయాలు ఉన్నట్లు ఆమె వివరించారు. ఈమేరకు శుక్రవారం సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2023లో పాస్‌పోర్టు కార్యాలయ పనితీరు గురించి వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాస్‌పోర్టుల కోసం దళారీలను సంప్రదించవద్దని ఈసందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మధ్యవర్తులకు అవకాశం లేకుండా పాస్‌పోర్టుల జారీ కోసం సరళీకరణ విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈఏడాదిలో ఇప్పటివరకు 7,85,485 పాస్‌పోర్టులను జారీ చేశామని గతంతో పోలిస్తే ఈసంవత్సరం 1,42,328పాస్‌పోర్టులు అధికంగా జారీ చేశామన్నారు. అలాగే మిడిల్‌మెన్ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆధార్ ఆధారంగా పుట్టిన తేదీని పరిగణలోకి తీసుకోవడం జరగదన్నారు. తత్కాల్ పద్దతిలో పాస్‌పోర్టులు జారీ చేసేందుకు 4నుంచి 5రోజుల సమయం పడుతుందన్న ఆర్‌పివో సాధారణ దరఖాస్తులు ప్రాసెస్ కావడానికి 22రోజులు పడుతున్నట్లు పేర్కొన్నారు.

## సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మపై

# బర్రెలక్క ఫిర్యాదు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సంచలనంగా మారిన నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీష మరోసారి వార్తల్లో నిలిచారు. నిరుద్యోగిగా అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ వేసి సోషల్ మీడియాలో సంచలనంగా నిలిచింది శిరీష. ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ ఇటీవల వ్యూహం సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో బర్రెలక్క విషయం మాట్లాడడంపై ఆమె స్పందించారు. 'పేరు ఊరు లేని బర్రెలక్క ఫేమస్ అయింది. బర్రెలు కాచే అమ్మాయి" అంటూ ఆర్జీవీ మాట్లాడడంపై ఆమె ఖండించారు. తమ మనోభావాలు దెబ్బ తిన్నాయంటూ తన వ్యక్తిగత లాయర్ సహాయంతో రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడడం సరికాదని, రెచ్చగొట్టే ప్రయత్నం చేయడంపై మండిపడ్డారు.

# విద్యుత్ కొరత రాకుండా బొగ్గు సరఫరా

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** వేసవిలో విద్యుత్ కొరత రాకుండా రాష్ట్రంలోని అన్ని థర్మల్ కేంద్రాలకు బొగ్గును నిరంతరాయంగా సరఫరా చేయాలని డిప్యూటీ సిఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో బొగ్గు బ్లాక్‌లను కేంద్రం వేలం వేయడంపై వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో సింగరేణికి మేలు జరిగేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో సింగరేణిని మరింత విస్తరించేలా బొగ్గు అన్వేషణకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయడం జరిగిదని చెప్పారు. సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే సంస్థ ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగ కల్పన, కార్మిక సంక్షేమం తదితర అంశాలపై సమీక్షించారు. బొగ్గు బ్లాకుల వేలంపై చేపట్టాల్సిన కార్యాచరణ గురించి దిశ నిర్ధేశం చేశారు. ఒడిశాలో సింగరేణి నైనీ బ్లాక్‌కు సంబంధించిన సమస్యలపై చర్చించారు. కేంద్రం, ఒడిశా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. సింగరేణి బొగ్గు గనులు, నూతన ప్రాజెక్టులు, మార్కెటింగ్, థర్మల్, సోలార్ పవర్ ప్రాజెక్టులు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. ఈ సమావేశంలో సింగరేణి సిఎండి శ్రీధర్, డైరక్టర్లు, ఇడిలు, జిఎంలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులను యథాస్థానాలకు పంపాలి

## ఎస్‌సిఇఆర్‌టిలోని అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

## విద్యా శాఖ ముఖ్య కార్యదర్శికి లోకల్ కేడర్ జిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యా యులను రీపాట్రియేషన్ (యథాస్థానాలకు) చేయాలని లోకల్ కేడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.
ఎస్‌సీఈఆర్‌టీలోని అక్రమ డిప్యూ టేషన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్‌చేసి పాఠశాలలకు పంపించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు సంఘం అధ్యక్షుడు మామిడోజు వీరాచారి, సలహాదారు సానా సురేందర్ శుక్రవారం సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అక్రమ డిప్యూ టేషన్‌లో డైట్, డిఇఒ ఆఫీసుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి డిప్యూటేష న్లను రద్దుచేసి వారివారి పాఠశాలలకు పంపిం చాలని కోరినట్టు వీరాచారి తెలిపారు.
హైకోర్టు ధిక్కరణ కేసు 1400-2003 తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులందరినీ జిల్లా పరిషత్ స్కూల్లో నుంచి రిపాట్రియేషన్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. ఇందుకు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి సానుకూలంగా స్పం దించి తగునిర్ణయం తీసకుంటామని చెప్పారని లోకల్ కేడర్ జిటిఎ నేతలు తెలిపారు.

# తెలంగాణలో పెరిగిన గుడ్ల ఉత్పత్తి

## అదే సమయంలో తగ్గిన వినియోగం

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో కోడి గుడ్ల ఉత్పత్తి పెరిగింది. అయితే ఇదే సమయంలో రాష్ట్రంలో వినియోగం తగ్గి దేశంలో మూడో స్థానానికి చేరకుంది. గత తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో కోడి గుడ్ల ఉత్పత్తి 65 శాతం పెరిగింది. రాష్ట్ర ప్రణాళికా విభాగం నివేదిక తెలంగాణ ఎట్ ఎ గ్లాన్స్-2023 డేటా ప్రకారం 2014-15 ఆర్థిక సంవత్సరంలో వార్షిక గుడ్డు ఉత్పత్తి 1,061 కోట్లు ఉండగా, 2022-23 నాటికి 1,767 కోట్లకు పెరిగింది. అయితే స్థానికంగా కోడి గుడ్ల వినియోగం తగ్గిపోయింది. దీంతో పాటు, ఇతర రాష్ట్రాల గట్టి పోటీ నెలకొనడం వల్ల కోళ్ల పరిశ్రమ పెరుగుతున్న సామర్థ్యానికి అనుగుణంగా ముందు సాగడం కష్టతరంగా ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కోడి గుడ్ల వినియోగంలో ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడింది. కోడి గుడ్ల వినియోగంలో దేశంలో తెలంగాణ 13వ శాతంతో మూడో స్థానంలో ఉంది. గుడ్ల వినియోగంతో దేశంలో తమిళనాడు 22 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 16 శాతంతో రెండో స్థానంలో ఉంది. తెలంగాణలో రోజుకు దాదాపు 3.7 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతుండగా, ఇందులో 1.7 కోట్లు ఇతర రాష్ట్రాలకు సరఫరా అవుతోంది. వీటిలో అత్యధికంగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్‌కు సరఫరా అవుతున్నాయి.

# జనవరి 3 నుంచి టిఎస్ సెట్ సర్టిఫికెట్ లభ్యం

## సెలెక్ట్ అయినవారు ఒరిజినల్ అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్ చూపించాలి: సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు, ప్రభుత్వ డిగ్రీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించిన తెలంగాణ స్టేట్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్ సెట్)-2023కి సంబంధించి సెలెక్ట్ అయిన అభ్యర్థులకు జనవరి 3 నుంచి సర్టిఫికెట్‌ను అందించనున్నట్టు సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ సి మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
టీఎస్ సెట్‌కు సెలెక్ట్ అయిన అభ్యర్థులు తమ ఒరిజినల్ అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను చూపించి ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న టీఎస్ సెట్ ఆఫీసులో వ్యక్తిగతంగా వచ్చి సర్టిఫికెట్‌ను తీసుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సర్టిఫికెట్ తీసుకునే సమయంలో పెండింగ్‌లో ఉన్న అభ్యర్థికి సంబంధించిన సర్టిఫికెట్స్‌ను సమర్పించాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని పనిదినాల్లో సెట్ సర్టిఫికెట్‌ను పొందవచ్చని తెలిపారు.

# అపరాధ రుసుంతో ఇంటర్ ఫీజు చెల్లింపునకు గడువు పెంపు

## రూ. 2,500తో జనవరి 3 వరకు అవకాశం

## ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువును పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అపరాధ రుసుం రూ. 2500తో పరీక్ష ఫీజు చెల్లించడానికి జనవరి 3వ తేది వరకు అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి వృతి ఓజా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ చదివే మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యా ర్థులు వార్షిక పీరక్ష ఫీజు చెల్లించడానికి అక్టోబర్ 26 నుంచి నవంబర్ 14 వరకు అవకాశం కల్పించారు. అపరాధ రుసుంతో డిసెంబర్ 20 వరకు అవకాశం కల్పించారు. రూ. 2000 అపరాధ రుసుంతో డిసెంబర్ 15 నుంచి 20 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. ఇంకా కొంత మంది విద్యార్థులు ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తుల మేరకు అపరాధ రుసుం రూ. 2500తో జనవరి 3 వరకు అవకాశం కల్పించారు. పరీక్ష ఫీజు మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులకు రూ. 510గానూ.. ఒకేషనల్ విద్యార్థులకు రూ. 730గా నిర్ణయిం చారు. ఇక ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థు లకు రూ. 510.. సైన్స్ విద్యార్థులతో పాటు.. ఒకేషనల్ విద్యార్థులకు రూ. 730గా నిర్ణయించారు.

### 9,77,040 మంది విద్యార్థులు ఫీజు చెల్లించారు

రాష్ట్రంలో ఇప్పటి వరకు 9,77,040 మంది విద్యార్థులు ఫీజు చెల్లించినట్టు ఇంటర్మీడియట్ పరీక్షల నియంత్రణ అధికారిణి జయప్రదబాయి తెలిపారు. మొదటి సంవత్సరం రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులు మొత్తం అడ్మిషన్లు 5,00,490 కాగా వారిలో 4,77,906 మంది ఫీజు చెల్లించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 4,77,345 మంది ఉండగా.. వారిలో 4,43,209 మంది విద్యార్థులు పరీక్ష ఫీజును చెల్లిం చారు. ద్వితీయ సంవత్సరం జనరల్ ప్రైవేటు విద్యార్థులు 75,824 మంది కాగా.. ఒకేషనల్ ప్రైవేటు విద్యార్థులు 5,574 మంది ఉన్నారు. మొత్తం ప్రైవేటు విద్యార్థులు 81,398 మందిలో 55,925 మంది పరీక్ష ఫీజును చెల్లించారు. మొత్తంగా ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్, ప్రైవేటు విద్యార్థులు 10,59,233 మంది కాగా వారిలో 9,77,040 మంది విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజును చెల్లించారు.



# అసలే ఓటమి.. ఆపై ఐసిసి షాక్

## స్లో ఓవర్ రేటింగ్‌కు పదిశాతం ఫీజుకోత

## కనీస ఓవర్ రేటుకు రెండుపాయింట్ల కోత

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో టెస్టుసిరీస్‌ను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. 32 ఏళ్లనుంచి రాని దక్షిణాఫ్రికా టెస్టుసిరీస్ ఛాంపియన్‌షిప్‌కోసం ప్రొటీస్ గడ్డపై అడుగుపెట్టినభారత్ తొలిమ్యాచ్‌లోనే ఓటమి పాలయింది. ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. చివరిదైన రెండో టెస్టులో టీమిండియా గెలిచినా సిరీస్ సమం అవుతుంది. డ్రా అయితే దక్షిణాఫ్రికా సిరీస్‌ను దక్కించుకుంటుంది. టెస్టుసిరీస్ గెలిచే ఛాన్స్ చేజారిన భారత్‌కు మరోషాక్ తగిలింది. స్లో ఓవర్‌రేట్ కారణంగా భారత జట్టుకు మ్యాచ్‌ఫీజులో పదిశాతం కోతపడింది. కనీస ఓవర్ రేట్‌ను మెయింటెన్ చేయకపోవడంతో ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌లో రెండు పాయింట్లను టీమిండియా నష్టపోయింది. అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ ఐసిసి తాజాగా ఈఆదేశాలు జారీచేసింది. దీనితో టీమిండియా ర్యాంకింగ్స్‌పై భారీ ప్రభావంచూపించింది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో ఓటమి తర్వాత టీమిండియా టేబుల్‌లో ఐదోస్థానంలో నిలిచింది. తాజాగా పెనాల్టీతో మరో రెండుపాయింట్లు కోల్పోడంతో ఆరోస్థానానికి పడిపోయింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో టీమిండియా ఇప్పటివరకూ మూడు టెస్టుమ్యాచ్‌లు ఆడింది. అందులో ఒకటి గెలిచింది. మరో దాంట్లో ఓడిపోయింది. ఒకటి డ్రాగా ముగిసింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా ఇపుడు అగ్రస్థానంలోఉంది. తర్వాత స్థానాల్లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్‌లో 50శాతం విజయాలతో 2,3,4స్థానాల్లో ఉన్నాయి. పాకిస్థాన్ 45.83 శాతం విజయాలతో ఐదోస్థానంలో ఉంది.ఏడో స్థానంలో వెస్టిండీస్, ఎనిమిదవ ప్లేస్‌లో ఇంగ్లండ్, తొమ్మిదోస్థానంలో శ్రీలంక జట్టు ఉన్నాయి. నిర్దిష్ట సిరీస్‌లు ముగిసాక టాప్2లో నిలిచిన జట్లమధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

# శ్రీలంక టి20 కెప్టెన్‌గా వనిందు హసరంగ



**కొలంబో, డిసెంబరు 29:** శ్రీలంక టి20 జట్టు కొత్త కెప్టెన్‌గా వనిందు హసరంగపేరు ఖరారయింది. లంక క్రికెట్‌బోర్డు అధికారికంగాప్రకటించకపోయినా ఆదేశ మీడియా వర్గాలు ఈ అంశాన్ని ధృవీకరిస్తున్నాయి. మరోవైపు లంక టెస్ట్‌జట్టు కెప్టెన్ దిముత్‌క రుణరత్నే కొనసాగుతాడని శ్రీలంక క్రికెట్‌బోర్డు వెల్లడించింది. టి20 కెప్టెన్‌నుప్రకటించేందుకు లంకబోర్డు సోమవారం మరోసారి సమావేశం అవుతోంది. అదేరోజు హసరంగ పేరును ప్రకటిస్తారని సమాచారం. గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉన్నప్పటికీ లంకబోర్డు ఆతనిపై పూర్తిభరోసాతో ఉంది. ఈ స్పిన్‌బౌలింగ్ ఆల్‌రౌండర్ ఈ ఏడాది లంక ప్రీమియర్ లీగ్ సందర్భంగా గాయపడి అప్పటినుంచి జట్టుకు దూరంగా ఉన్నాడు. వన్డే వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌లో దుమ్మురేపిన హసరంగ గాయం కారణంగా ఆ తర్వాతజరిగిన ఆసియాకప్ వన్డేప్రపంచకప్‌లకు దూరంగా ఉన్నాడు. ఇటీవలజరిగిన ఐపిఎల్ 2024వేలంలో హసరంగను సన్‌రైజర్స్ హైదరాబాద్ 1.5 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపిఎల్ గత సీజన్‌వరకూ హసరంగ ఆర్సీబీకి ఆడాడు. ఇటీవలే ఆ జట్టు వదిలేసింది. శ్రీలంక తదుపరి సిరీస్‌ను వచ్చే ఏడాది ఆరునుంచి స్వదేశంలో ఆడుతుంది. సిరీస్‌లోభాగంగా జింబాబ్వేతో మూడు వన్డేలు,మూడు టి20లు సిరీస్‌జరగనుంది. ఈ సిరీస్‌లకోసం సోమవారం జట్టుప్రకటిస్తారు.

# టీమిండియాలో ఆవేశ్‌ఖాన్, జడేజాలకు ఛాన్స్

## క్రికెటర్లకు బిసిసిఐ పిలుపు



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో బోణీ కొట్టలేకపోయిన టీమిండియా రెండోటెస్ట్‌కు సిద్ధంఅవుతోంది. సెంచురియన్ వేదికగా తొలిటెస్ట్‌లో ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఇక రెండో టెస్టుకోసం మొదటి టెస్టులో ఉన్న బలహీనతలను సరిచేసుకునేందుకు టీమిండియా జట్టు పటిష్టంచేసేందుకు నిర్ణయించారు. సిరీస్ మొత్తానికి దూరం అయిన వెటరన్ పేసర్ మహ్మద్‌షమీ స్థానంలో యువపేసర్ ఆవేశ్‌ఖాన్‌ను ఎంపికచేసింది. దక్షిణాఫ్రికాతోజరిగిన మూడు వన్డేలసిరీస్‌లో ఆవేశ్ ఆరు వికెట్లతో సత్తాచాటాడు. దక్షిణాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న అనధికారిక టెస్ట్‌మ్యాచ్‌లో కూడా ఐదు వికెట్లతో సత్తాచాటాడు. అందువల్లనే ఆతడిని రెండో టెస్ట్‌కు ఎంపికచేసినట్లు సెలక్టర్లు తెలిపారు. టెస్ట్‌టీమ్ పిలుపును అందుకోవడం ఆవేశ్‌ఖాన్‌కు ఇదే తొలిసారి. గత ఏడాదిపరిమిత ఓవర్ల ఫారానమట్‌లో అరంగేట్రంచేసిన ఆవేశ్‌ఖాన్ టీమిండియా తరపున ఇప్పటివరకూ ఎనిమిది వన్డేలు 19 టి20లు ఆడి ఓవరాల్‌గా 27 వికెట్లు తీసారు. మూడురోజుల్లోనే ముగిసిన తొలిటెస్ట్‌లో టీమిండియా బ్యాటింగ్ బౌలింగ్‌లో దారుణంగా విఫలం అయింది. జనవరి 3వ తేదీ కేప్‌టౌన్ వేదికగాజరిగే రెండో టెస్ట్‌కు ఈ బలహీనతలన్నింటినీ పక్కనపెట్టి జట్టును బలోపేతంచేస్తోంది. విరామం లేకుండా ఆడటంతో ఇషాన్‌కిషన్ కూడా దక్షిణాఫ్రికా పర్యటనకు దూరం కాగా ఆతడిస్థానంలో కెఎస్‌భరత్‌ను తీసుకున్నారు. ఇక వెన్నునొప్పి కారణంగా తొలి టెస్టుకు దూరం అయిన భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా సిద్ధం అయ్యాడు. రెండో టెస్టులో ఆడేందుకు ప్రాక్టీస్‌కూడా మొదలు పెట్టినట్లు సమాచారం. తొలిటెస్టు మూడోరోజు ఆటలో భారత ఆటగాళ్లతోకలిసి రవీంద్రజడేజా మైదానంలో కలియ దిరిగాడు. ప్రాక్టీస్‌లోకూడా ఇబ్బందిలేదని క్రికెట్‌వర్గాలు తెలిపాయి. జట్టు కండిషనింగ్ కోచ్ రజనీకాంత్ పర్యవేక్షణలో 20 నిమిషాలపాటు ముకేష్‌కుమార్‌తో కలిసి బౌలింగ్‌కూడా చేసాడు. షార్ట్‌సెషన్‌లో ఎక్కడా ఇబ్బందికి గురైనట్లు కనిపించకపోవడంతో టీమ్‌కు కొంత అండలభించినట్లే. రెండోటెస్టులో జడేజా ఆడితే బ్యాటర్‌గాను, రెండో స్పిన్నర్‌గా కూడా ఉపయోగపడతాడు. ఒకవేళ ఆవేశ్‌ఖాన్, జడేజాలు తుదిజట్టులోకివస్తే ఎవరిని పక్కనపెడతారన్నది అంతుబట్టకుండా ఉంది.

# పదివికెట్లు తీసిన ప్యాట్ కమ్మిన్స్



**మెల్‌బోర్న్:** పాకిస్థాన్‌తో జరిగిన బాక్సింగ్‌డే టెస్టులో ఆసీస్ 79 పరుగుల తేడాతో గెలుపొందింది. రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 237 పరుగులకే ఆలౌట్ అయింది. ఆసీస్ బైలర్ ప్యాట్‌కమిన్స్ రెండో ఇన్నింగ్స్‌లోనూ ఐదు వికెట్లు తీసాడు. దీనితో ఈమ్యాచ్‌లో ఆతడు మొత్తం పది వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకూ 57 టెస్టులు ఆడిన కమ్మిన్స్ రెండోసారి పదివికెట్లను తీసుకున్నాడు. పాక్ బ్యాటర్లలో షాన్‌మసూద్ 60, ఆఘాఖాన్ 50 పరుగులుచేసారు. ఆసీస్‌బౌలర్లను కొంతవరకూ ధీటుగానే ఎదుర్కొన్న పాక్ బ్యాటర్లు ఆసీస్‌పేస్‌జోరుకు బెజారయిపోయారు. దీనితో టెస్ట్ సిరీస్‌ను 2-20తో ఆస్ట్రేలియా సొంతంచేసుకుంది. ఇక మూడోటెస్టు జనవరి మూడోతేదీ నుంచి సిడ్నీలో ప్రారంభం అవుతుంది.

# ఆ స్పిన్నరే నన్ను ఇబ్బందులుపెట్టాడు..గంభీర్



**న్యూఢిల్లీ:** శ్రీలంక స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ తనను బాగా ఇబ్బందిపెట్టిన బౌలర్ అని టీమిండియా మాజీఓపెనర్ గౌతమ్‌గంభీర్ అన్నాడు. తన అభిమానులతో సోషల్ మీడియా హ్యాండిల్‌పై చిట్‌చాట్‌చేసిన గంభీర్ ఎన్నో ప్రశ్నలకు జవాబులిచ్చాడు. మిమ్మల్ని ఎక్కువ ఇబ్బంది పెట్టిన బౌలర్ ఎవరని అడిగితే గంభీర్ ముత్తయ్య మురళీధరన్‌పేరుచెప్పాడు. ఆతనొక్కడే తనను చాలా ఇబ్బంది పెట్టినట్లు తెలిపాడు. కోల్‌కత్తానైట్‌రైడర్స్‌లో చేరడం సంతోషంగా ఉందని, బాద్‌షా షారూక్‌ఖాన్ తనకుటుంబసభ్యుడని అన్నాడు. కెకెఆర్ అంటేనే ఓ ఎమోషన్ అని జట్టులోభాగం అయ్యేందుకు ఆతృతగా ఉందన్నాడు. కోల్‌కత్తాలో తనకు పుచ్కాస్‌రోల్స్ అనేఫుడ్ ఇష్టమన్నాడు. క్రికెటర్లను హీరోలను చేయడంకంటే కెరీర్‌పై ఫోకస్‌పెట్టాలని ఒక అభిమానికి చురకలువేసాడు. యువరాజ్‌సింగ్ గురించి ఒక్కమాటలో చెప్పమంటే అల్టిమేట్ మ్యాచ్ విన్నర్ అని చెప్పాడు. భారత ఆర్మీలో చేరాలనేది తనకు తీరని కోరిక అని చెప్పాడు.

# కింగ్‌కోహ్లీ అరుదైన రికార్డు



**జోహాన్స్‌బర్గ్:** టీమిండియా స్టార్‌ప్లేయర్ రన్‌మెషీన్ కింగ్ విరాట్‌కోహ్లీ మరో రికార్డు సాధించాడు. ప్రొటీస్‌తో తొలి టెస్టు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎవ్వరికీ సాధ్యం కాని రికార్డు బ్రేక్‌చేసాడు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 38 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 76 పరుగులుచేసాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌లో రెండువేలపైచిలుకు స్కోరు సాధించాడు. ఈ ఏడాదిమొత్తంగా 2048 పరుగులుచేసాడు. ఇలా కోహ్లీ ఆరుసార్లు ఓ క్యాలెండర్ ఇయర్‌లో 2000 పైచిలుకు పరుగులుచేసాడు. దీనితో ఇలా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఏడు వేర్వేరు క్యాలెండర్ సంవత్సరాల్లో రరెండువేలపైచిలుకు పరుగులుచేసిన తొలి క్రికెటర్‌గా విరాట్‌నిలిచాడు. తొలిసారి 2012లో అంతర్జాతీయ క్రికెట్‌లో రెండువేలు పరుగులు చేసాడు.

తర్వాత 2014, 2016, 2017, 2019, 2023 సంవత్సరాల్లోకూడా ఈ రికార్డుసాధించాడు. 2012లో 2186 పరుగులు, 2014లో 2286 పరుగులుచేసిన రికార్డు కోహ్లీపేరిట ఉంది. ఇప్పటికీ తన రికార్డును రన్‌మెషీన్ అలాగే కొనసాగిస్తున్నాడు. కోహ్లీ తర్వాత శ్రీలంక దిగ్గజ ప్లేయర్ కుమార సంగక్కర ఉన్నాడు. ఆరు ఏళ్లలో ఈఫీట్ సాధించాడు. ఆ తర్వాత సచిన్‌టెండూల్కర్ ఐదు, మహేల జయవర్ధనే ఐదు స్థానాల్లో ఉన్నారు. విరాట్‌కోహ్లీ ఇప్పటివరకూ 112 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడాడు. అందులో 8790 పరుగులుచేసాడు. 292 వన్డేల్లో 13,848 పరుగులు, 115 టి20ల్లో 4008 పరుగులుచేసాడు. విరాట్‌కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకూ 80 సెంచరీలుచేసాడు.

# పప్పుల ధరల కట్టడికి కేంద్రం చర్యలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** సామాన్యులను భయపెట్టే విధంగా ధరలు పెరుగుతున్నాయి. మొన్నటి వరకు ఉల్లి ధరలు భయపెట్టాయి. ఆ తర్వాత బియ్యం ధరలు కూడా పెరిగాయి. వెల్లుల్లి ధరలు కూడా పెరిగాయి. తాజాగా పప్పుల ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ధరల పెరుగుదలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కంది పప్పు, సుంకం రహిత దిగుమతి కాలాన్ని ఒక సంవత్సరం పాటు అంటే 31 మార్చి 2025 వరకు పొడిగించింది. వాణిజ్య మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే డిజిఎఫ్‌టి ఈ నిర్ణయానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదలచేసింది. ఇంతకు ముందు ఉరద్, అర్హర్ సుంకం రహిత దిగుమతి కాలం 31 మార్చి 2024 వరకు మాత్రమే ఉండేది. కానీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి యేడాది పాటు పొడిగించింది. ఆహార వస్తువుల ధరల పెరుగుదల నవంబరు 2023లో రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణం, ఇందులో పప్పుధాన్యాల ద్రవ్యోల్బణంలో అత్యధిక పెరుగుదల కనిపించింది. పప్పు దినుసుల ద్రవ్యోల్బణం నవంబరులో 20.23 శాతానికి చేరుకుంది. ఇది



అక్టోబర్ 2023లో 18.79శాతంగా ఉంది. గత యేడాది కాలంలో పప్పు ధరలను పరిశీలిస్తే, డిసెంబరు 28, 2022న కిలోకు కంది పప్పు సగటు ధర రూ.111.5 ఉండగా, డిసెంబరు 28, 2023 నాటికి కిలో రూ.152.38కి పెరిగింది. అంటే పెసరు పప్పు ధరలు దాదాపు 37శాతం పెరిగాయి. పెరుగుతున్న పప్పుల ధరల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఇటీవల అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో కంది పప్పుల స్టాక్ పరిమితిని తగ్గించడం, దాని వ్యవధిని పొడిగించడం వంటివి ఉన్నాయి. హోర్డింగ్‌ను అరికట్టడంతో పాటు మార్కెట్‌లో సరసమైన ధరలకు కంది, పెసర, మినప పప్పు లభ్యతను పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ పప్పుల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అటు బియ్యం ధరలు అదుపులోకి తీసుకోవడానికి కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది.

## న్యూ ఇయర్‌లో యుపిఐ సేవల్లో మార్పులు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** దేశంలోయుపిఐ చెల్లింపుల వ్యవస్థ అతిపెద్ద సక్సెస్ చూసింది. ప్రజలు డిజిటల్ చెల్లింపుల వైపు మార్చేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయి. నూతన యేడాదిలో ఇందులో కొన్ని ప్రయోజనాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా అందుబాటులోకి తీసుకొస్తోంది. యుపిఐ ద్వారా చెల్లించే కస్టమర్లు త్వరలో ట్యాప్ అండ్ పే సదుపాయాన్ని జనవరి 31, 2024 నుంచి అందుబాటులోకి వస్తోంది. ప్రభుత్వం అందించిన సర్క్యులర్‌కి అనుగుణంగా, త్వరలోనే యుపిఐ సేవల సంస్థలు తమ చెల్లింపు యాప్‌లో ఎప్పుడైనా యుపిఐ-ట్యాప్ అండ్ పే సదుపాయాన్ని ప్రారంభించవచ్చు. ప్రస్తుతం ఈ సర్వీస్ గూగుల్ పే, భీమ్ యాప్, పేటిఎంలో ఎంపిక చేసిన కొంతమంది కస్టమర్‌లకు అందుబాటులో ఉంది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ యేడాది సెప్టెంబర్‌లో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఇతర కొత్త డిజిటల్ చెల్లింపు ఫీచర్లతో పాటు యుపిఐ ట్యాప్ అండ్ పే ఫీచర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. అలాగే ఇంటర్నెట్ లేకుండా, వాయిస్ కమాండ్స్ ద్వారా చెల్లింపులు చేసుకునేందుకు వెసులుబాటును తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ట్యాప్ సౌకర్యం కోసం ఒక వినియోగదారు యుపిఐ లైట్ ఖాతాను తెరిస్తే, అతను రూ.500 కంటే తక్కువ విలువైన



లావాదేవీలు చేయవచ్చు. 500కు మించి చెల్లింపులకు పిన్ అవసరం. అదే సమయంలో వ్యాపారులకు యుపిఐ స్మార్ట్ క్యూఆర్ లేదా నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ (ఎన్‌ఎఫ్‌సి) సాంకేతికతతో కూడిన ట్యాగ్ అవసరం. పైగా ఈ సదుపాయంలో మొబైల్ ఫోన్ నుంచి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవలసిన అవసరం లేదు. కస్టమర్ కేవలం క్యూఆర్ కోడ్ మెషిన్ లేదా పేమెంట్ మెషీన్‌తో మొబైల్‌ను ట్యాప్ చేయాల్సి ఉంటుంది. దీని తర్వాత చెల్లింపు జరుగుతుంది. ఈ సదుపాయాన్ని పొందాలంటే మొబైల్‌లో ఎన్‌ఎఫ్‌సి సదుపాయం ఉండాలి.

## పెట్రోల్‌పై రూ.6, డీజిల్‌పై రూ.10 తగ్గే ఛాన్స్!

**ముంబై, డిసెంబరు 29:** పెట్రోడీజిల్ ధరలను భారీగా తగ్గించడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. లీటరు మీద రూ.6 పెట్రోల్, డీజిల్ మీద రూ.10 వరకు తగ్గించే అవకాశం ఉందని చెప్పుకుంటున్నారు. కొత్త సంవత్సరానికి మోడీ ధమాకా కానుక ఇవ్వడం ఖాయమని అనుకుంటున్నారు. రెపో, ఎల్లుండో ఈ ప్రకటన నేరుగా మోడీనే చేయవచ్చని భావిస్తున్నారు. పెట్రోలియం శాఖ ఇప్పటికే ఈ ధరల తగ్గింపు కసరత్తును పూర్తిచేసింది. అంటే ఇప్పటికే సెంచరీ దాటిన పెట్రోల్ ధరలు కాస్త దిగి వచ్చే ఛాన్స్ ఉంది. మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడం ఇదే తొలిసారి కాదు. 2022 మే 22 నాటి కేంద్ర ప్రభుత్వం ఇదే రకమైన తగ్గింపును ప్రకటించింది. అప్పట్లో లీటరు పెట్రోల్‌కు రూ.8, లీటరు డీజిల్ ధర రూ.6 తగ్గించారు. తాము ఎక్సైజ్ సుంకాలు తగ్గించాం కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ రెండు ఇంధనాల మీద వ్యాట్ తగ్గించాలని కేంద్రం ఒత్తిడి తెచ్చింది. అయితే బిజెపి పాలిత రాష్ట్రాలు వెంటనే వ్యాట్‌ను తగ్గించాయి.



# వాణిజ్యం

## మీ విమానం బోల్టులు సరిచూసుకోండి: బోయింగ్!


**ముంబై, డిసెంబరు 29:** వైమానిక రంగ దిగ్గజం బోయింగ్‌కు '737 మ్యాక్స్' కష్టాలు వదిలేట్లు లేవు. గతంలో వరుస ప్రమాదాలతో హడలెత్తించిన ఈరకం విమానంలో తాజాగామరో సమస్య తలెత్తింది. ఇటీవల రెండు 737 మ్యాక్స్ విమానాల్లో కీలకమైన భాగంలో బోల్టులకు నట్లు లేనట్లు గుర్తించారు. విమానం పనితీరును నియంత్రించే విమానంలో ఈ బోల్ట్‌ను సరిగా బిగించలేదని గమనించింది. విమానాన్ని గాల్లో స్థిరంగా ఉంచేలా రడ్డర్ కంట్రోల్ వ్యవస్థ పని చేస్తుంది. అసలే దాదాపు ఐదేళ్ల క్రితం వరుస ప్రమాదాలతో హడలెత్తించిన 737 మ్యాక్స్ ఈ లోపాన్ని గుర్తించడంతో బోయింగ్ ఒక్కసారిగా అప్రమత్తమైపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 1370 ఈరకం విమానాల్లో ఇటువంటి సమస్య ఏమైనా ఉందేమో ఆయా విమానయాన సంస్థలు సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేసింది. 'మేము ఆ విమానాల్లో గుర్తించిన సమస్యను సరిచేశాము. ముందు జాగ్రత్త చర్యగా ప్రపంచవ్యాప్తంగా మిగిలిన 737 మ్యాక్స్ విమానాల్లో ఈ సమస్య ఏమైనా ఉందేమో సరిచూసుకోవాలని కోరుతున్నాం' అని బోయింగ్ ప్రతినిధి ఓ ప్రకటనలో కోరారు. ఒక యాక్సెస్ ప్యానెల్‌ను విప్పదీసి బోల్టును చూస్తే సమస్య తెలిసిపోతుందని కంపెనీ పేర్కొంది. అమెరికాలోని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ)కు ఈ విషయాన్ని వెల్లడించింది. దీనిపై ఎఫ్ఎఎ స్పందిస్తూ రడ్డర్ వ్యవస్థలో లూజ్ బోల్ట్‌ల కోసం తనిఖీలు చేపట్టామని పేర్కొంది. విమానంలో ఈ సమస్య ఉంటే పరిష్కరించడానికి రెండు గంటల సమయం పడుతుందని వెల్లడించింది. ఆయా విమానయాన సంస్థలు 737 మ్యాక్స్ తనిఖీల నివేదికలను తమకు పంపాలని కోరింది. మరెక్కడైనా ఇటువంటి సమస్యను గుర్తిస్తే తదుపరి చర్యలు ఉంటాయని చెప్పింది.



బోయింగ్ సంస్థ గత కొన్నేళ్లుగా ఇంజినీరింగ్, క్వాలిటీ సమస్యలను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఐదేళ్ల క్రితం నెలల వ్యవధిలోనే ఇండోనేషియా, ఇథియోపియాల్లో రెండు బోయింగ్ 737మ్యాక్స్ విమానాలు కూలి 346 మంది ప్రయాణికులు మృత్యువాతపడ్డారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా 20 నెలల పాటు ఈ రకం విమానాలను పక్కనపెట్టారు. ప్రపంచ చరిత్రలోనే అత్యంత ఖరీదైన కార్పొరేట్ విషాదంగా ఇది నిలిచింది. ఈ పరిణామాలతో బోయింగ్‌కు దాదాపు 20 బిలి యన్ డాలర్ల మేర నష్టం వచ్చింది. 2020 డిసెంబర్ నుంచి మళ్లీ ఈ విమానాలు ఎగరడం మొదలుపెట్టాయి. కానీ ఇతర సమస్యలు మొదలయ్యాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో 737 మ్యాక్స్‌లో విడిభాగాల సప్ల యర్లు కొన్ని నాసిరకం తయారీ విధానాలను అనుస రిస్తున్నట్లు గుర్తించారు. గత కొన్నేళ్లుగా బోయింగ్‌పై రెగ్యు లేటర్ల నిఘా బలంగా ఉంది. తనిఖీలు కూడా పెరిగాయి. కానీ అలాంటి సమయంలో కూడా ఓ ప్రధాన వ్యవస్థలో బోల్టు సమస్యతో విమానం ఫ్యాక్టరీని దాటడం బోయింగ్‌కు ఇబ్బందికర పరిణామంగా మారింది. ఎన్ని సురక్షిత ప్రమాణాలు పాటించినా అవి బోయింగ్ విషయంలో పనిచేయడం లేదనే అపవాదు ఉంది. ఇక ఈ సంస్థ తయారు చేసే 787 డీమ్ లైనర్లలో కూడా సమస్యలు ఉన్నట్లు ఎఫ్ఎఎ గుర్తించి హెచ్చరికలు జారీచేసింది. దీంతో గతేడాది కొంతకాలం డ్రీమ్ లైనర్ల డెలివరీలను నిలిపివేశారు.

## ఉద్యోగార్థులకు విదేశాంగ శాఖ హెచ్చరిక

**ముంబై, డిసెంబరు 29:** నకిలీ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల బారిన పడొద్దంటూ విదేశాంగ శాఖ ఉద్యోగార్థులను తాజాగా హెచ్చరించింది. ఫేక్ సంస్థల నకిలీజాబ్ ఆఫర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోని అనేక సంస్థలు విదేశీ ఉద్యోగాల పేరిట ఒక్కొక్కరి నుంచీ రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయని తెలిపింది. వాట్సాప్, ఫేస్‌బుక్ ద్వారా కాల్స్, మెసేజ్‌లతో బాధితులను ట్రాప్ చేసి ఏజెన్సీలను పట్టుకోవడం కష్టంగా మారిందని కూడా పేర్కొంది. ఈ ఫేక్ ఏజెన్సీలు ఉద్యోగార్థులను విదేశాలకు తరలించి ప్రమాదకర వృత్తుల్లోకి దించుతాయని విదేశాంగశాఖ పేర్కొంది. తూర్పు ఐరోపా దేశాలు, గల్ఫ్ దేశాలు, సెంట్రల్ ఏషియన్ దేశాలు, ఇజ్రాయెల్, కెనడా, మయన్మార్ తదితర దేశాల్లో నకిలీ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల మోసాలు వెలుగు చూస్తున్నాయని పేర్కొంది. ఇమిగ్రేషన్ యాక్ట్-1983 ప్రకారం ప్రభుత్వం వద్ద రిజిస్టర్ అయ్యే సంస్థలు తమ సేవలకుగానూ రూ.30 వేల ఫీజును, 18శాతం జిఎస్‌టితో తీసుకుంటాయని వివరించింది. నకిలీ సంస్థలపై కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది.



## 31% పెరిగిన ఇళ్ల విక్రయాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ఈ యేడాది దేశ వ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలు 31శాతం పెరిగి దాదాపు 4.77 లక్షల యూనిట్లకు చేరుకున్నాయని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ వెల్లడించింది. రుణాలపై వడ్డీ రేట్లు అధికంగా ఉన్నప్పటికీ, నివాసాల ధరలు సగటున 15శాతం పెరిగినప్పటికీ ఇళ్ల విక్రయాలు పెరగడం విశేషం. గతేడాది దేశవ్యాప్తంగా ఏడు ప్రధాన నగరాల్లో 3,64,870 ఇళ్లు అమ్ముడవగా, ఈ సారి 4,76,530కి చేరాయి. డిమాండ్‌కు తగిన స్థాయిలో కొత్త నిర్మాణాలు అందుబాటులో ఉన్నాయని, ప్రథమార్థంలో అంతర్జాతీయ పరిణామాలు, ఇతర అంశాల ఒత్తిడి ఉన్నా, అమ్మకాలు రికార్డు గరిష్టానికి చేరినట్లు కూడా ఆ సంస్థ వెల్లడించింది. ముంబై మెట్రోలో ఇళ్ల అమ్మకాలు అత్యధికంగా 40శాతం పెరిగి 1,53,870 యూనిట్లుగా నమోదయ్యాయి. దీని తర్వాత పుణెలో 52శాతం వృద్ధితో 86,680 యూనిట్లు, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో 3శాతం పెరిగి 65,625 యూనిట్లు, బెంగళూరులో 29శాతం పెరిగి 63,980 యూనిట్లు, హైదరాబాద్‌లో 30శాతం వృద్ధితో 61,715 యూనిట్లు, కోల్‌కతాలో 9శాతం అధికంగా 23,030 యూనిట్లకు చేరుకున్నాయి. చెన్నైలో 34శాతం పెరిగి 21,630 యూనిట్లుగా నమోదయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14